
# సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు





చల్లని కబురు.. వచ్చే నాలుగు రోజులు వర్షాలే వర్షాలు..


CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | గురువారం 01 మే, 2025 | సంపుటి : 04 / సంచిక : 88/ పేజీలు : 8 / వెల : రూ.5/-

## 72 గంటల్లో ప్రాథమిక...
# నివేదిక ఇవ్వండి..

**సింహాచలం ఘటనపై సీఎం చంద్రబాబు సమీక్ష...విచారణకు ముగ్గురు ఉన్నతాధికారులతో కమిటీని ఏర్పాటు**

**అమరావతి:** సింహాచలం ఘటనపై ఉండవల్లిలోని నివాసంలో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి డీజీపీ, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఘటన జరిగిన తీరు, బాధితులకు అందుతున్న సాయంపై అధికారులు సీఎంకు వివరించారు. దీనిపై విచారణకు ముగ్గురు ఉన్నతాధికారులతో కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో పురపాలకశాఖ

## సింహాచలం ఘటన.. మృతుల కుటుంబాలకు
# రూ.25లక్షల పరిహారం

- గాయపడిన వారికి రూ.3లక్షల చొప్పున పరిహారం అందజేయాలి
- బాధిత కుటుంబ సభ్యులకు దేవాదాయశాఖ పరిధిలోని ఆలయాల్లో అవుట్ సోర్సింగ్ విధానంలో ఉద్యోగ అవకాశం కల్పించాలి
- ఘటనపై ముగ్గురు సభ్యుల కమిటీతో విచారణకు ఆదేశం
- శిథిలాలను వెంటనే తొలగించి భక్తులకు అసౌకర్యం కలగకుండా చూడాలి
- వేలాదిగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున రక్షణ చర్యలు తీసుకోవాలి
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

**అమరావతి:** సింహాచలం ఘటనపై మంత్రులు, ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. మృతుల కుటుంబాలకు రూ. 25లక్షలు, గాయపడిన వారికి రూ. 3లక్షల చొప్పున పరిహారం

## కేంద్రానికి థాంక్స్.. రాహుల్ విజన్....
# సాకారం కాబోతోంది

**రాహుల్ విపక్షంలో ఉండి కూడా కేంద్ర విధానాన్ని ప్రభావితం చేశారు**

- దేశంలో కులగణన చేపట్టిన తొలి రాష్ట్రం తెలంగాణే...
- రాహుల్ విజన్‌తో రాష్ట్రంలో కులగణన చేపట్టాం...
- కులగణన కోసం కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా పోరాడింది
- రాష్ట్ర కాంగ్రెస్ నేతలు ఢిల్లీలోనూ ఆందోళన చేశారు..
- దేశం అనుసరిస్తోందని మరోసారి రుజువైంది...
- కుల గణనపై కేంద్రం నిర్ణయం తెలంగాణ ప్రభుత్వ విజయం
- జనగణనతో పాటు కులగణన నిర్వహిస్తామనడం హర్షించదగిన అంశం
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్:** కుల గణన చేపట్టాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర క్యాబినెట్‌కు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. కేంద్రం నిర్ణయంతో రాహుల్ గాంధీ విజన్ సాకారం కాబోతోందని పేర్కొన్నారు. "రాహుల్ విపక్షంలో ఉండి కూడా కేంద్ర విధానాన్ని ప్రభావితం చేశారు. దేశంలో కులగణన చేపట్టిన తొలి రాష్ట్రం తెలంగాణే. రాహుల్ విజన్‌తో రాష్ట్రంలో కులగనణ చేపట్టాం. కులగణన కోసం కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా పోరాడింది. రాష్ట్ర కాంగ్రెస్ నేతలు ఢిల్లీలోనూ ఆందోళన చేశారు. తెలంగాణ చేసింది.. దేశం అనుసరిస్తోందని మరోసారి రుజువైంది" అన్నారు. కుల గణనపై కేంద్రం నిర్ణయం తెలంగాణ ప్రభుత్వ విజయమని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. జనగణనతో పాటు కులగణన నిర్వహిస్తామనడం హర్షించదగిన అంశమని పేర్కొన్నారు. రాహుల్ ఆలోచన మేరకు రాష్ట్రంలో కులగణన సర్వే చేపట్టామన్న ఆయన.. కేంద్రం ఎట్టకేలకు ప్రజల ఒత్తిడితో కులగణనకు ఒప్పుకొందన్నారు.

### తెలంగాణ ఇచ్చినందుకు కాంగ్రెస్
## విలన్ అయ్యిందా?

**: కేసీఆర్‌పై సీఎం రేవంత్ ఫైర్**

ఇటీవల ఎల్కతుర్తిలో భారాస సభలో తెలంగాణకు కాంగ్రెస్సే విలన్ అంటూ మాజీ సీఎం కేసీఆర్ చేసిన వ్యాఖ్యలకు సీఎం రేవంత్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు.

**హైదరాబాద్:** ఇటీవల ఎల్కతుర్తిలో జరిగిన భారాస రజతోత్సవ సభకు తాము సంపూర్ణంగా సహకరించినట్లు సీఎం ..2లో..




## సింహాచలం ఘటన..
# రాష్ట్రపతి, ప్రధాని దిగ్భ్రాంతి

- మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి
- క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు
- ప్రధాని నరేంద్ర మోదీ ప్రధాన మంత్రి
- జాతీయ సహాయనిధి నుంచి పరిహారం
- మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున,
- గాయపడిన వారికి రూ.50 వేలు చొప్పున పరిహారం

సింహాచలం ఆలయం వద్ద జరిగిన ప్రమాద ఘటనపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

**ఢిల్లీ:** సింహాచలం ఆలయం వద్ద జరిగిన ప్రమాద ఘటనపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రధాన మంత్రి జాతీయ ..2వ పేజీలో



# 'మే'లోనే సంక్షేమ పథకాలు..!!

## 'మే'లోనే అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం

**మే 2న జరగనున్న అమరావతి పనుల పునఃప్రారంభ కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపు**

వచ్చే నెలలోనే అన్నదాత సుఖీభవ, తల్లికివందనం పథకాలు ప్రారంభించనున్నట్లు సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.

- రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజల ప్రజలు, యువత ఆకాంక్షలు నెరవేర్చేలా రాజధాని నిర్మాణం
- అన్ని ప్రాంతాల అభివృద్ధే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యం
- అమరావతి నిర్మాణం ద్వారా వచ్చే ఆదాయంతో రాష్ట్రంలో మరిన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు
- రాజధాని స్వయం ఆధారిత ప్రాజెక్టు..వచ్చే మూడేళ్లలో అమరావతిలో మౌలిక సదుపాయాలన్నీ కల్పిస్తాం
- మే 2న అమరావతి పనుల పునః ప్రారంభానికి ప్రధాని మోదీ వస్తున్నారు
- రూ.49,040 కోట్ల పనులకు ఆయన శంకుస్థాపనలు చేస్తారు
- రాష్ట్రంలో డీఆర్‌డీవో, డీపీఐపీ, నాయ్, రైల్వే ప్రాజెక్టులకు మరో రూ.57,962 కోట్ల మేర శంకుస్థాపనలు
- గత పాలకులు మూడు రాజధానుల ముసుగులో అమరావతిని నిర్వీర్యం చేశారు
- ఆర్థిక కష్టాలు ఎన్ని ఉన్నా.. పది నెలల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు సాగుతాం
- పోలవరం ప్రాజెక్టును 2027 నాటికి పూర్తి చేస్తాం
- అభివృద్ధి అమరావతికే పరిమితం కాదు.. అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధి జరుగుతుంది
- విశాఖలో టీసీఎస్ రాకతో యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు వస్తాయి
- శ్రీసిటీలో ఎల్జీ కంపెనీ రూ.5వేల కోట్లు పెట్టబడులు పెట్టనుంది..దేశంలో అత్యధిక పెట్టుబడులు మన రాష్ట్రానికే..
- కష్టపడే కార్యకర్తలను గుర్తించేందుకు నామినేటెడ్ పదవులు భర్తీ చేసుకున్నాం
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

..2వ పేజీలో

**అమరావతి:** వచ్చే నెలలోనే అన్నదాత సుఖీభవ, తల్లికివందనం పథకాలు ప్రారంభించనున్నట్లు సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. తెదేపా ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, బూత్‌స్థాయి నేతలతో ఆయన టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. మే 2న జరగనున్న అమరావతి పనుల పునఃప్రారంభ కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా చంద్రబాబు నేతలతో మాట్లాడుతూ.. "రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల ప్రజలు, యువత ఆకాంక్షలు నెరవేర్చేలా రాజధాని నిర్మాణం ఉంటుంది. అన్ని ప్రాంతాల అభివృద్ధే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యం. అమరావతి నిర్మాణం ద్వారా వచ్చే ఆదాయంతో రాష్ట్రంలో మరిన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టవచ్చు. రాజధాని స్వయం ఆధారిత ప్రాజెక్టు. వచ్చే మూడేళ్లలో అమరావతిలో మౌలిక సదుపాయాలన్నీ కల్పిస్తాం" అన్నారు. "మే 2న అమరావతి పనుల పునః ప్రారంభానికి ప్రధాని మోదీ వస్తున్నారు.రూ. 49,040 కోట్ల పనులకు ఆయన శంకుస్థాపనలు చేస్తారు. వీటితో పాటు వర్చువల్ విధానం ద్వారా రాష్ట్రంలో డీఆర్‌డీవో, డీపీఐపీ, నాయ్, రైల్వే ప్రాజెక్టులకు మరో రూ. 57,962 కోట్ల మేర శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు జరుగుతాయి. గత పాలకులు మూడు రాజధానుల ముసుగులో అమరావతిని నిర్వీర్యం చేశారు. రాజధాని రైతుల పోరాటానికి ఫలితం లభించింది. ఆర్థిక కష్టాలు ఎన్ని ఉన్నా.. పది నెలల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమతుల్యం పాటిస్తూ ముందుకు సాగుతాం. పోలవరం ప్రాజెక్టును 2027 నాటికి పూర్తి చేస్తాం. అభివృద్ధి అమరావతికే పరిమితం కాదు.. అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధి జరుగుతుంది. విశాఖలో టీసీఎస్ రాకతో యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు వస్తాయి. భోగాపురం విమానాశ్రయాన్ని శరవేగంగా నిర్మిస్తున్నాం. శ్రీసిటీలో ఎల్జీ కంపెనీ రూ. 5వేల కోట్లు పెట్టబడులు పెట్టనుంది. దేశంలో అత్యధిక పెట్టుబడులు మన రాష్ట్రానికే వస్తున్నాయి" అని చంద్రబాబు నేతలకు తెలిపారు.సింహాచలంలో గోడకూలి ఏడుగురు భక్తులు చనిపోవడం పట్ల సీఎం చంద్రబాబు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఘటనా స్థలానికి వెళ్దామనుకుంటే.. భక్తుల దర్శనాలకు అంతరాయం ఏర్పడుతుందనే అమరావతి నుంచి

సూర్య
అవినీతిపై సూర్య అస్త్రం వెలుగు
జాతీయ తెలుగు దినపత్రిక



# తెలంగాణ ఇచ్చినందుకు కాంగ్రెస్ విలన్ అయ్యిందా?: కేసీఆర్‌పై సీఎం రేవంత్ ఫైర్

**(మొదటిపేజి తరువాయి)** రేవంత్ రెడ్డి తెలిపారు. రవీంద్రభారతిలో నిర్వహించిన బసవేశ్వర 892 జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. పదో తరగతి పరీక్ష ఫలితాలను విడుదల చేసిన అనంతరం రేవంత్ రెడ్డి ప్రసంగించారు. భారాస రజతోత్సవ వేడుకల్లో మాజీ సీఎం కేసీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై చేసిన విమర్శలకు కౌంటర్ ఇచ్చారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ కోతుల గుంపునకు అప్పగించినట్లయిందంటూ సీఎం ధ్వజమెత్తారు. ప్రతిపక్ష నేత కుటుంబం తెలంగాణ మీద పడి దోచుకుందన్నారు. 'తెలంగాణ ఆగమైంది.. కాంగ్రెస్ విలన్' అంటూ కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై సీఎం తీవ్రంగా మండిపడ్డారు. మరో పదేళ్లు దోచుకోవడం ఆగిందని తెలంగాణ ఆగమైందా? తెలంగాణ ఇచ్చినందుకు కాంగ్రెస్ విలన్ అయ్యిందా? అని ప్రశ్నించారు. కాళేశ్వరం, రైతు రుణమాఫీ, ఎస్సీ వర్గీకరణ, కులగణన, రైతుబంధుపై చర్చిద్దామా? అంటూ ఈ సందర్భంగా సవాల్ విసిరారు. ప్రతిపక్ష హోదా ఇచ్చిన ప్రజల వద్దకు కేసీఆర్ ఎందుకు వెళ్లట్లేదని ప్రశ్నించారు.

**ప్రభుత్వ నిర్ణయాల్లో ఎక్కడా మంచి కనబడట్లేదా?** "బీఆర్ఎస్ సభ ఏర్పాటు చేసుకుంటే బస్సులు ఇవ్వాలని చెప్పాం. సభకు అవసరమైన వెసులు బాటుకల్పించాలని అధికారులను ఆదేశించాం. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వంతో పాటు ప్రతిపక్షం బలంగా ఉండాలి. బీఆర్ఎస్ సభకు మేం సంపూర్ణంగా



సహకరించింది నిజం కాదా? ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయంలో ఎక్కడా మంచి కనబడటం లేదా? ప్రభుత్వాన్ని భుజం తడుతూ వైఫల్యాలను ప్రశ్నించాలి. మా వైఫల్యాలపై ఎండగట్టాలి.. కానీ, ప్రతిపక్ష నేత ఇంట్లో నుంచి బయటకు వెళ్లకుండా ప్రభుత్వ వసతులు అనుభవిస్తున్నారు. 16 నెలలుగా జీత భత్యాలు తీసుకొని ఫాంహౌస్‌లోనే ఎందుకు ఉంటున్నారు?

**ఇవేవీ కనబడటం లేదా?..** అసెంబ్లీకి రాను.. మా పిల్లల్ని పంపామని చెబుతున్నారు. పిల్లలను సభకు పంపితే మీరెందుకు ప్రతిపక్ష నేతగా ఉన్నారు? సభకు రాని ప్రతిపక్ష నేతకు మమ్మల్ని ప్రశ్నించే నైతిక హక్కు ఉందా? ప్రతిపక్ష హోదా ఇచ్చిన ప్రజల వద్దకు ఎందుకు వెళ్లడంలేదు. అధికారం ఉంటే చెలాయిస్తాం. లేకపోతే ఫాం హౌస్‌లో ఉంటామంటున్నారు. గత ప్రభుత్వ పథకాలు నిలిపివేసినట్లు చెబుతున్నారు. మీరు హయాంలోని పథకాలు ఏం ఆగిపోయాయి? రైతుబంధు ఆగిందా?, షాదీముబారక్, కల్యాణలక్ష్మీ, ఫీజురియంబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్ ఆగాయా? రాష్ట్రంలో ప్రజా పాలన ఎక్కడైనా ఆగిందా? మేం సన్నబియ్యం ఇస్తున్నాం. పేదల ఇళ్లకు 250 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్, 60వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చాం. రెండున్నర లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చాం. ప్రైవేటులో లక్ష ఉద్యోగాలు కల్పించాం. హైదరాబాద్‌ను విస్తరించేందుకు అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నాం. ఆడబిడ్డలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాం. ఇవేమీ మీకు కనడటంలేదా?. కడుపు నిండా విషం నింపుకొని విద్వేషపూరిత ప్రసంగంతో ప్రజల మధ్య చిచ్చుపెట్టాలనే ప్రయత్నం మంచిదికాదు" అన్నారు.

# 'మే'లోనే సంక్షేమ పథకాలు..!!

**(మొదటిపేజి తరువాయి)** సమీక్షిస్తున్నట్లు చెప్పారు. ఉదయం నుంచి ఇతర కార్యక్రమాలన్నీ రద్దు చేసుకొని కేవలం ఈ ఘటనకు సంబంధించిన అంశాలను పర్యవేక్షిస్తున్నట్లు చంద్రబాబు నేతలతో అన్నారు. అలాగే, క్యాడర్‌ని నిర్లక్ష్యం చేయొద్దని పార్టీ నేతలకు సూచించారు. ప్రభుత్వానికి సంబంధించి ఏ కార్యక్రమం జరిగినా మూడు పార్టీల నేతలు తప్పనిసరిగా పాల్గొనాలని దిశానిర్దేశం చేశారు. కష్టపడే కార్యకర్తలను గుర్తించేందుకు నామినేటెడ్ పదవులు భర్తీ చేసుకున్నామన్నారు. మహానాడు కడపలో ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. ఏ ఎన్నిక జరిగినా ఎన్డీయే గెలవాలని నేతలకు సూచించారు. సాక్షి మీడియాలో వస్తోన్న కథనాలపై సీఎం తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. వైకాపా నేతలు చేసేవన్నీ తప్పులేనని.. ఆ పార్టీ చేసినన్ని తప్పులు మరెవరూ చేయలేదని మండిపడ్డారు. ఆ పత్రికలో ప్రచారం చేసినవన్నీ అసత్యాలేనని అసహనం వ్యక్తం చేశారు.

# సింహాచలం ఘటన.. రాష్ట్రపతి, ప్రధాని దిగ్భ్రాంతి

**(మొదటిపేజి తరువాయి)** సహాయనిధి నుంచి పరిహారం ప్రకటించారు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున, గాయపడిన వారికి రూ.50 వేలు చొప్పున అందజేయనున్నట్లు తెలిపారు.

**ప్రమాద ఘటన తీవ్ర ఆవేదన కలిగించింది: సీఎం రేవంత్‌రెడ్డి**

సింహాచలంలో ప్రమాదంపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గోడ కూలి భక్తులు మృతి చెందిన ఘటన తీవ్ర ఆవేదన కలిగించిందన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

**మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి**

సింహాచలం ఘటనపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గోడ కూలి ప్రాణ నష్టం జరగడం విచారకరమన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

**గాయపడిన వారు త్వరగా కోలుకోవాలి: కేటీఆర్**

సింహాచలం ప్రమాద ఘటనపై భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## 72 గంటల్లో ప్రాథమిక నివేదిక ఇవ్వండి..

**(మొదటిపేజి తరువాయి)** ముఖ్యకార్యదర్శి సురేశ్ కుమార్, ఈగల్ చీఫ్ ఆకె రవికృష్ణ, ఇరిగేషన్ శాఖ ఇంజినీరింగ్ ఇన్‌చీఫ్ వెంకటేశ్వరరావును సభ్యులుగా చేర్చారు. 72 గంటల్లో ప్రాథమిక నివేదిక అందజేయాలని కమిటీని సీఎం చంద్రబాబు ఆదేశించారు.

## సింహాచలం ఘటన.. మృతుల కుటుంబాలకు
# రూ.25లక్షల పరిహారం

**(మొదటిపేజి తరువాయి)** అందజేయాలని సీఎం ఆదేశించారు. బాధిత కుటుంబ సభ్యులకు దేవాదాయశాఖ పరిధిలోని ఆలయాల్లో అవుట్ సోర్సింగ్ విధానంలో ఉద్యోగ అవకాశం కల్పించాలన్నారు. ఈ టెలీకాన్ఫరెన్స్‌లో మంత్రులు అనిత, డోలా బాల వీరాంజనేయ స్వామి, ఆనం రామనారాయణరెడ్డి, అనగాని సత్యప్రసాద్, ఎంపీ భరత్, సింహాచల దేవస్థాన అనువంశిక ధర్మకర్త అశోక్ గజపతిరాజు తదితరులు పాల్గొన్నారు. ప్రమాదం జరిగిన తీరు, క్షతగాత్రులకు అందుతున్న వైద్య సాయంపై సీఎం వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఘటనపై ముగ్గురు సభ్యుల కమిటీతో విచారణకు ఆయన ఆదేశించారు. మరోవైపు గోడ కూలిన ప్రదేశంలో శిథిలాలను వెంటనే తొలిగించి భక్తులకు అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. వేలాదిగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున రక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను సీఎం ఆదేశించారు.


సింహాచలం ఘటన.. మృతుల కుటుంబాలకు
రూ.25లక్షల పరిహారం

(మొదటిపేజి తరువాయి) అందజేయాలని సీఎం ఆదేశించారు. బాధిత కుటుంబ సభ్యులకు దేవాదాయశాఖ పరిధిలోని ఆలయాల్లో అవుట్ సోర్సింగ్ విధానంలో ఉద్యోగ అవకాశం కల్పించాలన్నారు. ఈ టెలీకాన్ఫరెన్స్‌లో మంత్రులు అనిత, డోలా బాల వీరాంజనేయ స్వామి, ఆనం రామనారాయణరెడ్డి, అనగాని సత్యప్రసాద్, ఎంపీ భరత్, సింహాచల దేవస్థాన అనువంశిక ధర్మకర్త అశోక్ గజపతిరాజు తదితరులు పాల్గొన్నారు. ప్రమాదం జరిగిన తీరు, క్షతగాత్రులకు అందుతున్న వైద్య సాయంపై సీఎం వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఘటనపై ముగ్గురు సభ్యుల కమిటీతో విచారణకు ఆయన ఆదేశించారు. మరోవైపు గోడ కూలిన ప్రదేశంలో శిథిలాలను వెంటనే తొలిగించి భక్తులకు అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. వేలాదిగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున రక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను సీఎం ఆదేశించారు.

## అసెంబ్లీకి రానప్పుడు కేసీఆర్‌కు
# ప్రతిపక్ష హోదా ఎందుకు..

**సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు..**

**కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ పదేళ్లు గుంపు పాలైందని.. కాళేశ్వరం సహా ఏ పథకం మీదైనా చర్చకు సిద్ధమేనంటూ రేవంత్ రెడ్డి ప్రకటించారు. తమ నిర్ణయాల్లో లోపాలు ఉంటే సవరించుకోవడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కడుపు నిండా విషం పెట్టుకుని కేసీఆర్ మాట్లాడుతున్నారంటూ రేవంత్ మండిపడ్డారు.**




అసెంబ్లీకి రాను పిల్లలను పంపుతానని మాట్లాడుతున్నారు.. సభకు రానప్పుడు ప్రతిపక్షహోదా మీకెందుకు?.. సభకు రానప్పుడు ప్రశ్నించే హక్కు మీకు ఎలా వస్తుంది..? అధికారం ఉంటేనే బయటకు వస్తారా.. అంటూ బీఆర్ఎస్ పార్టీ వజ్రోత్సవ సభలో కేసీఆర్ చేసిన వ్యాఖ్యలకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. అధికారం లేకపోతే ఫామ్‌హౌస్ నుంచి బయటకు రారా..? అంటూ ప్రశ్నించారు. తాము పదేళ్లు అధికారంలో ఉంటామని.. కేసీఆర్ పదేళ్లు ఫామ్‌హౌస్‌లోనే ఉండాల్సిందేనంటూ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ సభలో కేసీఆర్.. ప్రభుత్వ పథకాలు ఆగాయంటూ పేర్కొనడంపై సీఎం రేవంత్ రెడ్డి రియాక్ట్ అయ్యారు. కేసీఆర్ తెచ్చిన పథకాల్లో ఏ పథకం ఆగిందో చెప్పాలంటూ సీఎం రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. ఉచిత కరెంట్, కళ్యాణలక్ష్మి, ఫీజు రీయింబర్స్‌మెంట్ సహా ఎన్నో పథకాలు అమలవుతున్నాయి ఈ ప్రభుత్వం చేస్తున్న మంచి పనులు కేసీఆర్‌కు కనబడటం లేదా? అని ప్రశ్నించారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ పదేళ్లు గుంపు పాలైందని.. కాళేశ్వరం సహా ఏ పథకం మీదైనా చర్చకు సిద్ధమేనంటూ రేవంత్ రెడ్డి ప్రకటించారు. తమ నిర్ణయాల్లో లోపాలు ఉంటే సవరించుకోవడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కడుపు నిండా విషం పెట్టుకుని కేసీఆర్ మాట్లాడుతున్నారంటూ రేవంత్ మండిపడ్డారు. తెలంగాణ ఇచ్చినందుకు కాంగ్రెస్ విలనా? అని నిలదీశారు. కాంగ్రెస్ ఇచ్చిన తెలంగాణను కేసీఆర్‌కు.. విమర్శించే హక్కు లేదన్నారు. పదేళ్ల పాలనలో ప్రజలకు కాదు.. మీ కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు ఇచ్చుకున్నారంటూ సీఎం రేవంత్ విమర్శించారు..

# మూడు రాష్ట్రాల్లో ప్రధాని మోదీ పర్యటన.. షెడ్యూల్ ఖరారు

**ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ రెండు రోజులు మూడు రాష్ట్రాల్లో పర్యటించనున్నారు. మూడు రాష్ట్రాల్లో ప్రధాన పర్యటన షెడ్యూల్ ఖరారైంది.**

**న్యూఢిల్లీ :** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రెండు రోజుల్లో మూడు రాష్ట్రాల్లో పర్యటించనున్నారు. ఈ మేరకు షెడ్యూల్ ఖరారైంది. మే 1, 2 తేదీల్లో మహారాష్ట్ర, కేరళ, ఆంధ్రప్రదేశ్‌లలో ప్రధాని పర్యటించనున్నారు. ముంబైలో వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్ (వేవ్స్)ను పీఎం ప్రారంభిస్తారు. దాదాపు 25 దేశాలకు చెందిన మంత్రుల భాగస్వామ్యంతో గ్లోబల్ మీడియా డైలాగ్ సదస్సు జరుగనుంది. అలాగే కేరళలోని విజింజం అంతర్జాతీయ డీప్ వాటర్ మల్టీపర్పస్ ఓడరేవును ప్రధాని మోదీ జాతికి అంకితం చేయనున్నారు. ఇది భారతదేశపు మొట్టమొదటి పూర్తిస్థాయి కంటైనర్ ట్రాన్స్‌షిప్‌మెంట్ పోర్ట్. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అమరావతిలో 58,000 కోట్ల రూపాయల విలువైన బహుళ అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేయనున్నారు ప్రధాని. ఏపీ బహుళ రోడ్డు , రైలు ప్రాజెక్టుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసి.. అక్కడ నిర్వహించే బహిరంగ సభలో ప్రధాని మోదీ చేయనున్నారు.



**ఏపీలో ప్రధాని పర్యటన వివరాలు...**

మే 2న ఏపీలో పర్యటించనున్న ప్రధాని మోదీ.. రాజధాని అమరావతిలో చేపట్టే రూ.49,040 కోట్ల పనులకు శంకుస్థాపన చేయనున్నారు. హైకోర్ట్, సెక్రటేరియట్, అసెంబ్లీ భవనాలతో పాటు న్యాయమూర్తుల నివాస సముదాయాలకు పీఎం శంకుస్థాపన చేస్తారు. ఎమ్మెల్యేలు, మంత్రులు, ఆలిండియా సర్వీసెస్ అధికారుల గృహ సముదాయం నిర్మాణాలకు శంకుస్థాపన చేయనున్నారు. రాజధాని ప్రాజెక్టులతో పాటు పెద్ద ఎత్తున కేంద్ర ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు మోదీ. డీఆర్‌డీవో, డీపీఐఐటీ, ఎన్‌హెచ్‌ఐ, రైల్వేస్‌కు సంబంధించి రూ.57,962 కోట్ల ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు ప్రధాని. నాగాయలంకలో దాదాపు రూ.1,500 కోట్లతో నిర్మించే మిసైల్ టెస్ట్ రేంజ్ కు ప్రధాని చేతుల మీదుగా శంకుస్థాపన వైజాగ్‌లో కేంద్ర ప్రభుత్వం నిర్మించే యూనిటీ మాల్‌కు శంకుస్థాపన.. రూ.293 కోట్లతో గుంతకల్ వెస్ట్ నుంచి మల్లప్ప గేట్ వరకు చేపట్టిన రైల్వే ప్రాజక్టుకు శంకుస్థాపన ఇవి కాకుండా... రూ. 3176 కోట్ల విలువైన నేషనల్ హైవే ప్రాజెక్టులకు కూడా అమరావతి వేదికగా వర్చ్యువల్ పద్ధతిలో శంకుస్థాపనలు అలాగే రూ.3680 కోట్ల విలువైన పలు నేషనల్ హైవే పనులను ప్రారంభించనున్నారు మోదీ రూ.254 కోట్లతో పూర్తి చేసిన ఖాజీపేట – విజయవాడ 3వ లైన్, గుంటూరు గుంతకల్ డబ్లింగ్ ప్రాజెక్టులో భాగంగా చేపట్టిన బుగ్గనపల్లి, కేయాఎఫ్ పాణ్యం లైన్‌లను ప్రధాని ప్రారంభించనున్నారు. మొత్తం రూ.57,962 కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలను చేయనున్నారు ప్రధాని మోదీ

## రూ.500 నోటు రద్దు?
## ఇకపై ATMలలో రూ.200, రూ100 నోట్లే..
# ఆర్బీఐ కీలక నిర్ణయం..!

**రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 2025 సెప్టెంబరు నాటికి దేశంలోని 75 శాతం ATM లలో రూ.100, రూ.200 నోట్లను అందుబాటులో ఉంచాలని బ్యాంకులను ఆదేశించింది. ఈ నిర్ణయం రూ.500 నోటు పై ఆధారపడటాన్ని తగ్గించే లక్ష్యంతో ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.**

దేశంలోని 75 శాతం ATMలలో సెప్టెంబర్ 2025 నాటికి 100, 200 రూపాయల నోట్లను అప్‌లోడ్ చేయాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దేశంలోని బ్యాంకులను



ఆదేశించింది. RBI చేసిన ఈ సూచన తర్వాత, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ.500 నోటుపై ఆధారపడటాన్ని తగ్గించాలని కోరుకుంటుందని నిపుణులు భావిస్తున్నారు. దీంతో రూ.500 రూపాయల నోటును కూడా రద్దు చేస్తారనే ఊహాగానాలు బలంగా వినిపిస్తున్నాయి. మరి ఈ అంశంపై నిపుణులు ఏమంటున్నారో ఇప్పుడు చూద్దాం.. బ్యాంకింగ్ నిపుణుడు, వాయిస్ ఆఫ్ బ్యాంకింగ్ వ్యవస్థాపకుడు అశ్వని రాణా ప్రకారం.. దేశంలోని ఏటీఎంలద్వారా ఉపసంహరించుకునే నగదులో రూ.100, రూ.200 నోట్లపై ఆధారపడటాన్ని పెంచాలని ఆర్‌బిఐ కోరుకుంటోంది. అలాగే, నగదు కోసం రూ.500 నోటుపై ఆధారపడటాన్ని తగ్గించాలని అనుకుంటోంది. పెద్ద నోట్లపై ఆధారపడటాన్ని తగ్గించడానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇప్పటికే రూ.2000 నోట్లను చెలామణి నుండి తొలగించింది. రూ.2000 నోటును చెలామణి నుండి తొలగించినట్లే, రూ.500 నోటును కూడా చెలామణి నుండి తొలగించబోతున్నారా? అంటే దీనికి రిజర్వ్ బ్యాంక్ మాత్రమే సమాధానం చెప్పగలదు. కానీ సూచనలు ఇలా ఉన్నాయి. అది ఇప్పుడే జరగవచ్చు లేదా జరగకపోవచ్చు కానీ రాబోయే సంవత్సరంలో జరిగితే అది పెద్ద విషయం కాదని రానా అంటున్నారు. ఇండియాలో డిజిటల్ లావాదేవీలు వేగంగా పెరిగాయని, డిజిటల్ కరెన్సీ ఈ-రూపాయిని ప్రవేశపెట్టడానికి ఆర్‌బిఐ సన్నాహాలు చేస్తోందని రాణా అన్నారు. అటువంటి పరిస్థితిలో రిజర్వ్ బ్యాంక్ కూడా కరెన్సీ ముద్రణ ఖర్చును తగ్గించాలని కోరుకుంటుంది. నిజానికి, ప్రభుత్వం నోట్ల ముద్రణకు భారీ మొత్తంలో డబ్బు ఖర్చు చేయాల్సి ఉంటుంది. అందువల్ల, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చిన్న నోట్లను %ూవీ%లలో ఎక్కువ చెలామణిలోకి తీసుకురావాలని కోరుకుంటోంది. రూ.2000 నోటు లానే రూ.500 నోటు సరఫరాను క్రమంగా ఆర్బీఐ తగ్గించాలని భావిస్తున్నట్లు నిపుణులు అభిప్రాయపడ్డారు. అందుకే దేశంలో చిన్న నోట్ల చెలామణిని పెంచవచ్చు. రాణా ప్రకారం.. రూ.500 నోట్లను నిల్వ చేసుకునే వ్యక్తులు జాగ్రత్తగా ఉండాలి అని అన్నారు.

## చల్లని కబురు.. వచ్చే నాలుగు రోజులు
# వర్షాలే వర్షాలు..

**తెలుగు రాష్ట్రాల్లో భిన్న వాతావరణం కొనసాగుతోంది.. పగలు ఎండలు ఠారెత్తిస్తున్నాయి.. ఈ క్రమంలోనే.. అక్కడకక్కడ వర్షాలు కురుస్తున్నాయి.. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్ లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. వచ్చే నాలుగు రోజులు ఎండలతోపాటు.. వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది.**

తెలుగు రాష్ట్రాల్లో భిన్న వాతావరణం కొనసాగుతోంది.. పగలు ఎండలు ఠారెత్తిస్తున్నాయి.. ఈ క్రమంలోనే.. అక్కడకక్కడ వర్షాలు కురుస్తున్నాయి.. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్ లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఎండలతోపాటు.. వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. ఐఎండి సూచనల ప్రకారం ఉత్తర కోస్తాంధ్ర మీదుగా ఉపరితల ఆవర్తనం కొనసాగుతుందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ తెలిపారు. దీని ప్రభావంతో రానున్న నాలుగు రోజులు కోస్తాంధ్రలో మేఘావృతమైన వాతావరణంతో పాటు అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు, రాయలసీమలో పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించారు. చెదురుమదురుగా భారీవర్షాలు నమోదు కావొచ్చని పేర్కొన్నారు. అలాగే మరోవైపు కొన్నిచోట్ల ఎండ తీవ్రత ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. గురువారం, శుక్రవారం ఉష్ణోగ్రతలు 40-42℃ మధ్య రికార్డు అయ్యే అవకాశం ఉందన్నారు. ఉరుములతో కూడిన వర్షం పడేపుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చెట్ల క్రింద నిలబడరాదన్నారు. రైతులు వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

రాబోయే నాలుగు రోజులు వాతావరణం క్రింద విధంగా ఉండనున్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ వివరించారు.

**మే 1, గురువారం:** శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామ రాజు, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉంది. కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, ప్రకాశం, కర్నూలు, నంద్యాల, శ్రీ సత్యసాయి, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది.

**మే 2, శుక్రవారం:** శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురంమన్యం, అల్లూరి సీతా రామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో పిడుగులతో కూడిన మోస్తారు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. మిగిలిన జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది.

**మే 3, శనివారం:** రాష్ట్ర వ్యాప్తంగా మేఘావృతమైన వాతావరణంతో పాటు కొన్ని ప్రాంతాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉంది.

**మే 4, ఆదివారం:** రాష్ట్ర వ్యాప్తంగా మేఘావృతమైన వాతావరణంతో పాటు కొన్ని ప్రాంతాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉంది. బుధవారం సాయంత్రం 6 గంటల నాటికి అనకాపల్లి జిల్లా దార్లపూడిలో 66మిమీ, ఎస్.రాయవరంలో 59మిమీ, అచ్యుతాపురంలో 55మిమీ, సాలపువానిపాలెం 51మిమీ, కొప్పాక 47మిమీ, ప్రకాశం జిల్లా అనుమలవీడు 44మిమీ చొప్పున, 24 ప్రాంతాల్ల్ 30మిమీ కు పైగా వర్షపాతం నమోదైందన్నారు. బుధవారం నంద్యాల జిల్లా దోర్నిపాడులో 42.7ళీ%జ%, వైఎస్సార్ జిల్లా అట్లూరు మరియు కర్నూలులో 41.8ళీ%జ%, తిరుపతి జిల్లా వెంకటగిరి, చిత్తూరు జిల్లా తవణంపల్లె 41.7ళీ%జ%, అన్నమయ్య జిల్లా బి.కొత్తకోట, ప్రకాశం జిల్లా చెరువుకొమ్ముపాలెంలో 41.5ళీ%జ% చొప్పున అధిక ఉష్ణోగ్రతలు నమోదైనట్లు తెలిపారు

## డిమాండ్ల సాధన కోసం
# సిహెచ్ఓల నిరసన

**ఎన్టీఆర్ బ్యూరో ఏప్రిల్30 సూర్య న్యూస్ :** జగ్గయ్యపేట నియోజకవర్గం. వత్సవాయి మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద మండలంలో పనిచేస్తున్న 18 మంది



సిహెచ్ఓ లు తమ డిమాండ్లను ప్రభుత్వానికి తెలియజేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. గత కొన్ని నెలలుగా పెండింగ్లో ఉన్న బకాయిలు వెంటనే ఇవ్వాలని, ఆరు సంవత్సరాలుగా పనిచేస్తున్న వారిని రెగ్యులర్ చేయాలని ఈపిఎల్ ను పునరుద్ధరించాలని నిర్దిష్టమైన జాబ్ చార్ట్ ను కల్పించాలని డిమాండ్ చేశారు. ఏప్రిల్ 15వ తారీకు నుండి ఆన్లైన్ యాప్ వర్కులు నిలిపివేసి మా బాధని ఆలకించండి అని మొరపెట్టుకున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం చాలా బాధాకరంగా ఉందని అంత బాధల్లో ఉన్న విధులను నిర్వహిస్తూ మానవతా దృక్పథంతో గ్రామాల్లో అనారోగ్య సమస్యలతో బాధపడే ప్రజలకు తగిన చికిత్స అందిస్తూ నిస్వార్థంగా సేవ చేస్తున్నామని. ఎంత మొత్తుకున్నా మా గోడు విని నాథుడే లేడని ఆవేదన వ్యక్తం చేశారు. ఏప్రిల్ 24 నుండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద మండుటెండను సైతం లెక్కచేయకుండా నిరసన వ్యక్తం చేస్తూనే ఉన్నామని ఇప్పటికైనా ప్రభుత్వం కనికరించి తమ న్యాయమైన డిమాండ్లను పరిశీలించి న్యాయం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి సిహెచ్ఓలుఎస్ దీవెన, టి లక్ష్మి, తిరుపతమ్మ,జి సంధ్యారాణి, ఆర్ సృజన, ఎన్ స్నేహ, జి రత్నకుమారి, కే మధు తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి చదువుల ఆణిముత్యం

**పది ఫలితాలలో మండల టాపర్ గా ఆకాంక్ష**

**క్రమశిక్షణకు మారుపేరుగా ఆమనగల్ పాఠశాల**

**వేములపల్లి ఏప్రిల్ 30సూర్య న్యూస్ :** లక్ష్యంతో చదివితే విజయం తథ్యమని వేములపల్లి మండల కేంద్రంలోని ఆమనగల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి నర్సింగోజు



ఆకాంక్ష నిరూపించింది. బుధవారం వెలువడిన పదవ తరగతి ఫలితాల్లో 600 మార్కులకు గాను 546 సాధించి మండల టాపర్ గా నిలిచింది. దీంతో విద్యార్థి ఆకాంక్షకు సోషల్ మీడియా ద్వారా అభినందనలు వెల్లువెత్తుతు న్నాయి. అదేవిధంగా పాఠశాల విద్యార్థులకు మంచి సాధనను అందించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు యోగీశ్వర్, ఉపాధ్యాయుల బృందానికి, పీఈటీ అనంతుల పుల్లయ్యకు తల్లిదండ్రులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు నర్సింగోజు కవిత - ఆచారి మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య అందించిన ఉపాధ్యాయుల బృందానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు. ప్రైవేట్ పాఠశాలలో డబ్బు నిలువు దోపిడీ తప్ప విద్య లభించదని పేర్కొన్నారు. ఆమనగల్ పాఠశాల క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచిందని అభిప్రాయపడ్డారు. ఈ పాఠశాలలో చదువుకున్న ఎంతోమంది విద్యార్థులు ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డారని అన్నారు.

## అదరగొట్టిన గురుదేవ్...
# విద్యా కుసుమాలు

**100% ఉత్తీర్ణతతో మండలంలోనే ప్రత్యేక స్థానం**

**చర్ల ఏప్రిల్ 30 సూర్య న్యూస్:** విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ఆ విద్యా సంస్థలో చదివించాలని కోరుకుంటారు. అలాంటి విద్యాలయంలో తమ పిల్లలు చదివితే



557/600 541/600 533/600

తప్పకుండ ప్రయోజకులవు తారనీ గట్టిగా నమ్మే విద్యాల యమే గురు దేవ్ అని చెప్పక తప్పదు. అలాంటిదే బుధ వారం వెల్లడైన పది పరీక్ష ఫలితాల్లో మరొకసారి రుజు వైంది. చర్లలో వంద శాతం ఉత్తీర్ణత సాధించిన ఏకైక విద్యాలయం ఇదేనని ఫలితాలు చెప్పకనే చెబుతున్నాయి. మన గురుదేవ్ విద్యాలయం చర్లలో పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించి తమ ప్రతిభను చాటుకున్నారు. 53మంది విద్యార్థులకు గాను 53మంది ఉతీర్ణులవడమే గాక అందరూ ఫస్ట్ క్లాస్ లో పాసవ్వడం అనేది అరుదైన ఘనత అనే చెప్పాలి. చెన్నదేవి భవ్యశ్రీ 600మార్కులకు గాను 557మార్కులు సాధించి ప్రథమ స్థానంలోనూ, కంచర్ల. అమృత 541 మార్కులతో ద్వితీయ స్థానంలో, కరుకు. ఉదయశ్రీ 533 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారు. 500కి పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 12మంది. 400కి పైగా మార్కులు సాధించిన వారు 39మంది విద్యార్థులు. 360కి పైగా మార్కులు సాధించిన విద్యార్థులు ఇద్దరు. ఇంతటి ఘన విజయాన్ని సాధించడంలో కృషిచేసిన పదవ తరగతి ఉపాధ్యాయులను, తమ అకుంఠిత దీక్షతో శ్రమించి ఫలితాలను సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను, నిరంతరం తమ సహకారాన్ని, తోడ్పాటును అందించిన విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రులను ప్రధానోపాధ్యాయులు హెచ్ గిరి ప్రసాద్, అకాడమిక్ కో-ఆర్డినేటర్స్ ఎంవీ. సుబ్రహ్మణ్యం, జి. శ్రీనివాస్ ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## నేత్రదానం తో ఇద్దరి జీవితాల్లో వెలుగు నింపిన నేత్రదాత

**ధర్మవరం ఏప్రిల్ 30 సూర్య న్యూస్** పట్టణం లో చంద్రబాబు నగర్ కు చెందిన కీ శే పామిశెట్టి గోపాల్ 61 సం గుండెపోటు తో మరణించగా విశ్వదీప సేవా సంఘం వారు





వారి కుటుంబ సభ్యులకు నేత్రదానం పై అవగాహన కల్పించి వారి కుటుంబ సభ్యుల సహకారంతో విశ్వదీప సేవా సంఘం ఆధ్వర్యంలో జిల్లా అందత్వ నివారణ సంస్థ మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ డి వై కుళ్లాయప్ప, కంటి రెట్రావైల్ సెంటర్ టెక్నీషియన్ జి.రాఘవేంద్ర, నేత్రాలను సేకరించడం జరిగింది నేత్రదానానికి సహ కరించిన భార్య వెంకటలక్ష్మి కుమారుడు పామిశెట్టి వెంకట రమేష్, వెంకటేష్, అశోక్ కోడళ్ళు శివలక్ష్మి, నాగలక్ష్మి, తెజేశ్విని కి విశ్వదీప సేవా వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్ కోళ్ళమొరం చంద్రశేఖర్ రెడ్డి,వైస్ ప్రెసిడెంట్ టి. చంద్రశేఖర్ రెడ్డి, ఖమ్మం మాధవ, జుజారు రఘు,కేశవరెడ్డి,వెంకటేష్ సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# యదేచ్ఛగా వీరబల్లి బస్టాండ్ లో అక్రమ కట్టడాలు..!

**గత కొన్నేళ్లుగా ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలం లో నిర్మాణం.?**

**అన్నమయ్య బ్యూరో ఏప్రిల్ 30 సూర్య న్యూస్ :** జిల్లా లోని వీరబల్లి మండలంలోని బస్టాండ్ లో గత కొన్నిళ్ళుగా ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలంలోగత కొన్ని రోజుల నుంచి యదేచ్ఛగ అక్రమ కట్టడాలను కట్టడంతో స్థానిక ప్రజలు అవాక్ అవుతున్నారు. స్థానికంగా బస్టాండులో చుట్టుపక్క గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికుల కోసం ఒక బస్సు షెల్టర్ నిర్మించేందుకు ప్రజాప్రతినిధులు ముందుకు రాలేదు కానీ ప్రభుత్వ స్థలంలో అక్రమ కట్టడాలు కట్టుకున్నప్పటికీ వారికి కొందరు రాజకీయ నాయకులు ప్రోత్సహించడం ఎంతవరకు సబవని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు ఈ ప్రభుత్వ స్థలం గత పొన్నేళ్లుగా ఖాళీగా ఉండడం అందులోనే కొందరు బొంకులు పెట్టుకొని జీవనం కొనసాగిస్తున్నారు అయినప్పటికీ






కొందరు ఆ స్థలం తమదేనని చెబుతూ రాత్రి వేళల్లో కట్టడం చేపట్టిబిల్డింగ్ కూడా పూర్తి చేయడం జరిగింది. అదే దారిన నిత్యం రెవిన్యూ కార్యాలయానికి వెళ్లే అధికారులు గానీ సిబ్బంది గానీ ఎవరూ కూడా పట్టించుకో కపోవడం పై స్థానిక ప్రజలు పలు విధాలుగా చర్చించుకుంటున్నారు. స్థానిక తాసిల్దార్ దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఎలాంటి చర్యలు లేవని పలువురు ఆవేదనకు గురవుతున్నారు ఏది ఏమైనా ప్రభుత్వ జాగాపై అక్రమ కట్టడాలపై జిల్లా అధికారులు తగు చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులకు ఉందని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## ముస్లిం మైనారిటీల...
# అభివృద్ధికి కృషి చేస్తా...

**ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి**

**రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్ 30 సూర్య న్యూస్ :** ముస్లిం మైనార్టీల అభివృద్ధికి కృషి చేస్తానని ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి పేర్కొన్నారు. కర్నూలు జిల్లా ఆలూరు



నియోజకవర్గం లోని సూర్య వెలుగు జాతీయ తెలుగు దినపత్రిక స్టేట్ బ్యూరో యూసుఫ్ సోద రుడు ఇమ్రాన్ రిసెప్షన్ వివాహ వేడుకలకు ఎమ్మె ల్యే విరుపాక్షి తోపాటు మండల కన్వీనర్ దేగు లపాడు జూటూరు మారయ్య, సర్పంచులు గోవిందరాజులు, దేగులపాడు నీలకంఠ, మండలంలోని ప్రజా ప్రతినిధులు, అఖిలపక్ష పార్టీ నాయకులు, మండలంలోని ప్రభుత్వ అధికారులు తదితరులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ వివాహ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే విరుపాక్షి మాజీ.ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మైనార్టీల అభివృద్ధికి కృషి చేశాడని పేర్కొన్నారు. ఆలూరు నియోజకవర్గం అభివృద్ధి బాటలో నడిపించుటకు తాను కృషి చేస్తానన్నారు. అభివృద్ధి తన ధ్యేయం తన కర్తవ్యం కూడా అన్నారు. నియోజకవర్గంలో అందర్నీ కలుపుకొని ముందుకెళ్తానన్నారు. అనంతరం నూతన వధూవరులను ఆశీర్వదించి, వివాహ వేడుకల్లో అందరినీ పలకరించి ఎమ్మెల్యే కాసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో మండలంలో పలువురు ప్రముఖులు హాజరయ్యారు.

**పేద ఆర్యవైశ్యులను ఆదుకోండి మంత్రి ఎస్ సవితకు విన్నవించుకున్న**

## ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్
# కొత్త వెంకటేశ్వరరావు

**జగ్గంపేట ఏప్రిల్ 30 సూర్య న్యూస్:** ప్రభుత్వమందిస్తున్న ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ల రుణాలను ఆర్యవైశ్యులలో ఉన్న పేదవారందరిని అర్హులుగా



గుర్తించి రుణాలు మంజూరు చేయా లని కోరారు గడువులోగా యూనిట్లు గ్రౌండింగయ్యేలా చర్యలు తీసుకో వాలని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖమంత్రి ఎస్.సవిత కు విన్నవిం చుకున్న రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండ బాబు) బుధవారం అమరావతిలోని రాష్ట్ర సచి వాలయంలో ఆయన మంతిని కలిసిన అనంతరం మాట్లాడుతూ లబ్ధిదారుల నుంచి వస్తున్న వినతులను దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సహకారంతో పేద ఆర్యవైశ్యలసంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని తక్షణమే అర్హులను గుర్తించే ప్రక్రియ చేపట్టాలని మంత్రికి స్పష్టంచేశారు. లబ్ధిదారుల ఎంపికలో అర్హులకు మాత్రమే ప్రాధాన్యమివ్వాలన్నారు. ప్రభుత్వం అందజేసే ఆర్థిక చేయూతను వినియోగించుకునేలా పేద ఆర్యవైశ్యులందరూ వివిధ వ్యాపారాలు చేసుకునేలా అవకాశం కల్పించాలని కోరమని తెలియజేశారు.

# మండల పరిధిలో ఆధార్ క్యాంపులు

**తాళ్లపూడి ఏప్రిల్ 30 సూర్య న్యూస్ :**జిల్లాలోని కొవ్వూరు అసెంబ్లీ పరిధిలో ఉన్న తాళ్లపూడి మండలం లో ఆధార్ అప్డేట్ క్యాంపులలో ఆధార్ డాక్యుమెంట్ అప్డేట్ కొరకు 0-6 సంవత్సరాల కలిగిన పిల్లలకు నూతన ఎన్రోల్మెంట్ కొరకు ఆధార్ క్యాంపులను ది 5/5/2025 నుండి ది 8/5/2025 వరకు మరియు ది 12/5/2025 నుండి 15/5/2025 వరకు ఈ క్రింద ఉన్న గ్రామాలలో నిర్వహించవలసిందిగా పై సూచిక ద్వారా శ్రీయుత డైరెక్టరు వారి అధ్యర్యంలో గ్రామ సచివాలయం/వార్డు సచివాలయం మరియు గ్రామ వాలంటీర్లు/ వార్డు వాలంటీర్లు ల శాఖ విజయవాడ వారు ఆదేశాలను జారీ చేసినారు కనుక తాళ్లపూడి మండలం వాళ్ళు పోచవరం గ్రామంలో ది 5/5/2025 నుండి 8/5/2025 వరకు మరియు గజ్జరం గ్రామంలో ది 12/5/25 నుండి 15/5/25 వరకు తాళ్లపూడి మండల చుట్టు ప్రక్కల ప్రాంతాలలో ఉన్న ప్రజలు వినియోగించవలసిందిగా కోరుచున్నాము అని తెలిపారు కావున పంచాయతీ కార్యదర్శులు అందరూ సదరు ప్రత్యేక ఆధార్ క్యాంపులు జరిగే 4 రోజు లు నుంచి టామ్ టామ్ ద్వారా గ్రామాలలో విస్తృతం గా ప్రచారం చేయించాలని తెలిపారు.

## సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా...
# నూతన కార్యాలయం ప్రారంభం

**జగ్గయ్యపేట ఏప్రిల్30 సూర్య న్యూస్ :** పట్టణంలో సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కార్యాలయాన్ని బుధవారం ప్రముఖ న్యాయవాది జగన్నాథరావు భవనంలోకి మార్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జోనల్ హెడ్ కె ధారాసింగ్ నాయక్ లావాదేవీలను ప్రారంభించారు. అనంతరం బ్యాంకు



కస్టమర్లతో బ్యాంకు అధికారులు మాట్లాడుతూ సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దేశంలో ప్రజల నగదు లావాదేవీలు అందరికీ అందుబాటులో బ్యాంకు సేవలు అందించడానికి బ్యాంకును సులభతరం చేస్తున్నామని అన్నారు. జగ్గయ్యపేటలో సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సేవలను ప్రజలందరు ఉపయోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విజయవాడ రిజినల్ హెడ్ సతీష్ బాబు,జగ్గయ్యపేట బ్రాంచ్ హెడ్ శ్రీరాములు,ఆఫీసు సిబ్బంది మరియు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.


## పదవ తరగతి ఫలితాలలో విజయ ప్రభంజనం సృష్టించిన
# ప్రగతి విద్యానికేతన్


**బూర్గంపాడు ఏప్రిల్ 30 సూర్య న్యూస్:** బుధవారం వెలువడిన పదవ తరగతి ఫలితాలలో ప్రగతి విద్యానికేతన్ విద్యార్థులు అత్యధిక మార్కులతో విజయ ప్రభంజనం సృష్టించారు. ఈ పాఠశాల నుండి 21 మంది విద్యార్థులు పరీక్షకు హాజరై 21 మంది ఉత్తీర్ణులై 100% విజయాన్ని సాధించారు. తూము శ్రేయన్ 600 మార్కులకు గాను 591 మార్కులు సాధించి స్కూల్ ఫస్ట్ గా నిలిచాడు. తాలూరి హిమకీర్తన 561/600, కాసర్ల గేయవర్ధని 556/600, జక్కా కావ్య 533/600, ఐతరాజు విష్ణువర్ధన్ 500/600 మార్కలు సాధించి విజయ జైత్ర యాత్ర తో స్కూలును మండలంలో ముందు ఉంచారని పాఠశాల కరస్పాండెంట్ సానికొమ్ము బ్రహ్మానంద రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ఎస్సి ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు .ఈ సంవత్సరం వెలువడిన ఫలితాలలో మా పాఠశాల గుణాత్మక ఫలితాలు, నాణ్యమైన విద్యా బోధన, ఒత్తిడి లేని చదువు, పాఠశాల యాజమాన్య నిరంతర పర్యవేక్షణ, టీచర్స్ పటిష్టమైన విద్యా ప్రణాళిక, విద్యార్థుల కృషి తోపాటు తల్లిదండ్రుల సహకారం వలన సాధించామన్నారు. ఈ విజయాలు విద్యార్థుల పట్ల తల్లిదండ్రుల పట్ల మా బాధ్యతను మరింత పెంచాయన్నారు. రాబోయే కాలంలో మరింత పట్టుదలతో అంకితభావంతో కృషిచేస్తామన్నారు. ఈ విజయానికి కారకులైన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు తల్లి దండ్రులు విద్యార్థులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలని తుడుందెబ్బ ఆధ్వర్యంలో....
# మంత్రి సీతక్కకి వినతి పత్రం అందజేత

**ఆదివాసులపై జరుగుతున్న దమనకాండను నిలిపివెయ్యాలి- మండల అధ్యక్షులు అలెం కృష్ణ**

**మహబూబాబాద్ ఏప్రిల్ 30 సూర్య న్యూస్:** కేంద్రం ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేయాలని తుడుందెబ్బ ఆధ్వర్యంలో గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సీతక్కకి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ జాతీయ కన్వీనర్ రమణ లక్ష్మయ్య,రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్, మండల అధ్యక్షులు అలెం కృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతు బడా కార్పొరేట్ శక్తులకు ఖనిజ వనరులను అప్పగించడానికి అడవులలో జీవిస్తున్న ఆదివాసి, గిరిజనులను ఖాళీ చేయడమే లక్ష్యంగా కేంద్ర బలగాలు సుమారుగా 20వేల మంది తో ఆదివాసి గిరిజనులను అతికిరాతకంగా చంపివేయడం న్యాయ సూత్రాలకు భిన్నంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్నాయని తీవ్రంగా విమర్శించారు. దేశ సరిహద్దులలో ఉగ్రవాదులపై, విదేశీయులపై ఉపయోగించాల్సిన ఆయుధాలను డ్రోన్ లు ద్వారా, యుద్ధ విమానాల ద్వారా బాంబులు వేసి సామాన్య ప్రజలను కిరాతకంగా దారుణంగా హత్య చేస్తున్నారని ఆవేదన వ్యక్తం





చేశారు. దేశంలోనే 80 శాతం మంది పేద ప్రజల యొక్క మౌలిక సమస్యలను పరిష్కారం చేయకుండా ప్రశ్నించే వారిపై తీవ్ర నిబంధాన్ని అత్యంత నిర్బంధాన్ని ఉపయోగిస్తూ చంపి వేస్తున్నారు. ఒక పక్క శాంతి చర్చలు జరపాలని మేధావులు ప్రకటిస్తున్నప్పటికీ ఖాతారు చేయకుండా అడవులను కాలు చేసి దోపిడీ దారులకు ఖనిజ వనరులను అప్పగించడమే లక్ష్యంగా నరేంద్ర మోడీ ,అమిత్ షా ఆశిస్తూ పాలన కొనసాగిస్తున్నారని, భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించక తప్పదని ,వారు హెచ్చరించారు తక్షణమే ఆపరేషన్ ఎత్తివేసి, శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల జె ఏ సి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
గురువారం 01 మే, 2025

## నిరుద్యోగులను దృష్టిలో ఉంచుకొని ఏపీపీఎస్సీ మెయిన్స్
# పరీక్ష తేదీని మార్చాలి : ఏఐవైఎఫ్

**రాయదుర్గం ఏప్రిల్ 30 సూర్య న్యూస్ :** మే మొదటి వారంలో జరగనున్న ఏపీపీఎస్సీ మెయిన్స్ పరీక్షల షెడ్యూలును మార్చాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) అనంతపురం జిల్లా అధ్యక్షులు కావలి కోట్రేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రాయదుర్గం పట్టణంలో విలేకరుల సమావేశంలో ఏఐవైఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్షులు కావలి కోట్రేష్ మాట్లాడుతూ. యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ పరీక్షకు సిద్ధమవుతున్న అభ్యర్థులపై విద్యాపరమైన, భావోద్వేగ ఒత్తిడిని ప్రభుత్వం దృష్టిలో%ష్ట్ర% ఉంచుకోవాలన్నారు. అధికారిక యూపీఎస్ సీ క్యాలెండర్ ప్రకారం, ప్రిలిమినరీ పరీక్ష మే 25న, మెయిన్ పరీక్ష ఆగస్టు చివరి వారంలో నిర్వహిస్తారని తెలిపారు. ఏపీపీఎస్సీ గ్రూప్1 మెయిన్స్ కోసం సిద్ధమవుతున్న అభ్యర్థులలో చాలా మంది సివిల్ సర్వీసెస్ పరీక్షపై దృష్టి పెడతారన్నారు. ఈ సమయంలో ఏపీపీఎస్సీ మెయిన్స్ యూపీఎస్సీ ప్రిలిమ్స్ మధ్య 15 రోజుల వ్యత్యాసం ఉందన్నారు. ఈ రెండు పరీక్షలకు సిలబస్ విభిన్నంగా ఉంటుందని,అతి తక్కువ సమయంలో అటు ఏపీపీఎస్సీ, ఇటు యూపీఎస్సీ పరీక్షలకు పోటీపడటం చాలా అరుదైన విషయమని చెప్పారు. ఏపీపీఎస్సీ మెయిన్స్ పరీక్ష విశ్లేషణాత్మక రచన, వివరణాత్మక కంటెంట్,చరిత్ర, భౌగోళికం, ఆర్థిక వ్యవస్థ, రాజకీయాలు, కరెంట్ అఫైర్స్ ఆంధ్రప్రదేశ్-నిర్దిష్ట విషయాలతో లోతైన అవగాహనతో రూపొందిస్తారన్నారు. దీనికి విరుద్ధంగా యూపీఎస్సీ ప్రిలిమినరీ పరీక్షకు బహుళ ఎంపిక ప్రశ్నలు (ఎంసీక్యూస్),సమయ నిర్వహణ, ఆబ్జెక్టివ్-శైలి తయారీకి సంబంధించిన స్థిరమైన అభ్యాసం అవసరమన్నారు. ఇది విద్యా ఒత్తిడి, పనితీరు క్షీణతను పరిశీలిస్తుందని తెలిపారు. ఫార్మాట్లలో వ్యత్యాసం,పరీక్షల మధ్య తక్కువ అంతరం కారణంగా, విద్యార్థులు అధిక ఒత్తిడిని ఎదుర్కొంటారని అన్నారు. యూపీఎస్సీ ప్రిలిమ్స్ జాతీయ పరిధిలో షెడ్యూలును రూపొందిస్తారన్నారు. దీంతో ఏపీపీఎస్సీ మెయిన్స్ ఈ ఏడాది సెప్టెంబరు/అక్టోబరుకు వాయిదా వేయడం వలన ఆశావాదులు మొదట యూపీఎస్సీ ప్రిలిమ్స్, మెయిన్స్పై దృష్టి పెట్టడానికి సాధ్యమవుతుందని సూచించారు. రాష్ట్రం నుంచి అత్యధికంగా విద్యార్థులు రెండు పరీక్షలపైనా సమర్థవంతంగా సిద్ధమయ్యేందుకు దోహదపడుతుందన్నారు. తద్వారా జాతీయ సేవలలో రాష్ట్ర ప్రాతినిధ్యం పెరుగుతుందని,ప్రతిష్టాత్మకమైన రెండు పరీక్షలలో బాగా రాణించడానికి అభ్యర్థులకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఏపీపీఎస్సీ మెయిన్స్ పరీక్షను వాయిదా వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నా ఏఐవైఎఫ్ నాయకులు నాగయ్య శంకర్ సురేష్, వన్నూరు, స్వామీ తదితరులకు పాల్గొన్నారు.



# వైభవంగా బసవ జయంతి వేడుకలు

**మంత్రాలయం ఏప్రిల్ 30 సూర్య న్యూస్ :** నియోజకవర్గం కేంద్రమైన మంత్రాలయంలో జంగమ మహేశ్వర్లు,వీరశైవ లింగాయితుల ఆధ్వర్యంలో బసవ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయం పాత ఊరిలో కొలువైన రామలింగేశ్వర స్వామి ఆలయంలో బసవ జయంతి వేడుకలను పురస్కరించుకొని జంగమ మహేశ్వర్లు,వీరశైవ లింగాయితుల ఆధ్వర్యంలో రామలింగేశ్వర స్వామి ఆలయంలో అర్చకులు విశేష పూజలు నిర్వహించారు. బుధవారం ఉదయం పంచామృతాభిషేకం,మహా రుద్రాభిషేకం నిర్వహించి మహా మంగళహారతులు ఇచ్చారు. జంగమ మహేశ్వరులు, వీర శైవ లింగాయతుల ఆరాధ్య దైవమైన విశ్వ గురువు బసవేశ్వర స్వామి చిత్రపటాన్ని ప్రత్యేకంగా తయారుచేసిన వాహనంలో ఉంచి మంగళ హారతులు ఇచ్చారు. అనంతరం మహిళలు, చిన్నారులు కళసములతో రాగా,మంగళ వాయిద్యాలు,డప్పు వాయిద్యాలు నడుమ యువకులు నంది కోలాటాలతో పురవీధుల గుండా వైభవంగా ఊరేగించారు. అయోధ్య రామయ్య కూడలి,రాఘవేంద్ర కూడలి మీదుగా పురవీధుల గుండా వైభవంగా ఊరేగిస్తూ రామలింగేశ్వర స్వామి ఆలయం చేరుకున్నారు. అనంతరం రామలింగేశ్వర స్వామికి మహా మంగళ హారతులు సమర్పించారు. అనంతరం భక్తులకి నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు .ఈకార్యక్రమంలో మూలింటి చంద్రశేఖర్ గౌడ్, ఆడిటర్ శంకర స్వామి,ఉపసర్పంచ్ హోటల్ పరమేష్ స్వామి, ఈనాడు విలేఖర శ్రీధర్ స్వామీ, పాండు ,గాజుల పరమేష్ గౌడ్, మెడికల్ కోటేశ్వర స్వామి,ఎల్ మల్లికార్జున గౌడ్ వీరేష్ ఓం నమశివాయ,బండి మల్లీ, ఎల్లాలింగస్వామి,టెంకాయల బసవరాజు గౌడు,బిచ్చలి రమేష్ గౌడు,జంగమ మహేశ్వరులు వీర శైవ లింగాయితులు అధిక సంఖ్యలో పాల్గొని బసవ జయంతి వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ జయంతి వేడుకలలో ఎస్సై శివాంజల ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.





## మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని కలిసిన
# పామిడి వాసులు

**పామిడి ఏప్రిల్ 30 సూర్య న్యూస్** పట్టణానికి చెందిన అనంతపురం జిల్లా జనరల్ సెక్రెటరీ సుక్కల సూరి మరియు పెద్దకాల వినోద్ పామిడి ఉపాధ్యక్షులు శివ రాథోడ్ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు వైయస్ జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ గుంతకల్లు నియోజకవర్గం లో పార్టీ పరిస్థితి తీసుకొని రాబోయే రోజుల్లో మనదే అధికారం ఎవరు అధైర్య పడకండి మాజీ ఎమ్మెల్యే గుంతకల్ నియోజకవర్గం శాసనసభ్యుడు వెంకటరామిరెడ్డి తో కలిసి పార్టీ కోసం అందరూ పని చేయండి రాబోయే రోజుల్లో భవిష్యత్తు మనదేనని భరోసా ఇచ్చారు.



# ఆర్డీటీకి విదేశీ విరాళాల సేకరణకు అనుమతి ఇప్పించండి

## ముఖ్యమంత్రికి విన్నవించిన జిల్లా ఎమ్మెల్యేలు

**అనంతపురం బ్యూరో ఏప్రిల్ 30సూర్య న్యూస్ :** రాష్ట్రంలో రాయలసీమతో పాటు అత్యంత వెనుకపడ్డ ప్రాంతాల అభివృద్ధికి సేవలు అందిస్తున్న ఆర్డీటీ సంస్థకు విదేశీ విరాళాలు కొనసాగేలా కేంద్రం నుండి అనుమతి ఇప్పించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబును జిల్లాకు చెందిన పలువురు ఎమ్మెల్యేలు కోరారు. ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, ఎమ్మెల్యేలు అమిలినేని సురేంద్రబాబు, పరిటాల సునీత, బండారు శ్రావణి, దగ్గుపాటి ప్రసాద్ లు బుధవారం విజయవాడలోని ముఖ్యమంత్రి నివాసంలో ఆయన కలసి వినతిపత్రం అందజేశారు. ఉమ్మడి అనంతపురం జిల్లాతో పాటు కర్నూల్, ప్రకాశం జిల్లాల పరిధిలో వేలాది కుటుంబాలకు ఆర్డీటీ ద్వారా విద్య, వైద్య సేవలతో పాటు మౌలిక వసతులు కల్పిస్తోందన్నారు. వెనుకపడ్డ ప్రాంతాల అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న ఆర్డీటీ సంస్థకు విదేశీ విరాళాల నియంత్రణ చట్టం కింద మంజూరుచేసిన అనుమతి పత్రాన్ని పునరుద్ధరించాలని కోరారు. రిజిస్ట్రేషన్ రెన్యూవల్ కాకపోవడంతో సంస్థ ఆధ్వర్యంలో కొనసాగుతున్న అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు నిధుల సమస్య తీవ్రతరమైందని తెలియచేసారు. విదేశీల నుండి విరాళాలు రాకపోగా... అందుబాటులో ఉన్న నిధులు కూడా వినియోగించుకోటానికి వీలు లేకపోవడంతో సంస్థ పనులన్నీ ఎక్కడికక్కడ స్తంభించిపోనున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే లైసెన్సు పునరుద్ధరింపచేసి విదేశీ విరాళాలు కొనసాగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. కరువు పీడిత ప్రాంతాల్లో ఆరు దశాబ్దాలుగా సేవలు అందిస్తున్న సంస్థ కార్యక్రమాలు ఒక్కసారిగా ఆగిపోతే దాదాపు మూడు వేల మంది సిబ్బంది బజారున పడతారని తెలిపారు. బత్తలపల్లి, కళ్యాణదుర్గం, కనేకల్లు ఆస్పత్రుల ద్వారా రోజువారీ 2వేల మంది రోగులకు వైద్య సేవలకు విఘాతం కలుగుతుందని తెలిపారు. ఆలాగే 5600 మంది పేద విద్యార్థులకు చదువులకు ఆర్థిక చేయూత నిలిచిపోతుంది, 50 పాఠశాల మూతపడతాయని, 628 మంది వికలాంగ విద్యార్థుల బంగారు భవిషత్ దెబ్బతింటుందని వివరించారు. వీటితో పాటు సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అనేక కార్యక్రమాలు నిలిచిపోనున్నాయని తెలిపారు. ఈ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఆర్డీటీ లైసెన్సు పునరుద్ధరింప చేయాలని వారు కోరారు.





**సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి:** జిల్లా ఎమ్మెల్యేల వినతిపై ముఖ్యమంత్రి చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. ఆర్డీటీ లైసెన్స్ పునరుద్ధరణకు తన సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. కేంద్రానికి లేఖ రాయడంతో పాటు కేంద్ర పెద్దలతో మాట్లాడతానని చెప్పారు. మంత్రి రామ్మోహన్ నాయుడు ద్వారా కేంద్రానికి తన లేఖ అందచేయాలని ఎమ్మెల్యేలను ఆదేశించారు.

## పల్నాడు పరిపాలించిన చక్రవర్తి అనుగురాజు యాదవ్
# విగ్రహ ప్రతిష్ట భూమి పూజ

### భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న టిటిడి పాలకమండలి సభ్యులు జంగా కృష్ణమూర్తి

**పిడుగురాళ్ల ఏప్రిల్ 30 సూర్య న్యూస్ :** అఖండ పల్నాటి రాజ్యాన్ని పరిపాలించిన చక్రవర్తి అనుగు రాజు యాదవ్ విగ్రహ ప్రతిష్ట కోసం భూమి పూజ మహోత్సవ వేడుకలను అనుగరాజు యాదవ్ విగ్రహ కమిటీ మెంబర్లు ఘనంగా నిర్వహించారు. బుధవారం నాడు పట్టణంలోని స్థానిక గంగమ్మ దేవాలయం ఎదురుగా పల్నాడు పరిపాలించిన చక్రవర్తి విగ్రహ భూమి పూజ కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా మాజీ శాసనసభ్యులు మరియు టీటీడీ పాలక మండలి సభ్యులు జంగా కృష్ణమూర్తి, గురజాల నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు యరపతినేని నిఖిల్ పాల్గొన్నారు. భూమి పూజా కార్యక్రమం అనంతరం జంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ పల్నాడు రాజ్యాన్ని పరిపాలించిన చక్రవర్తి అనుగురాజు యాదవ్ గురించి కొనియాడి, ఆయన పరిపాలన గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో అనుగు రాజు యాదవ్ విగ్రహ కమిటీ మెంబెర్స్, యాదవ సంఘ సోదరులు తదితరులు పాల్గొన్నారు.





## అగ్గి సేవలు బంద్ చేస్తే లక్షలాది మంది
# ఉపాధి కోల్పోతారు

**పామిడి ఏప్రిల్ 30 సూర్య న్యూస్ :** పట్టణంలో ఉన్నటువంటి ఎద్దుల సర్కిల్ నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి విశాల ఫెర్రర్ వికలాంగుల మండల సమాఖ్య ఆధ్వర్యంలో పూలమాలను వేశారు అనంతరం వారు మాట్లాడుతూ బంధు చేస్తే ఎంతోమంది నిర్భాగులవడమే గాక లక్షలాదిమంది ఉపాధి కోల్పోవడం ఖాయం ఎలాగైనా ఆర్డిటి నిధులను మంజూరు చేయాలని ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ ని మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ ని ఎంపీ అంబిక లక్ష్మీనారాయణని గుంతకల్లు నియోజవర్గం శాసనసభ్యులైన గుమ్మనూరు జయరాం ఆర్డిటి సేవలు బంద్ చేయకుండా చూడాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో విశాల ఫెర్రర్ వికలాంగుల మండల సమైక్య అధ్యక్షుడు కేశవాచారి సెక్రటరీ సర్వేష్, జయట్ సెక్రటరీ నాగభూషణం, మాతాకు శివన్న నరసింహులు, వంక రాజు, కాల్వ కేశవ, రహంతుల్లా, మల్లికార్జున, ఓబులపతి, వడ్డే లక్ష్మయ్య, సునీల్, రాజేష్, ఫారీ సుధాకర్, తిరుపల్ రెడ్డి,సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.



## చేంజ్ ఫర్ సొసైటీ టీం కు దళిత హక్కుల పరిరక్షణ సమితి వారి
# డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ సేవా పురస్కారం

**రాయదుర్గం ఏప్రిల్ 30 సూర్య న్యూస్ :** సేవలు అందిస్తున్న స్వచ్ఛంద సేవా సంస్థ అయినా చేంజ్ ఫర్ సొసైటీ టీం సేవలు గుర్తించి దళిత హక్కుల పరిరక్షణ సమితి వాళ్ళు అంబేద్కర్ జయంతి వారోత్సవాలలో భాగంగా మడకశిర నియోజకవర్గ కూడలి లో ఏర్పాటు చేసిన సభలో అంబేద్కర్ సేవా పురస్కారం అందించారు. ఈ పురస్కారం కేపీ దొడ్డి గ్రామ రోజా, రాయదుర్గం భారతి అందుకున్నారు. ఈ సందర్భంగా సొసైటీ సభ్యులు మాట్లాడుతూ అంబేద్కర్ జయంతి వారోత్సవాలలో భాగంగా 134 మందితో రక్తదానం, 134 మంది సేవకులకు పురస్కారం, 134మొక్కల పంపిణీ, 134రాజ్యాంగ పుస్తకాల పంపిణీ 134కేజీల కేక్ కటింగ్ కార్యక్రమంలో మా సంస్థను భాగస్వామ్యం చేసినందుకు దళిత మానవ హక్కుల సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎమ్మార్ హనుమంతు గారికి జన విజ్ఞాన వేదిక హరిప్రసాద్ గారికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని తెలిపారు, ఇలాంటి పురస్కారాలు సమాజం పై మరింత బాధ్యత పెంచుతున్నాయని, మరెన్నో సేవలు అందిస్తామని చెప్పారు, మా సంస్థ సేవకులకు, ప్రోత్సాహకులకు, ప్రతి ఒక్కరికి ఈ పురస్కారం అంకితం అని తెలిపారు, ఈ కార్యక్రమంలో హనుమంతు, కొంకళ్ళు ఆది జాంబవ పీఠాధిపతి ఓంకార్ మునిస్వామి జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ హరిప్రసాద్ యాదవ్ ఏపీ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు దండు వీరయ్య మాదిగ, హంపి యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ లింగన్న, డాక్టర్ వడ్డగిరే నాగరాజ్,టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షుడు ఉమర్ ఫరూక్ ఖాన్,బహుజన సమాజ్ పార్టీ కర్ణాటక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగరాజు, బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణ,శ్రీ సత్య సాయి జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు జాబిలి చాంద్బాషా,చామలూరు రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.





# అన్నదాన విరాళములు

**చౌడేపల్లి ఏప్రిల్ 30 సూర్య న్యూస్ :** మండలం లోని దిగువపల్లి గ్రామములో ప్రముఖ శక్తి క్షేత్రంగా విరాజిల్లుతున్న, కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి శ్రీ బోయకొండ గంగమ్మ దేవస్థానమునకు బుదవారం మురళి నాయుడు,గిరి మదనపల్లి వారు ఒకలక్షా ముప్పై నాలుగు వేలా ఆరువందలా డెబ్బైనాలుగు రూపాయలు లు, వెంకట శివా రెడ్డి పంచరత్నమ్మ, మదనపల్లి వారు యాభైవేల రూపాయలు,గంగప్ప, బెంగుళూరు వారు ఇరవై వేలు రూపాయలు ఉచిత అన్నదాన వినియోగమునకు విరాళముగా ఇచ్చియున్నారు. వీరికి దేవస్థాన ఉప కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి ఏకాంబరం వీరికి శ్రఅమ్మవారి దర్శన భాగ్యము కలుగజేసి తీర్ధ ప్రసాదములు అందజేసినారం. ఈ కార్యక్రమములో దేవస్థాన అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.




# ఆరోగ్య సమస్యలు లేకుండా రిటైర్డ్ కావడం అదృష్టం

### : అదనపు ఎస్పీ డి.వి.రమణమూర్తి

### జిల్లా ఎస్పీ పి.జగదీష్ IPS ఆదేశాల మేరకు పదవీ విరమణ పొందిన ఎస్టీ ఎస్ఐ గురుమూర్తికి ఘనంగా సన్మానం

**అనంతపురం బ్యూరో ఏప్రిల్ 30సూర్య న్యూస్ :** ఆరోగ్య సమస్యలు లేకుండా రిటైర్డ్ కావడం అదృష్టమని అదనపు ఎస్పీ డి.వి.రమణమూర్తి అభిప్రాయపడ్డారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ %ఖ్రూ% ఆదేశాల మేరకు పదవీ విరమణ పొందిన ఎస్బీ ఎస్ఐ గురుమూర్తికి స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అదనపు ఎస్పీ డి.వి.రమణమూర్తి పదవీ విరమణ పొందిన ఎస్ఐ గురుమూర్తికి వేసి శాలువాతో సత్కరించారు. జ్ఞాపిక అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ ఎస్ఐ గురుమూర్తి పోలీసు శాఖలో అంకితభావంతో విశేష సేవలు అందించారన్నారు. క్రమశిక్షణ, నిబద్ధతతో విధులు నిర్వహించడంతో పాటు, ప్రజలకు అహర్నిశలు సేవలు అందించారని ప్రశంసించారు. పోలీసు ఉద్యోగం ఒత్తిడితో కూడుకున్నదైనా, సమాజ రక్షణ కోసం సేవ చేయడం గొప్ప గౌరవంగా అభివర్ణించారు. పదవీ విరమణ పొందిన ఎస్ఐ సుమారు 35 సంవత్సరాలకు పైగా వివిధ హోదాల్లో విధులు నిర్వహించి, పోలీసు శాఖకు విశేష సేవలు అందించారని గుర్తు చేశారు. ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేకుండా పదవీ విరమణ చేస్తుండటం సంతోషమన్నారు. కుటుంబ సభ్యులతో ఆరోగ్యంగా, ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. అలాగే, అవసరమైనప్పుడు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్బీ సి.ఐ లు ధరణీకిశోర్, క్రాంతికుమార్, ఎస్బీ ఎస్సైలు చౌదరి, వెంకటకృష్ణ మరియు ఎస్బీ సిబ్బంది, పదవీ విరమణ పొందిన ఎస్ఐ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ


**వార్డ్ ఇంచార్జ్ అవుట శ్రీనివాస్**

**మిర్యాలగూడ టౌన్ ఏప్రిల్ 30 సూర్య న్యూస్ :** మిర్యాలగూడ పట్టణం ప్రకాష్ నగర్ 9వ వార్డు లో రత్నవత్ రాజేష్ ,షాహిన్ సుల్తానా లకు మిర్యాలగూడ శాసనసభ్యులు బి ఎల్ ఆర్ ఆదేశానుసారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందచేయటం జరిగింది. ఈ సందర్భంగా వార్డు ఇన్చార్జి మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిది అని అలాగే ప్రజా పాలన ప్రజా ప్రభుత్వంలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం,రేషన్ షాప్ ద్వారా ప్రతి ఒక్క కార్డుదారులకు 6 కిలోల సన్న బియ్యం పంపిణీ. 200 యూనిట్ల వరకు కరెంటు ఫ్రీ, రైతు రుణమాఫీ,రైతు భరోసా అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఎన్నో కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రభు త్వం చేపడుతుంది. అలాగే అన్నివేళలా సహాయ సహకారాలు అందిస్తున్న మిర్యాలగూడ పట్ట ణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డికి, డిసిసి ప్రధాన కార్యదర్శి చిలు కూరి బాలన్నకి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్ర మానికి 9వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి అవుట శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు వల్లమల్ల రవికుమార్,ప్రవీణ్ కుమార్ ,విజయ్,బి ఎల్ ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ సాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం

**శ్రీశైలం ఏప్రిల్ 30 సూర్య న్యూస్** లోక కల్యాణం కోసం శ్రీశైలం దేవస్థానం బుధవారం ఉదయం సాక్షిగణపతిస్వామి వారికి విశేష అభిషేకాన్ని నిర్వహించింది. కాగా ప్రతి బుధవారం, సంకటహరచవితిరోజులు మరియు పౌర్ణమిరోజులలో శ్రీసాక్షిగణపతి వారికి ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా (సర్కారిసేవగా) నిర్వహించబడుతున్నాయి. ఈ ఉద యం సాక్షిగణపతి స్వామివారికి పంచామృతాలతోనూ, పలుఫలోదకాలతోనూ, హరిద్రోదకం, గంధోదకం, పుష్పోదకం, కలశోదకం, శుద్ధజలంతో అభిషేకం నిర్వహించబడింది. తరువాత స్వామివారికి విశేషపుష్పార్చన, నివేదన కార్యక్రమాలు జరిపించ బడ్డాయి. వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యం ఉంది. ఈ గణపతి అభిషేకం వలన అనుకున్న పనులలో ఆటంకాలు తొలగి విజయం లభిస్తుందని చెప్పబడుతోంది. అలాగే కోరిన కోరికలు నెరవేరుతాయని, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కలుగుతాయని, ముఖ్యంగా విద్యార్థులలో ఆలోచనా శక్తి పెరిగి విద్య బాగా వస్తుందని చెప్పబడుతోంది. కాగా శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆల యానికి ఎంతో విశిష్టత ఉంది. భక్తులు శ్రీశైల మహాక్షేత్రాన్ని సందర్శించినట్లుగా కైలాసం లో పరమేశ్వరుని వద్ద ఈ స్వామి సాక్ష్యం చెబుతాడని ప్రసిద్ధి. అందుకే ఈ స్వామి సాక్షి గణపతిగా పేరొందాడు. చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం, మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తున్నట్లుగా దర్శనమిస్తాడు.



# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళాలో 16 మంది అభ్యర్థులను ఎంపిక

**శ్రీశైలం ఏప్రిల్ 30 సూర్య న్యూస్** మండలంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ పి. హుస్సేన్ బాషా అధ్యక్షతన జాబ్ మేళా నిర్వహించడం జరిగింది. దీనిలో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్, శ్రీరామ్ ఫైనాన్స్, శ్రీరామ్ చిట్స్ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ జాబ్ మేళాకు 30 మంది అభ్యర్థులు పాల్గొనగా వారిలో 16 మంది అభ్యర్థులను ఎంపిక చేసి నియామిక పత్రాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం బుచ్చయ్య, ప్లేస్మెంట్ ఆఫీసర్ ఎస్ పూర్ణేశ్వర రెడ్డి, అధ్యాపకులు డాక్టర్ రాజన్న, మహేశ్వర్ రెడ్డి, బాలు, ప్రియదర్శిని మరియు శ్రీరామ్ చిట్స్ మరియు ఇన్సూరెన్స్ మేనేజర్లు నవీన్, రాములు పాల్గొన్నారు.




# 1989లో సమాచార శాఖలో జాయిన్

**36 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసిన రాష్ట్ర సమాచార కేంద్రం ఏ డి సుభాషిణి పదవీ విరమణ**

**రాజమహేంద్రవరం (సిటీ) ఏప్రిల్ 29 సూర్య న్యూస్:** 1989 లో సమాచార శాఖలో జాయిన్ అయి సుమారు 36 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసి సహాయ సంచాలకులు గా కొత్తూరు సుభాషిణి బుధవారం పదవీ విరమణ చెయ్యడం జరిగింది. సమాచార శాఖలో వివిధ పదవుల్లో పనిచేసి స్వచ్ఛంద పదవీ విరమణ చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా యం. లక్ష్మణా చార్యులు రాష్ట్ర సమాచార కేంద్రం ఇంచార్జీ సహాయ సంచాలకులు గా పదవీ బాధ్యతల్ని స్వీకరించడం జరిగింది. పదవీ విరమణ చేసే సమయంలో తమ కుటుంబ సభ్యుల మనోభావాలు వ్యక్తం చెయ్యడం జీవితకాలం గుర్తించే గొప్ప అనుభూతిని కలిగించిందని పదవీ విరమణ చేసిన కే. సుభాషిణి పేర్కొన్నారు. ఎంతో అప్యాయతతో పదవీ విరమణ చెయ్యడం పట్ల కృతజ్ఞతలు తెలియ చేశారు. సహాయ సంచాలకులు గా అదనపు బాధ్యతలను స్వీకరించిన డివిజనల్ పౌర సంబంధాల అధికారి యం. లక్ష్మణా చార్యులు కు పలువురు అభినందనలు తెలియ చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా పదవీ విరమణ కాలం పూర్తి ఆయురారోగ్యాలతో విలసిల్లాలని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జీ ఏ డి ఎమ్. లక్ష్మణా చార్యులు , జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి సీహెచ్. శ్రీనివాస్, సమాచార శాఖ లైబ్రేరియన్ యూ. శేఖర్, సిబ్బంది కే. శాంత కుమారి , సిహెచ్ రామక్రిష్ణ, కె. స్వామి శేఖర్, పి. వెంకటేశ్వర రావు, జయరాజు,. బి వి రమణ, నాగిరెడ్డి, వర్మ, బుల్లియమ్మ, జానీ, దుర్గా రావు, ప్రేమ్ చంద్, సుభాషిణి కుటుంబ సభ్యులు నన్నయ్య స్టాండింగ్ కమిటీ సభ్యులు గద్దె కోటినాగులు, సైనీ, మిస్సి, డానియల్, పుష్ప లత, విజయ్ కుమార్ , చంద్ర కాంత్ , ఆనంద్ , తదితరులు హాజరై అభినందనలు తెలియ చేశారు. పదవీ విరమణ కాలం ఆనందం, ఆరోగ్యం తో జరగాలని అభిలాష వ్యక్తం చేశారు.



# ఆర్డిటి సేవలను పునరుద్ధరించలి..పి డి ఎస్ యూ విద్యార్థి సంఘం

**హిందూపురం ఏప్రిల్ 30సూర్య న్యూస్** కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకుని తక్షణం ఎఫ్‌సీఆర్ఏ రిజిస్ట్రేషన్ రెన్యూవల్ చేసి ఆర్డిటి సేవలను నిలిపివేయడం బాధాకరమన్నారు. వెంటనే ఆర్ డి టీ సేవలు పునరుద్దరణ చేయాలని వారు కోరారు. హిందూపురం పట్టణంలో పి డి ఎస్ యూ విద్యార్థి సంఘం నాయకులకు సమావేశం ఏర్పాటుచేసి ఈ సందర్భంగా పి డి ఎస్ యూ విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాబావలి మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం జిల్లాలో 1969లో ఆర్డీటి తమ సేవలను ప్రారంభించింది. ప్రభుత్వాల సంక్షేమ పథకాల్లో తమ వంతు భాగస్వామ్య చేస్తూ ఉన్నది. ఆర్డీటి సేవలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాల్లోని 21 జిల్లాలు, 150 మండలాల్లో సేవలను అందిస్తూ 4.51లక్షల కుటుంబాలకు విద్య, వైద్యం, గృహ నిర్మాణాలు, పొదుపు సంఘాలు, వికలాంగులు, క్రీడలు, ఉన్నత విద్య ప్రోత్సాహం, రైతాంగాన్ని ప్రోత్సహించే చర్యలు, కూలీలకు ఉపాధి, యువతకు శిక్షణ లాంటివి అనేకం నిర్వహిస్తున్నది.. ప్రతి ఏడాది 300 కోట్లకు పైగా వివిధ సంస్థల, ప్రజల నుండి సహకారంతో నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఆర్డీటి సేవలు దళిత, గిరిజన, బడుగులకు కొంత ఊరట నిచ్చేది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం విదేశీ నిధులపై ఆంక్షలు పెట్టడంతో ఆర్డీటి




నిర్వహిస్తున్న సేవలకు ఆటంకంగా మారిందన్నారు జిల్లాలో ఉన్న అత్యధిక మంది పేదలకు మంచినీటితో సహా అన్ని విభాగాల్లోనూ ఆర్డిటి అభివృద్ధి చేస్తున్నది. 26, 925 ఇల్లును నిర్మించింది మూడు లక్షలకు పైగా రైతులకు డ్రిప్ ఇరిగేషన్ కల్పించింది. కోటి పండ్లు మొక్కలను, మరో కోటి ఇతర మొక్కలను పంపిణీ చేసిందన్నారు. జిల్లాలో అత్యధిక మంది పేదలకు సేవలు అందిస్తున్న ఆర్డిటి సంస్థను కాపాడడం కోసం ప్రజా ఉద్యమాలను కూడా పెద్ద ఎత్తున నిర్వహించాల్సి వస్తుందన్నారు. కరువు జిల్లా అనంతపురానికే కాకుండా ఇటు ఆంధ్రప్రదేశ్, అటు తెలంగాణలోని అనేక గ్రామాలకు ఆర్డీటీ స్వచ్ఛంద సంస్థ ఓ కల్పతరువు లాంటి ఆర్డీటీకి ఒక మతం, ఒక ప్రాంతం అనేది లేకుండా రాజకీయాలకు సంబంధం లేకుండా పేదల అభ్యున్నతి కోసం రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ (ఆర్డీటీ) అహర్నిశలు కృషి చేయడం జరుగుతున్న దన్నారు. ఐదున్నర దశాబ్దాలుగా మానవత్వంతో సేవలు అందిస్తున్న ఆర్డీటీకి నేడు కేంద్ర ప్రభుత్వం ఎఫ్‌సీఆర్ఏ (ఫారిన్ కంట్రిబ్యూషన్ రెగ్యులేషన్) రిజిస్ట్రేషన్‌ను పునరుద్ధరించకపోవడంతో ఆర్డీటీపై ఆధారపడిన ఎంతో మంది జీవితాలు అగమ్యగోచరంగా మారునున్నాయన్నారు ఇలాంటి సంస్థను కాపాడుకోవడానికి కూటమి ప్రభుత్వం ముందుకు వచ్చి నరేంద్ర మోడీ తొ మాట్లాడి వాటిని పునరుద్ధరించే విధంగా కృషి చేయాలన్నారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఈ జిల్లాలో ఆర్డిటి లబ్ధిదారులందరితో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తాము అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీ డీ ఎస్ యూ పట్టణ నాయకులు దిలీప్, నరేష్, గోవిందు, హరి, నాగేంద్ర,దర్శన్, రోహిత్, సోమశేఖర్, నిరంజన్,అజయ్, రాకేష్,తదితరులు పాల్గొన్నారు.

# పిఎస్‌యు జాతీయ మహాసభలు జయప్రదం చేయండి

**పిఎస్‌యు జాతీయ మహాసభల లోగో ఆవిష్కరణ**

**పీఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు కార్యదర్శి మంజుల నరేంద్ర, సుబ్బారాయుడు**

**ధర్మవరం ఏప్రిల్ 30 సూర్య న్యూస్** ప్రగతిశీల విద్యార్థి సంఘం నాలుగో జాతీయ మహాసభల మే 9 నుంచి 11వ తేదీ వరకు కేరళ రాష్ట్రం తిరువనంతపురంలో జరుగనున్నాయి. ఈ జాతీయ మహాసభలు జయప్రదం చేయాలని అనంతపురం నగరం లోని ఎన్జీవో కార్యాలయంలో మహాసభల లోగో ను ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరం రాష్ట్ర కార్యదర్శి సుబ్బరాయుడు అధ్యక్షులు మంజుల నరేంద్ర మాట్లాడుతూ దేశంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నూతన జాతీయవిద్యా విధానం ఏకపక్షంగా అమలు చేస్తుందనిఅన్నారు. దీనికరణంగా ప్రభుత్వ విద్యా సర్వనాశనం అయ్యింది అన్నారు. అలాగే 77 తెచ్చి పిజీ, ఎం బి ఏ, ఎం సి ఏ లాంటి ఉన్నత చదువులలు చదవాలనే పేద మధ్యతరగతి విద్యార్థులకు స్కాలర్షిప్స్ అన్ రావడానికి రాకపోవడానికి కారణమైన జీవోరద్దు చేయాలని డిమాండ్ చేశారు. జీవో నంబరు 22 రద్దుచేసి డిగ్రీ ఫీజు నిర్ణయా విధానం పాత పద్ధతిలో కొనసాగించాలని పేర్కొన్నారు. అదేవిదంగా జీవో నంబర్ 36 రద్దు చేయాలని కోరారు. పీజీ అన్ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ సౌకర్యం పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఆన్లైన్ అడ్మిషన్లు రద్దుచేసి ప్రత్యామ్నాయంగా కొత్త విధానం ప్రవేశపెట్టాలని తెలిపారు. డిగ్రీలో 70:30 మేనేజ్మెంట్ కోట రద్దుచేసి, పూర్తిస్థాయిలో రీయింబర్స్మెంట్ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అఫ్లియేషన్ ఫీజు అన్ని యూనివర్సిటీల పరిధిలో ఒకేలా ఉండేటట్లు ప్రభుత్వం చూడాలని కోరారు. డిగ్రీలో తెలుగు మీడియంలో ప్రవేశపెట్టాలని పేర్కొన్నారు. అఫ్లియేషన్ ఫీజులో జిఎస్టి తీసివేయాలని లేకపోతే అదనంగా ఫీజులు భారం విద్యార్థులపై పడుతుందని పేర్కొన్నారు. అలాగే పరీక్షా విధానంలో నూతన వరవడితో పటిష్టమైన వ్యవస్థను తీసుకురావాలని కోరారు. గతంలో లాగా డి ఎస్ సి నోటిఫికేషన్లో బీపీఈడీ ఎంపీడీ చేసిన విద్యార్థులకు 30 శాతం వెయిటేజ్ కల్పించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమ ప్రణాళిక రూపొందించుకోవడం కోసం జరుగుతున్న జాతీయ మహాసభలలో దేశవ్యాప్తంగా 300 మంది ప్రతినిధులు పాల్గొంటారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా కార్యదర్శి భాస్కర్ మునీంద్ర, కృష్ణ, శివ, సురేంద్ర,మహేంద్ర శివ కుమార్ పాల్గొన్నారు.




# బంకా నరేంద్ర కుమార్ సేవలు ఆదర్శనీయం

**ప్రముఖ వ్యాపారవేత్త నెలకుదిటి శ్రీనివాసరావు**

**విజయవాడ ఏప్రిల్ 30 సూర్య న్యూస్** భావిక రియల్ ఎస్టేట్ అధినేత బంకా నరేంద్ర కుమార్ సేవలు ఆదర్శనీయమని ప్రముఖ వ్యాపారవేత్త నెలకుదిటి శ్రీనివాసరావు అన్నారు. వై వి రావు సర్కిల్ నుండి పాయకాపురం వైపు వెళ్ళే బై పాస్ రోడ్డులోని ఐ ఓ సి పెట్రోల్ బంకు పక్కన ఉన్న భావిక రియల్ ఎస్టేట్ కార్యాలయం వద్ద ప్రధాన రహదారి పక్కన బంకా నరేంద్ర కుమార్ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం ఏర్పాటు చేసిన చలివేంద్రంని నెలకుదిటి శ్రీనివాసరావు చేతులు మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు బంకా నరేంద్ర కుమార్ ప్రతి ఏటా వేసవిలో చేసే ప్రజా సేవలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ వెంకట్రావు, భిమశట్టి శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.




# టెన్త్ లో రాహుల్ విజ్ఞాన్ ప్రభంజనం

**చర్ల ఏప్రిల్ 30 సూర్య న్యూస్:** మండలంలోని రాహుల్ విజ్ఞాన్ పాఠశాల విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో విజయ దుందుభి మోగించారు. ప్రిన్సిపాల్ రాజు వర్మ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా పాఠశాలలో 59మంది పరీక్షలు రాయగా 59మంది ఉత్తీర్ణత చెందడం జరిగిందని తెలిపారు. ఇందులో 540 మార్కులకు పైగా ముగ్గురు విద్యార్థులు, 450నుంచి 500మార్కులు సుమారు అందరూ తేవడం జరిగిందన్నారు. ఇందులో బిట్రగుంట లాస్య లహరి 564 మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానం పొందగా, గోగినేని వెస్లీ 545, పాఠశాల ద్వితీయ స్థానం, జవ్వాది స్నేహ శ్రీ 543 మార్కులు తృతీయ స్థానం సాధించారు. పదవ తరగతి ఫలితాల్లో రాహుల్ విజ్ఞాన్ విద్యాలయం వంద శాతం ఉత్తీర్ణత సాధించడం జరిగింది. హాజరైన విద్యార్థులు 59మంది, ఉత్తీర్ణులైన విద్యార్థులు 59మంది కాగా మండలంలో అత్యధిక మార్కులు సాధించిన పాఠశాలగా రాహుల్ విజ్ఞాన్ విద్యాలయం నిలిచింది. 500కు పైగా మార్కులు 25 మంది సాధించారు. ఇంతటి ఘన విజయాన్ని సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు పాఠశాల వ్యవస్థాపకులు డాక్టర్ డీఎన్. కుమార్, డాక్టర్ ప్రతిభ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ టీవీపీసీ. శాస్త్రి, కొసరాజు హరిచరణ్, ప్రిన్సిపల్ వర్మ రాజు అభినందనలు తెలియజేశారు. ఈ విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులకు పాఠశాల యాజమాన్యం కృతజ్ఞతలు, అభినందనలు తెలిపారు.



564/600 545/600 543/600

# కార్మిక లోకం సంక్షేమమే సీఎం చంద్రబాబు లక్ష్యం


**మేడే శుభాకాంక్షలు తెలిపిన ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)**


**విజయవాడ ఏప్రిల్ 30 సూర్య న్యూస్ :** రాష్ట్రంలోని కార్మికులు,కర్షకులు, శ్రామికులు తమ శ్రమను ధారపోస్తూ దేశ, రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములుగా పని చేస్తున్న కార్మికుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారు. ఉత్పత్తి, సేవారంగాలను బలోపేతం చేసే దిశగా ఎన్డీయే కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన పారిశ్రామిక విధానం తిరిగి కార్మికుల, పేదల జీవితాల్లో వెలుగు నింపుతుంది. మేడే సందర్భంగా కార్మిక, శ్రామిక,కర్షక లోకానికి ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) మేడే శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ఒక ప్రకటన విడుదల చేశారు. కార్మికులు సంక్షేమంతో వర్ధిల్లినప్పుడే సమాజ ప్రగతి సాధ్యం. ఎన్డీయే కూటమి ప్రభుత్వం కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుంది .ఉచిత ఇసుకవిధానాన్ని అమల్లోకి తీసుకువచ్చి కార్మికులకి అండగా నిలబడింది. వారి జీవితాల్లో వెలుగులు నింపింది. అలాగే రాష్ట్రంలోని ప్రతి కుటుంబం ఆర్థికంగా వృద్ధి సాధించేందుకు కుటుంబానికో పారిశ్రామికవేత్తగా వుండాలన్న ఆశయంతో సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారు. అలాగే సమాజంలో పేదరికాన్ని సమూలంగా నిర్మూలించాలనే లక్ష్యంగా సీఎం చంద్రబాబు చేపట్టిన పీ4 విధానం పేదలు, కార్మికుల కుటుంబాలకు చేయూతగా మారింది. పరిశ్రమలే రాష్ట్ర ప్రగతికి మెట్లు..అయితే గత ఐదేళ్ల దుర్మార్గ పాలనలో రాష్ట్రం ప్రగతికి దూరమైంది. ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన పదినెలల్లో రాష్ట్రంలో పలు పరిశ్రమల స్థాపనతో పారిశ్రామిక రంగం కళకళలాడుతూ తిరిగి కార్మికుల,పేదల జీవితాల్లో వెలుగు కిరణాలు ప్రసరిస్తున్నాయి. తెలుగుదేశం పార్టీ కార్మిక లోకానికి అండగా వుంటుంది. అని ఎంపి కేశినేని శివనాథ్ పేర్కొన్నారు.



# ఆర్డిటి కు కేంద్ర ప్రభుత్వం నిలిపివేసిన ఎఫ్‌సిఆర్ఏను కొనసాగించాలి

**ధర్మవరం ఏప్రిల్ 30 సూర్య న్యూస్** పట్టణం లో జె.వి రమణ అధ్యక్షత వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు డాక్టర్ ఆదిశేషు, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ . జయచంద్ర, ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాలపల్లి పెద్దన్న ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నామాల నాగార్జున హాజరై వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆర్డిటి సమస్త కు సంబంధించిన ప్యారిస్ కాంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్ రెన్యువల్స్ ను ఆపివేయడంతో ఉమ్మడి అనంతపురం జిల్లాలోని అనేకమంది పేద విద్యార్థులు, నిరుపేద అనారోగ్య బారిన పడిన వారు అనేక మంది ఉపాధి పొందుతున్న కార్మికులు, రైతులు అనేక రకాలుగా ఇబ్బందులకు గురి అవుతారని, ప్రతి సంవత్సరం ఉన్నత చదువుల కోసం ఆర్డిటి సెట్టు రూపంలో పేద విద్యార్థులకు ప్రైవేటు విద్యాసంస్థలలో ఉన్నత చదువులకు అవసరమైన కాంట్రిబ్యూషన్ భరిస్తూ అనేక మంది జీవితాలను అభివృద్ధి వైపు నడవడానికి అవకాశం కల్పిస్తున్నది, ఇల్లు లేని నిరుపేదలకు గృహ వసతి ఏర్పాటు చేయుచున్నది, అనేకమంది రైతులకు డ్రిప్ ఇరిగేషన్ ఉచితంగా ఇస్తూ పండ్ల మొక్కలను ఉచితంగా ఇస్తూ





రైతులను ఆర్థికంగా అభివృద్ధి కావడానికి సహాయ సహకారాలు అందిస్తున్న సమస్త కు ఎఫ్ సి ఆర్ ఏ కు అనుమతులు నిలిపివేయడం చాలా దుర్మార్గమైన విషయమని కావున పేదలకు రైతులకు ,విద్యార్థులకు ఉపయోగపడుతున్న ఆర్డిటి సంస్థకు సంబంధించిన ఎఫ్ సి ఆర్ ఏ కొనసాగించాలని లేనిపక్షంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కలిసి వచ్చే అన్ని రాజకీయ పార్టీలను, ప్రజాసంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి హెచ్చరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు టీ అయూబ్ ఖాన్ ఎల్ ఆదినారాయణ ,ఎస్ హైదర్ వలీ, జెవివి నాయకులు సత్తన్న, లోకేష్ ,చేనేత కార్మిక సంఘం నాయకులు వి వెంకటస్వామి, మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు ఎం బాబు, ముకుంద, లక్ష్మీ ఓబులేసు, ప్రసాద్, చెన్నకేశవులు, చంద్ర, రమేష్, శ్రీనివాసులు ,ఓలప్ప తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల జీవితాలలో
# వెలుగులు నిండాలి

**మే డే శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే సుజనా చౌదరి**

**విజయవాడ ఏప్రిల్ 30 సూర్య న్యూస్** నేడు అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం 'మే' డే' సందర్భంగా విజయవాడ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు యలమంచిలి



సత్యనారాయణ (సుజనా చౌదరి ) కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు.ప్రపంచ పురోగతిలో, ఆర్థిక వ్యవస్థ వృద్ధిలో శ్రమజీవుల పాత్ర ఎనలేనిదన్నారు.దేశ, రాష్ట్ర అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న కార్మికుల సంక్షేమం కోసం ఎన్డీఏ కూటమి అహర్నిశలు శ్రమిస్తోందని తెలిపారు.ఆంధ్రుల కలల రాజధాని అమరావతి పునర్నిర్మాణమే ధ్యేయంగా పరిశ్రమల స్థాపనే లక్ష్యంగా కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపడానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.

## అభాగ్యులకు సేవ చేయడం
# పూర్వజన్మ అదృష్టం

**: సమాజ సేవకులు కేతా లోకేష్**






**ధర్మవరం ఏప్రిల్ 30 సూర్య న్యూస్** సమాజ సేవకులు కేతా లోకేష్ మాట్లాడుతూ సంజయ్ నగర్ కు చెందిన మా మిత్రులు బిరే ఎర్రిస్వామి వారి కుమారుడు బిరే లీలా కృష్ణ, నందిని పట్టణంలో పెండ్లి జరుపుకుంటున్న సందర్భంగా మనతో పాటు అభాగ్యులు కూడా అన్నదానం చేయాలని గొప్ప ఆలోచనతో ఈ యొక్క కార్యక్రమం చేయడం జరిగింది అని తెలియజేశారు ట్రస్ట్ సభ్యులు కన్నా వెంకటేష్ మాట్లాడుతూ మానవసేవ మాధవసేవ అనే నిదానంతో ఈ యొక్క కార్యక్రమం చేయడం జరిగింది.అలాగే దాతల సహకారంతో అనేక కార్యక్రమాలు భవిష్యత్తులో కొనసాగిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.

## శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ ప్రారంభోత్సవంలో పాల్గొన్న
# తెదేపా మండల ఇన్చార్జి ఈశ్వర్

**పామిడి ఏప్రిల్ 30 సూర్య న్యూస్** మండల పరిధిలో అనంపల్లి గ్రామమునందు ఆంజనేయ స్వామి నూతన దేవాలయ ప్రారంభోత్సవానికి రావాలని గ్రామస్తులు ఆహ్వానం



మేరకు బుధవారం గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం కుమారుడు పామిడి మండల ఇన్చార్జ్ ఈశ్వర్ ఆంజనేయస్వామి దేవాలయం ప్రారంభోత్సవంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం మండల ఇన్చార్జ్ ఈశ్వర్ గ్రామస్తులతో కలిసి మాట్లాడుతూ మన గుంతకల్ నియోజకవర్గంలో ఉన్న ప్రజలందరూ సుఖసంతోషాంగా ఉండాలని స్వామివారిని మెక్కుకున్నారు అంతేగాక ఎందుకంటే మాపై నమ్మకం ఉంచి అతి తక్కువ సమయంలోనే ఈ గ్రామస్తులు మండల నాయకులు పామిడి మండల ప్రజలు కూడా సుఖసంతో ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో అనుంపల్లి ఎంపీటీసీ కాయల మహేష్, సర్పంచ్ నారాయణస్వామి, గ్రామస్తులు,మరియు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కత్తిరిమల ప్రభాకర్, చౌదరి,జింకల సంజీవ,కరూర్ శివశంకర్ ,పల్లె శ్రీనివాసులు, సుంకప్ప,ఆవుల శివ మరియు కూటమి నాయకులు పెద్ద ఎత్తున తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలంలో వడగండ్ల వాన





**శ్రీశైలం(దేవస్థానం) ఏప్రిల్ 30 సూర్య న్యూస్** శ్రీశైల దేవస్థానంలో బుధవారం రోజున వడగండ్ల వానతో పుణ్యక్షేత్రం చల్లబడింది, ఎంతో ఎండ తీవ్రతతో ఉన్న స్థానికులు, దర్శనానికి వచ్చిన భక్తులు కొంత ఉపశయనాన్ని పొందారు. రెండు గంటల నుండి ఉరుములు మెరుపులతో కూడిన గాలి వానతో పాటు వడగండ్ల వాన కురిసింది. భక్తులు వసతి గృహాలకే పరిమితమయ్యారు.

## సింహాచలం ఘటనలో ఐటీ ఉద్యోగులైన దంపతుల దుర్మరణం

**మృతులు మధురవాడ చంద్రంపాలెం వాసులు**


**విశాఖపట్నం/సింహాచలం ఏప్రిల్ 30సూర్య న్యూస్** హైదరాబాద్ సాఫ్ట్‌వేర్ కంపెనీల్లో పనిచేస్తూ వర్క్ ఫ్రమ్ హెూం,మూడేళ్ల క్రితం వివాహం,సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ



నరసింహ స్వామి ఆలయ పరిసరాల్లో ఈ తెల్లవారుజామున జరిగిన గోడ కూలిన దుర్ఘటనలో విశాఖపట్నానికి చెందిన నవ దంపతులు ప్రాణాలు కోల్పోయారు. ఈ విషాద ఘటన స్థానికంగా తీవ్ర విచారాన్ని నింపింది. మృతులను విశాఖపట్నం మధురవాడ సమీపంలోని చంద్రంపాలెం గ్రామానికి చెందిన పిల్లా ఉమామహేశ్వరరావు (30), ఆయన భార్య శైలజ (26)గా అధికారులు గుర్తించారు.అధికారులు అందించిన వివరాల ప్రకారం, ఉమామహేశ్వరరావు, శైలజ ఇద్దరూ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా హైదరాబాద్‌లోని వేర్వేరు సంస్థల్లో పనిచేస్తున్నారు. ప్రస్తుతం ఇద్దరూ ఇంటి నుంచే (వర్క్ ఫ్రమ్ హెూం) విధులు నిర్వర్తిస్తున్నారు. వీరికి మూడేళ్ల క్రితం వివాహం జరిగింది. స్వామివారి దర్శనం కోసం తెల్లవారుజామున 2 గంటల సమయంలో రూ. 300 ప్రత్యేక దర్శనం క్యూలైన్‌లో వీరు వేచి ఉన్నారు. అదే సమయంలో అక్కడున్న ఒక గోడ ఒక్కసారిగా కూలి వారిపై పడటంతో తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందారు.ఉమామహేశ్వరరావు, శైలజ దంపతులు ఎంతో అన్యోన్యంగా ఉండేవారని, అందరితో కలివిడిగా మెలిగేవారని స్థానికులు, బంధువులు చెబుతున్నారు. ఉన్నత చదువులు చదివి, మంచి ఉద్యోగాలు చేస్తూ స్థిరపడుతున్న సమయంలో ఇలా అర్థాంతరంగా తనువు చాలించడం వారి కుటుంబ సభ్యులను, బంధుమిత్రులను తీవ్ర విషాదంలో ముంచెత్తింది. వారి స్వగ్రామమైన చంద్రంపాలెంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ దురదృష్టకర సంఘటనపై పలువురు విచారం వ్యక్తం చేస్తున్నారు.

## నమోదు కాని ఈ-పంట తో సంబంధం లేకుండా కౌలురైతులతో...
# వరి ధాన్యని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి


**రాయదుర్గం ఏప్రిల్ 30 సూర్య న్యూస్** నమోదు కాని ఈ-పంట తో సంబంధం లేకుండా రైతులు కౌలురైతులతో వరి ధాన్యని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ఓ ప్రకటనలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాయదుర్గం నియోజవర్గం ప్రధాన కార్యదర్శి తిప్పేస్వామి తెలిపారు ఈ క్రాప్ నమోదులో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వ్యవసాయ అధికారులపై విచారణ చేపట్టి తక్షణమే చర్యలు తీసుకోవాలి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాయదుర్గం నియోజవర్గం ప్రధాన కార్యదర్శి తిప్పేస్వామి మాట్లాడుతూ కణేకల్లు, మండలం వ్యాప్తంగా, రబీలో సాగు చేసిన వరి పంటలో ఈ క్రాప్ నమోదు అయింటే పంటలు కొంటామని అధికారులు తెలియజేయడంతో అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రాప్ నమోదులో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వ్యవసాయ అధికారి సిబ్బందిపై వ్యవసాయ ఉన్నతాధికారులు విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలి.మండల వ్యాప్తంగా వ్యవసాయ బోర్లు కనేకల్ చెరువు కింద రబీ సీజన్లో విస్తారంగా వరి సాగైంది 43ఉడేగోళం బెనేకల్ బ్రహ్మసముద్రం యర్రగుంట గలిగెర, కొత్తపల్లి తదితర గ్రామాల్లో 8 వేల ఎకరాలకు పైగా వరి సాగైనట్లు అంచనా.మండల వ్యాప్తంగా కేవలం 3,186 ఏకరాలు సాగైనట్లు ఈ-పంటలో నమోదైనట్లు మండల వ్యవసాయ అధికారి చెబుతున్నారు. కనేకల్ చెరువు ఆయకట్టు 2500 ఏకరాలతో పాటు పరిసర ప్రాంతం కలుపుకొని 3500 ఏకరాల్లో వరి సాగైతే, కేవలం 600 ఎకరాలు మాత్రమే ఈ-పంటలో నమోదైంది.అన్నీ అధికారులు తెలియజేయడంతో వరి ధన్యాని అతి తక్కువ ధరకి అమ్ముకోలేక అమ్మిన పెట్టుబడులు కూడా రైతులకు అందని పరిస్థితి ఉందని వాపోయారు. రైతులు కౌలు రైతులు తీవ్ర మనోవేదనకు గురి అవుతున్నారు. సిబ్బంది క్షేత్రస్థాయిలో పరిశీలించి ఫోన్ ఓటీపీ ద్వారా ఈ క్రాప్ పంట నమోదు చేసి ఉంటే రైతులకు ఉపయోగకరంగా ఉండేది కానీ వీరు పంట నమోదు వివరాలు సేకరించడంలో విఫలం చెందారు దీనివల్ల వరి రైతులు కౌలు రైతులు సమస్యలు ఎదుర్కోవాల్సిన పరిస్థితి నెలకొంది . ఖరీఫ్ రబీ సీజన్లలో ఏటా జరిగే ప్రక్రియ ఇది. ప్రస్తుతం ఈ క్రాప్ నమోదు విషయంలో నిర్లక్ష్యం ప్రదర్శించడంతో దీనివల్ల 2900 ఎకరాల్లో వరి సాగు చేసిన రైతులపై తీవ్ర



ప్రభావం చూపుతోంది. ప్రస్తుతం బహిరంగ విపణిలో ధాన్యం క్వింటాలు 1800రూపాయిల 1900రూపాయిల లోపు పలుకుతున్నాయి. కొనేవారు లేకపోవడంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన మద్దతు ధర 2,320 రూపాయిలతో కొనుగోలు చేసే కేంద్రమే దిక్కయింది. వరి రైతులను కౌలు రైతులను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఈ క్రాప్ నమోదుతో సంబంధం లేకుండా ప్రతి రైతు వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తే పద్ధతిని ప్రవేశపెట్టాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం గా డిమాండ్ చేస్తున్నాం తక్షణమే ఆ రైతులకు న్యాయం చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేయాలని ప్రభుత్వానికి హెచ్చరిక చేస్తున్నాము రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.

## కేటియస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో"
# అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభం

**రాయదుర్గం ఏప్రిల్ 30 సూర్య న్యూస్** స్థానిక కేటీయస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2025 –26 వ విద్యాసంవత్సరానికి గాను ప్రథమ సంవత్సరం డిగ్రీలో చేర్చుకోవడానికి



అవసరమైన సన్నాహాలు ప్రారంభమైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా"ఆర్. రఘురామూర్తి తెలియజేశారు. ఇంటర్మీడియట్ పాసైన విద్యార్థిని, విద్యార్థులు కేటీయస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించి కళాశాల అప్లికేషన్ పొంది దానికి అవసరమైన సంబంధిత జిరాక్స్ ధ్రువపత్రాలను అందజేయవలసినదిగా తెలియజేయడమైనది. ఆన్లైన్ అడ్మిషన్ ప్రక్రియ ప్రారంభం కాగానే ప్రవేశాలకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామన్నారు. కళాశాలలో బిఎ కోర్స్ నందు ఎకనామిక్స్,పొలిటికల్ సైన్స్,స్పెషల్ తెలుగు, బీకాం నందు కంప్యూటర్ అప్లికేషన్స్, బీకాం జనరల్, బిఎస్సి నందు మ్యాథమెటిక్స్,ఫిజిక్స్, మైక్రో బయాలజీ, బాటని మొదలైన మేజర్ సబ్జెక్టులు కలవని డిగ్రీ కోర్సులు చదవడానికి అవసరమైన అన్ని హంగులు కార్పొరేట్ కళాశాల స్థాయిలో ఉన్నవని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు. కళాశాలలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5:00 దాకా కార్యాలయ సిబ్బంది అందుబాటులో ఉంటుందని మీరు వారిని సంప్రదించి వివరాలు తెలుసుకొని అప్లికేషన్ అందజేయవలసిందిగా ప్రిన్సిపల్ డా" ఆర్. రఘురామమూర్తి తెలిపారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన చింతల శ్రీను



**సీతారామపురం ఏప్రిల్ 30 సూర్య న్యూస్** ఎండ తీవ్రతలు అధికమవుతున్న దృష్ట్యా మండల టిడిపి కోఆర్డినేటర్ చింతల శ్రీనివాసులు సీతారామపురం బస్టాండ్ కూడలి వద్ద చలివేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం స్థానిక ప్రజలకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చింతల శ్రీను మాట్లాడుతూ ఎండలు ఎక్కువమవుతున్న సందర్భంగా ప్రజల దాహార్తిని దృష్టిలో పెట్టుకుని చలివేంద్రం ఏర్పాటు చేయడం సంతోషకరమని, మండలంలోని చుట్టుపక్కల గ్రామాల నుండి నిత్యం వందలాదిమంది ప్రయాణాలు చేస్తుంటారని అటువంటి వారికి చలివేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు గాజులపల్లి చంద్రారెడ్డి, మత్తూరు సుమన్, పిడతల తిరుపతయ్య, కిరణ్, మైనార్టీ నాయకుడు బాబు తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న న్యాయమూర్తులకు సత్కారం

**జగ్గయ్యపేట ఏప్రిల్30 సూర్య న్యూస్ :** పట్టణంలోని సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు ప్రాంగణంలో మంగళవారం రాత్రి జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రిన్సిపల్



జూనియర్ సివిల్ జడ్జి కొప్పుల శ్రావణి, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి మైలాబత్తుల శోభారాణిలు జగ్గయ్యపేట నుండి బదిలీ అయిన సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నేపాగ సుందర్ రావు అధ్యక్షతన అభినందన సభ నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ జూనిర్ సివిల్ జడ్జి శ్రావణి మాట్లాడుతూ తనకు జగ్గయ్యపేట తల్లి లాంటిదని సీనియర్ న్యాయవాదుల నుండి తాను ఎంతో నేర్చుకున్నానని అన్నారు. న్యాయవాదుల యొక్క సహకారంతో తాను బెంచ్ ని నడిపించానని సహకరించిన ప్రతి ఒక్క న్యాయవాదికి కృతజ్ఞతలు తెలిపారు. అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ శోభారాణి మాట్లాడుతూ జగ్గయ్యపేటలో పనిచేయటం తనకెంతో అనుభవాన్ని నేర్పింది అన్నారు.న్యాయవాదులు, జడ్జీలు నిరంతరం విద్యార్థులేనని, వారు చట్టాలను ఎప్పటికప్పుడు అధ్యయనం చేయాలని, న్యాయవాది, మెజిస్ట్రేట్ సమన్వయంతో కలిసి పనిచేసినప్పుడే కోర్టు సజావుగా నడుస్తుందన్నారు. జూనియర్ న్యాయవాదులు క్రమంగా కోర్టుకు వచ్చి సీనియర్ల యొక్క అనుభవాలను వారు వాదించే తీరును గమనించాలని అప్పుడే జూనియర్లు రేపటి సీనియర్లు అవుతారని తెలిపారు. అనంతరం న్యాయవాదులు ఇరువురు జడ్జీలను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమములో న్యాయవాదులు ఈ వి జగన్నాధరావు, కాసరగడ్డ నాగేశ్వరావు, సామినేని వెంకటేశ్వరరావు, పసుపులేటి సత్య శ్రీనివాసరావు, రాయపూడి శ్రీనివాసరావు, వి మధు, కరణం నరసింహరావు, గోనెల వెంకటేశ్వర్లు, దామాల సంతోష్, అన్నేపాగ కాంతారావు, ఏజిపి టి ఎల్ నరసింహారావు, ధనుంజయుడు, కే లక్ష్మీనారాయణ జోన్నెబోయిన శ్రీనివాసరావు, కరణం నర్సిరెడ్డి, ఎం ఆంజనేయులు, బూడిద నరసింహారావు, దాసరి నాగేశ్వరరావు బెజవాడ బిక్షమయ్య, పి నాగరాజు, ప్రసాద్, తిరుపతిరావు, వెంకటరావు, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అక్షయ తృతీయ సందర్భంగా మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ

**గుంతకల్లు/గుత్తి ఏప్రిల్ 30 సూర్య న్యూస్ :** పట్టణంలో అక్షయ తృతీయ సందర్భంగా వాసవి మిత్ర బృందం మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా



హాజరయిన గుత్తి కోట సరక్షణ సమితి ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి ,వాసవి హరిప్రసాద్ మాట్లాడుతూ వేసవి లో మజ్జిగ ప్యాకెట్లు పంచడం అభినందనీయం ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం గొప్ప విషయం అని అన్నారు.ఇలాంటి కార్యక్రమంలో మాకు అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియచేశారు.గుత్తి పట్టణంలోని గాంధీ చౌక్ ,శ్రీక్రిష్ణ దేవరాయ కూడళ్లలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి మిత్ర బృందం, విక్రమ్, కృష్ణమూర్తి, అశోక్ ,రాజు తదితరులు పాల్గొన్నారు.

## హంద్రీనీవాకు గుండ్లకొండ దగ్గర స్లూయిజ్ ఏర్పాటు చేసి...
# కోటకొండ వరకు సాగునీరు ఇవ్వాలి

**ఏపీ రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ**

**దేవనకొండ ఏప్రిల్ 30సూర్య న్యూస్ :** మండల పరిధిలో ని హంద్రీనీవాకు గుండ్లకొండ దగ్గర స్లూయిజ్ ఏర్పాటు చేసి మిగతా గ్రామాలకు సాగునీరు ఇచ్చి రైతులను ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోటకొండ సూరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మండల పరిధిలో ని బండపల్లి గ్రామంలో రైతులతో సంతకాల సేకరణ చేపియ్యడం జరిగినది.ఈ సందర్భంగా కోటకొండ సూరి మాట్లాడుతూ ఈ ప్రాంతం కరువుకు నిలయమైనది పాలకుల నిర్లక్ష్యం వల్ల ఈ ప్రాంతానికి నిత్యం అన్యాయం జరుగుతుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు ఈ ప్రాంతానికి సాగునీరు అందించాలి అని ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో పాదయాత్ర అనంతరం తాసిల్దార్ కార్యాలయం ఆందోళనలు చేయడం జరిగిందని ఆయన తెలిపారు హంద్రీనీవా కు గుండ్లకొండ దగ్గర స్లూయిజ్ ఏర్పాటు చేసి గుండ్లకొండ గుడిమరల్ల బంటుపల్లి చెల్లెలిచిలిమల బేతపల్లి బండపల్లి కోటకొండ పొలాలకు సాగునీరు అందించాలి అదేవిధంగా గుండ్లకొండ



భానుకుంట చెరువు గుడిమరాళ్ల నిమ్మల బండ చెరువు తుమ్మలచెరువు బంటుపల్లి అనుకుంట చెరువు చెల్లెల చెలిమెల చెరువు బండపల్లి చెరువు కోటకొండ చిన్నోని చెరువు మాచాపురం పెద్ద చెరువు హంద్రీనీవా ద్వారా నింపాలి దీనికి అవసరమైన నిధులు ఇచ్చి పూర్తి చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు సాగునీరు ఈ ప్రాంతానికి రావాలంటే రాజకీయాలకు అతీతంగా రైతులందరినీ ఐక్యం చేసి పోరాడాల్సిన అవసరం ఉన్నది అని తెలిపారు సంతకాల సేకరణ ఉద్యమం ప్రారంభం మాత్రమే అని ఆయన తెలిపారు రాబోయే కాలంలో సాగునీరు సాధించుకోవడం కోసం పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని పోరాట కార్యక్రమానికి ప్రజలందరూ రైతులు కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు గతంలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఇప్పుడు కూటమి ప్రభుత్వం రైతులను దగా చేస్తున్నదని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కండేయులు కౌలుట్లయ్య, అస్లాం, భాష, శ్రీరాములు, ఆంజనేయులు మరియు రైతులు పాల్గొన్నారు.

## సింహాచలంలో జరిగిన ఘటనపై దేవదాయ శాఖ మంత్రి

# ఆనం రామనారాయణ రెడ్డి స్పందన

**విశాఖపట్నం/సింహాచలం ఏప్రిల్ 30సూర్య న్యూస్** ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు రెవెన్యూ శాఖ మంత్రులు అనగాని సత్య ప్రసాద్, రాష్ట్ర హెూం మంత్రి అనిత గారిని



రాష్ట్ర ప్రభుత్వం తరఫున హుటాహుటిన ఘటన జరిగిన స్థలానికి పంపడం జరిగింది. ఇది ఒక దురదృష్టకరమైన సం ఘటన ఉదయం రెండు గంటలకు దర్శనాలు ప్రారంభమయ్యాయి. అదే సమయంలో భారీ ఈదురు గాలులతో భారీ వర్షం కురవడం జరిగింది కొండలపై నుంచి భారీగా వర్షం నీరు చేరడంతో ప్రహరీ గోడ కింద ఉన్నటువంటి మట్టి అంతా కరిగి కొత్తగా కట్టినటువంటి ప్రహరీ గోడ కూలడం జరిగింది అనేక ఆలయాలకు కేంద్ర ప్రభుత్వం పర్యాటక రంగం నుంచి ప్రసాదం స్కీం కింద ఆలయాల అభివృద్ధి నిర్మాణం జరుగుతుంది ఒకవైపు శ్రీశైలం, మరోవైపు కనకదుర్గమ్మ ఆలయం కొన్ని అభివృద్ధి పనులు ప్రసాదం స్కీం కింద పూర్తయ్యాయి సింహాచలంలో కూడా కొంతమేర ఆలయ అభివృద్ధి పనులు ప్రసాదం స్కీం కింద ప్రారంభమయ్యాయి అటు పర్యాటక రంగం, ఇటు దేవాదాయ శాఖ పరివేక్షణలో ఈ నిర్మాణ పనులు జరుగుతాయి. సింహాచలంలో జరిగే చందనోత్సవం ప్రభుత్వ పండుగ గుర్తించడం జరిగింది. దేవాదాయ శాఖ మంత్రిగా నేను, రెవిన్యూ శాఖ మంత్రి, హెూం మంత్రి, ధర్మకర్తగా అశోక్ గజపతిరాజు దాదాపు రెండు నెలల నుంచి ఏర్పాట్లను పరివేక్షిస్తున్నాం అనుకోని ఈ విధంగా జరిగినటువంటి ఈ ఘటన, ప్రకృతి వైపరీత్యం తో దాదాపు 8 మంది ప్రాణాలు కోల్పోవడం జరిగింది..ఘటనపై పూర్తి విచారణ చేయాలని అధికారులను ఆదేశించాము ఘటన జరిగిన తదనంతరం సహాయక చర్యలు ముమ్మరం చేసి దూరప్రాంతాల నుంచి వచ్చినటువంటి భక్తులకు స్వామి వారి దర్శనం సజావుగా సాగేందుకు అధికారులు సన్నద్ధమయ్యారు ప్రస్తుతానికి దర్శనాలన్నీ ఎటువంటి ఆటంకం లేకుండా సజావుగా సాగుతున్నాయి భక్తుల నుంచి కూడా ఏర్పాట్లపై మంచి స్పందన వస్తుంది. అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు అన్ని సజావుగా సాగాయని భక్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఒక్క దురదృష్ట ఘటన మినహా అంతా సజావుగా సాగుతుంది అనుకోని భారీ వర్షాలతో ఈ పరిస్థితి నెలకొంది ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర విచారం వ్యక్తం చేసింది. వేకువ జాము నుంచే హెూం మంత్రి రెవిన్యూ శాఖ మంత్రి దగ్గరుండి ఏర్పాట్లు పరివేక్షిస్తున్నారు ఘటనలో మొత్తం ఎనిమిది మంది చనిపోయారు ఇప్పటివరకు ముగ్గురిని గుర్తించడం జరిగింది మిగతా వారిని గుర్తించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు ఈరోజు ఉదయాన్నే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు టెలికాన్ఫరెన్స్ నిర్వహించి మంత్రులకు, అధికారులకు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది ఆలయ ఆగమ నిబంధనలు ప్రకారం ఈ రాత్రి 12 గంటల వరకు స్వామి వారి నిజరూప దర్శనం అందుబాటులో ఉంటుందిజరిగిన ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు ప్రకృతి వైపరిత్యంతో జరిగిన ఈ అనుకోని ఘటనతో రాష్ట్ర ప్రభుత్వము రాష్ట్ర మంత్రులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నాం చనిపోయిన వారి కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. క్షతగాత్రులు అయిన వారికి మెరుగైన వైద్య సహాయం అందించాలని అధికారులు ఆదేశించడం జరిగింది ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు చనిపోయిన ఒక్కొక్కరికి 25 లక్షలు చొప్పున ఎక్స్గ్రేషియా ఇవ్వాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది గాయాలు పాలైన వారికి మూడు లక్షల రూపాయలు తో పాటు వైద్య ఖర్చులను ప్రభుత్వం భరిస్తుంది..ఈ ఘటనపై సమగ్ర విచారణకు ఆదేశించాము. ముగ్గురు సభ్యులతో కమిటీని ఏర్పాటు చేసి ...మూడు నాలుగు రోజుల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశాలు జారీ. నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటాము కమిటీ సభ్యుల పేర్లు ముఖ్యమంత్రి కార్యాలయం వెల్లడిస్తుంది,దాదాపు 3 లక్షల మంది భక్తులు స్వామివారిని సందర్శించే అవకాశం ఉన్నట్లు సమాచారం. దానికి తగిన విధంగా అన్ని ఏర్పాట్లు చేసాము.

## పుట్టినరోజు సందర్భంగా అభాగ్యులకు

# అన్నదాన కార్యక్రమం

**ధర్మవరం ఏప్రిల్ 30 సూర్య న్యూస్** పట్టణం కి చెందిన రజిని ట్రస్టు-రక్త బంధం ట్రస్టు ఆధ్వర్యంలో రామ గిరి కి చెందిన స్వాతిక్ పుట్టినరోజు సందర్భంగా ధర్మవరం రైల్వే





స్టేషన్ చుట్టుపక్కల నిరాశ యాత్రీకులకు అన్నదానము చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాతయ్య, మాట్లాడుతూ రోజున మా మిత్రులు రామగిరి చెందిన రామాంజనేయులు కుమారుడు స్వాతిక్ పుట్టినరోజు సందర్భంగా అభాగ్యులకు అన్నదానంచేయడం గొప్పదానం ఇలాంటి కార్యక్రమాలు చేయడం చాలా సంతోషంగా ఉంది. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు కన్నా వెంకటేష్,మాట్లాడుతూ మన ఇంట్లో జరిగే ఫంక్షన్లకు కానీ వర్ధంతి కానీ మనకు ఉన్నదాంట్లో కొంతైనా పేదవారికి పంచడం చాలా సంతోషకరమని తెలియజేశారు ట్రస్ట్ సభ్యులు మహమ్మద్ రఫీ, మాట్లాడుతూ అన్నదానము రక్తదానం చేయాలనుకున్నవాళ్లు 9391553146, 9731135903 ఫోన్ నెంబర్ సంప్రదించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు, తాతయ్య, కన్నా వెంకటేష్, మహమ్మద్ రఫీ,తదితరులు పాల్గొన్నారు.

## మెప్మా ఆధ్వర్యంలోనీ జాబ్ మేళాకు

# విశేష స్పందన

**పులివెందుల ఏప్రిల్ 30సూర్య న్యూస్ :** పట్టణంలోని మెప్మా కార్యాలయం వద్ద బుధవారం ఏర్పాటు చేసిన జాబ్ మేళాకు మహిళల నుంచి విశేష స్పందన లభించింది



పులివెందుల లోని ఆదిత్య బిర్లా కంపెనీ వారు ఈ జాబ్ మేళాను నిర్వహించారు. ఈ సందర్భంగా మెప్మా అధికా రులు మాట్లాడుతూ ఈ జాబ్ మేళా ప్రత్యేకించి మహిళల కోసమే ఏర్పాటు చేశారని దీనిని అర్హులైన మహిళలం దరూ సద్వి నియోగపరచు కోవాలన్నారు. ఆదిత్య బిర్లా కంపెనీ ఆధ్వర్యంలో టైలరింగ్ కు సంబంధించిన జాబ్ మేళాను ఏర్పాటు చేశారన్నారు. ఈ జాబ్ మేళాలో నిరక్షరాశులతో పాటు ఐదవ తరగతి నుంచి డిగ్రీ చదివిన మహిళలు కూడా పాల్గొని వారి వారి అర్హతలను బట్టి ఉపాధిని పొందవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో 185 మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా 150 మంది సెలెక్ట్ అయ్యారు. ఈ కార్యక్రమంలో అధికారులు మెప్మా అధికారి సియం యం.హరి ప్రసాద్, రామాంజనేయులు, నాగలక్ష్మి ఆదిత్య బిర్లా కంపెనీ ప్రతినిధులు జయకుమార్ ప్రభాకర్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా శ్రీ బసవేశ్వర వారి బోధనలు స్ఫూర్తిగా తీసుకోండి

## జిల్లాలో ఘనంగా మహాత్మా శ్రీ బసవేశ్వర జయంతి వేడుకలు...జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల ఏప్రిల్ 30 సూర్య న్యూస్ :** మహాత్మ శ్రీ బసవేశ్వర వారి బోధనలను స్ఫూర్తిగా తీసుకుని సమాజ శ్రేయస్సు కోసం కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో మహాత్మా శ్రీ బసవేశ్వర 892వ జయంతి సందర్భంగా జిల్లా యువజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి, డిఆర్ఓ రాము నాయక్, జిల్లా పర్యాటక అధికారి సత్యనారాయణమూర్తి, వీరశైవ సంఘం నాయకులు తదితరులు పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ మహాత్మ శ్రీ బసవేశ్వర బోధనల ద్వారా స్ఫూర్తి పొంది సమాజ శ్రేయస్సుకు పాటుపడాలన్నారు. మహాత్మ శ్రీ బసవేశ్వర వారు 12వ శతాబ్దానికి చెందిన వారని ప్రపంచం, దేశమంతా వారి భావనలు, ఆలోచనల గురించి తెలియజేయాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జయంతోత్సవాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. జిల్లా విభజన తర్వాత మొట్టమొదటి సారి ఘనంగా మహాత్మ శ్రీ బసవేశ్వర 892వ






జయంతి వేడుకలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. మహాత్మ శ్రీ బసవేశ్వర వారు శివతత్వాన్ని బోధించడంతో పాటు శివునికి రూపం లేదు, దేవుడు మనలోనే ఉన్నాడన్న విషయాన్ని బోధిస్తూ కుల, మత వివక్షత కోసం పాటుపడ్డారని కొనియాడారు. 12వ శతాబ్దంలో వర్ణాంతర వివాహాలు కూడా చేయడంతో పాటు స్త్రీ, పురుష బేధ నిర్మూలన కోసం కృషి చేయడం జరిగిందన్నారు. అన్ని కులాల వారు ఒకే చోట కూర్చుని భోజనం చేసే సాంప్రదాయాన్ని వీరి సమయంలో ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. అప్పటినుంచే కుల వివక్షతను కూకటి వేళ్ళతో తొలగించడానికి కృషి చేసినట్లు కలెక్టర్ తెలిపారు. దేశమంతా లింగాయత ధర్మ వ్యాప్తి కోసం కృషి చేశారన్నారు. వీరు సుమారుగా 64 లక్షలకు పైగా ప్రవచనాలు వ్రాయడం ద్వారా విశ్వగురువుగా ఖ్యాతి పొందడం జరిగిందన్నారు. మహాత్మ శ్రీ బసవేశ్వర వారి ప్రవచనాల ద్వారా ఉన్నతమైన మార్గంలో ప్రతి ఒక్కరూ పయనించాలన్నారు. అంతకుముందు మహాత్మ శ్రీ బసవేశ్వర గుడిపూజారి సాంబయ్య, నేషనల్ కళాశాల లెక్చరర్ మల్లిఖార్జున బసవేశ్వర ప్రాముఖ్యత గురించి వివరించారు. అనంతరం వీరశైవ సంఘం నాయకులు జిల్లా కలెక్టర్ కు శాలువ, మోమెంటోతో సత్కరించారు.

## ఎమ్మెల్యే కాకర్లను కలిసిన...

# మండల టిడిపి నాయకులు




**సీతారామపురం ఏప్రిల్ 30 సూర్య న్యూస్** ఉదయగిరి నియోజకవర్గ శాసనసభ్యుడు కాకర్ల సురేష్ ను బుధవారం వరికుంట పాడు మండలంలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో మండల టిడిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. అనంతరం సీతారామపురం మండలంలో రాజకీయ పరిస్థితుల గురించి చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కోఆర్డినేటర్ చింతల శ్రీను, మాజీ కన్వీనర్ లు ముత్తం శెట్టి చెన్నకేశవులు, వెంగల శెట్టి వెంకటేశ్వర్లు, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు నేలటూరి జాషువా, మండల టిడిపి సీనియర్ నాయకులు గాజులపల్లి చంద్ర రెడ్డి, సర్పంచ్ ముత్తూరు వెంకటసుబ్బయ్య, పసుపులేటి వికాస్ బాబు, ముత్తూరు సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ సభను విజయవంతం చేయాలి

ఎమ్మెల్యే సుజనా చౌదరి

**విజయవాడ ఏప్రిల్ 30 సూర్య న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి పునర్నిర్మాణం కోసం శంకుస్థాపన చేయడానికి వస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ సభను విజయవంతం



చేయాలని విజయవాడ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజనా చౌదరి) ఎన్డీఏ కూటమి నేతలకు పిలుపునిచ్చారు. బుధవారం తాడిగడప లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎన్డీఏ కూటమి నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎన్టీఆర్ జిల్లా జనసేన అధ్యక్షులు సామినేని ఉదయభాను, ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్, టీడీపీ అధికార ప్రతినిధి నాగుల్ మీరా, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు ఎమ్ ఎస్ బేగ్, బొమ్మసాని సుబ్బారావు, కోగంటి రామారావు కూటమి నేతలు పాల్గొన్నారు ఎమ్మెల్యే సుజనా చౌదరి మాట్లాడుతూ ప్రధాని మోదీ అమరావతి పర్యటన విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో ఏపీ ప్రభుత్వం ఇప్పటికే విస్తృత ఏర్పాట్లు చేసిందన్నారు. నవ్యాంధ్ర కలల రాజధాని అమరావతి కోసం అంతా సిద్ధమైందని టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి నేతలందరూ ఐక్యంగా ప్రధాని మోడీ బహిరంగ సభను విజయవంతం చేయాలని సుజనా చౌదరి పిలుపునిచ్చారు.

## జిల్లాలో పీఎం సూర్య ఘర్ పథకం అమలులో

# పురోగతి తీసుకొని రావాలి

**మోడల్ సోలార్ విలేజ్ గా గుర్తించిన 7 గ్రామాల్లో సోలార్ రూఫ్ టాప్ ఇన్స్టలేషన్‌లో పురోగతి తీసుకొని రావాలి**

**స్వయం సహాయక సంఘాల మహిళలకు పీఎం సూర్య ఘర్ పథకం పై అవగాహన కల్పించి సోలార్ రూఫ్ టాప్ ఇన్స్టాల్ చేసే విధంగా చర్యలు చేపట్టాలి**

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు ఏప్రిల్ 30సూర్య న్యూస్ :** జిల్లాలో పీఎం సూర్య ఘర్ పథకం అమలులో పురోగతి తీసుకొని రావాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ ని ఆదేశించారు..బుధవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో పీఎం సూర్యఘర్, పీఎం కుసుమ్ పథకం అమలు పురోగతిపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పీఎం సూర్య ఘర్ పథకం కింద ఇప్పటివరకు 87 వేల 477 మంది రిజిస్టర్ అయ్యారని, ఎస్సీ, ఎస్టీ కింద 81 వేల 390 మంది ఇతరులు 6 వేల 87 మంది రిజిస్టర్ అయ్యారన్నారు.. ఏపీఈఆర్సి నుండి ఎస్సీ, ఎస్టీ లకు సంబంధించిన అప్రూవల్ వచ్చిన వెంటనే ప్రాజెక్టులు ప్రారంభించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్





ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ ని ఆదేశించారు... ఇతరులకు సంబంధించి కేవలం 442 మాత్రమే చేశారని వాటిలో కూడా పురోగతి తీసుకొని రావాలన్నారు.మోడల్ సోలార్ గ్రామాల కింద నియోజకవర్గానికి ఒక గ్రామాన్ని ఎంపిక చేయడం జరిగిందన్నారు... అందులో భాగంగా 6 గ్రామ పంచాయతీలను, సిఎం హామీ కింద పుచ్చకాయలమాడ గ్రామ పంచాయతీని ఎంపిక చేయడం జరిగిందన్నారు.. సంబంధిత మోడల్ సోలార్ గ్రామాలలో రిజిస్ట్రేషన్ లు మాత్రమే చేస్తున్నారని, వాటిని తదుపరి దశకి తీసుకొని వెళ్లడంలో మాత్రం పురోగతి లేదన్నారు.మోడల్ సోలార్ గ్రామాలలో 100 ఇళ్లకు అయినా సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేయాలన్నారు.. సచివాలయ సిబ్బంది, ఏఈ లు ఇంటి ఇంటికి వెళ్లి ఈ విషయం పై అవగాహన కల్పించి సోలార్ రూఫ్ టాప్ నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. స్వయం సహాయక సంఘాల మహిళలతో మాట్లాడి ఈ అంశం పై వారికి అవగాహన కల్పించాలన్నారు.. వారికి రుణాలు ఇప్పించి ఇన్స్టాల్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు..లక్ష 40 వేల రూపాయల విలువ చేసే 2 కిలో వాట్స్ సోలార్ ప్యానెల్ కొని ఇన్స్టాల్ చేసుకుంటే, 60 వేలు సబ్సిడీ వస్తుందన్నారు.. . 20 ఏళ్ల వరకు ఉచితంగా విద్యుత్ వినియోగించుకోవచ్చు అనే వివరాలకు వారికి తెలియచేసి వారు సోలార్ ప్యానెల్ ఇన్స్టాల్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిఆర్డిఏ పిడి ని ఆదేశించారు..ఈ అంశంపై కరపత్రాలు ముద్రించి, గ్రామాల్లో ఉండే ఇళ్లలో పంపిణీ చేసి వారికి అవగాహన కల్పించాలన్నారు.. అదే విధంగా ఒక డ్రైవ్ మోడ్ లో ప్రభుత్వ ఉద్యోగస్తుల ఇళ్లలో కూడా సోలార్ ప్యానెల్ లు నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.పిఎం కుసుమ్ కి సంబంధించి మే 8వ తేదీన టెండర్ పనులు పూర్తి అవ్వగానే వాటిని ఏ విధంగా ఇన్స్టాల్ చేయాలనే యాక్షన్ ప్లాన్ రూపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ ఉమాపతి, ఏపీఎస్పీడీసీఎల్ ఈఈ ఓబులేసు, డిఆర్డిఏ పిడి రమణారెడ్డి, మెప్మా పీడీ నాగశివ లీల, తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ చేసిన జిల్లా పంచాయతీ అధికారికి...

# వీడ్కోలు పలికిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల ఏప్రిల్ 30సూర్య న్యూస్ :** జిల్లా పంచాయతీ అధికారి షేక్ జమీఉల్లా పంచాయతీరాజ్ వ్యవస్థలో సుదీర్ఘకాలం




క్రమశిక్షణతో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. బుధవారం నంద్యాల పట్టణం ఎన్జీవోస్ కాలనీలోని నేషనల్ పీజీ కళాశాలలోని సమావేశపు హాలులో ఏర్పాటుచేసిన జిల్లా పంచాయతీ అధికారి షేక్ జమీఉల్లా పదవీ విరమణ వీడ్కోలు సభ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రభుత్వ సంస్థల్లో కొలువుతీరిన ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ అనివార్యమని...




పంచాయతీరాజ్ వ్యవస్థలో సుదీర్ఘకాలం క్రమశిక్షణతో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి జిల్లా పంచాయతీ అధికారి షేక్ జమీబుల్లా పదవీ విరమణ పొందడం అభినందనీయమన్నారు. నంద్యాల జిల్లాలో జిల్లా పంచాయతీ అధికారిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి విస్తృత సేవలు అందించారన్నారు. ప్రధానంగా శ్రీశైలం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు, ఉగాది ఉత్సవాలు, గత నాలుగు నెలల నుండి జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల్లో పాల్గొని పారిశుధ్య చర్యలు ముమ్మరం చేసి



ముందుండి నడిపించారని కలెక్టర్ తెలిపారు. జిల్లా పరిషత్ సిఈఓ నాసరరెడ్డి, డిప్యూటీ సీఈవో సుబ్బారెడ్డి, డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీధర్ రెడ్డి, డిఎల్డిఓ శివారెడ్డి తదితరులు జిల్లా పంచాయతీ అధికారి జమీ ఉల్లా చేసిన సేవలను కొనియాడారు. అనంతరం పదవీ విరమణ పొందిన జిల్లా పంచాయతీ అధికారికి జిల్లా కలెక్టర్, తదితర అధికారులు పూలమాలలు వేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు.

సూర్య



## వాహనాలను తనిఖీ నిర్వహించిన ఎస్సై మహేష్

**రైల్వే కోడూరు ఏప్రిల్ 30 సూర్య న్యూస్:** ఓబులవారిపల్లి మండలం కొత్తపల్లి బొమ్మ వరం క్రాస్ రోడ్ నందు ఎస్సై మహేష్ పోలీస్ సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ



నిర్వహించారు హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపే వారికి ద్విచక్ర వాహనంపై త్రిబుల్ గా ప్రయాణించే వారికి జరిమానా విధించడం జరిగింది రాయి ఎగుమతి నిర్వహిస్తున్న చెన్నైకి చెందిన వర్షిని ఎంప్రద తదితర కంపెనీల వాహనాలను తనకి నిర్వహించడం జరిగింది డ్రైవర్ల నుండి లైసెన్సులు మద్యం పరీక్షలు నిర్వహించారు నిబంధనలు అతిక్రమించి డోర్లు లేకుండా రవాణా చేస్తున్నటువంటి పలు టిప్పర్లు లారీలను నిలిపివేసి హెచ్చరికలు జారీ చేసి ఫైన్ వేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్స్ కార్తీక్ మల్లీ యశ్వంత్ పాల్గొన్నారు.

### పేద చిన్నారులకు ఉచిత వేసవిబడి

## ఓ సరస్వతి నిలయం

**హిందూపురం ఏప్రిల్ 30సూర్య న్యూస్:** హిందూపురం పట్టణం త్యాగరాజ నగర్ లోగల మార్గదర్శి విద్యానికేతన్ పాఠశాల అవరణంలో దాతలు అరుణ – సి.వి. నాగరాజు




సౌజన్యంతో నెల రోజుల పాటు నిర్వహించు ఉచిత వేసవిబడులకు ప్రచార పుస్తకాలు సువర్ణ భారతి కళాశాల చైర్మన్ నీలకంఠ రెడ్డి, ఏఓ అనిల్ కుమార్ ముంద్రించి అందజేశారు. బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యుల చేతుల మీదుగా ప్రచార పుస్తకాలావిష్కరణ గావించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ కమిటీ అధ్యక్షులు రామాంజనేయులు మాట్లాడుతూ ఉచిత వేసవి బడులు చిన్నారులకు సరస్వతి నిలయాలుగా మారుతున్నాయని పేర్కొన్నారు. వేసవి సెలవులు వృధా కాకుండా ,సెల్ఫోన్లకు విద్యార్థులు బానిసలు కాకుండా నెల రోజులు పాటు ఆటపాటలతో వివిధ అంశాలపై తర్ఫీదు ఇచ్చే కార్యక్రమం నెలకొల్పడం ఈ ప్రాంతవాసులకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. తోటి పాత్రికేయుడు కె. మాళప్ప ఇటువంటి సమాజ సేవా కార్యక్రమాలు చేయడం మా వంతుగా తోడ్పాటు అందిస్తూ అభినందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ మరియు ఎలెక్ట్రానిక్ మీడియా మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

### చౌండూరు వాండ్లపల్లి లో ఘనంగా ఆంజనేయ స్వామి

## విగ్రహా, ధ్వజస్తంభ ప్రతిష్ట

**గోరంట్ల ఏప్రిల్ 30 సూర్య న్యూస్** మండలపరిధిలో ని చౌండూరు వాండ్లపల్లి గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహం మరియు ధ్వజస్తంభం ప్రతిష్ట కార్యక్రమం అలయకమిటి



సభ్యుల ఆధ్వర్యంలో గ్రామస్తులు, దాతలుసహాయ, సహకారాలతో గ్రామంలో గతంలో వున్న పురాతన ఆంజనేయ స్వామి దేవాలయాన్ని తొలగించి అదే స్థానంలో లక్షలాది రూపాయలు వెచ్చించి నూతన ఆలయ నిర్మాణం మొత్తం రాతి తోనే ఎంతో సుందరంగా నిర్మించారు. గుడి ముందు భాగాన 42 అడుగుల ధ్వజస్తంభం ఏర్పాటు చేశారు. గత 26వ తేదీ శనివారం నుండి ఐదు రోజులపాటు పంచాంగ పురోహితులు భాస్కర్ క్షేమేంద్ర శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఐదవరోజు బుధవారం శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం మరియు ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమం జైశ్రీరామ్ నినాదాలతో పెద్ద ఎత్తున భక్తుల సమక్షంలో ప్రతిష్టాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హిందూపురం పార్లమెంట్ ఎంపీ బి.కె పార్థసారథి మండల తెలుగుదేశం నాయకులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ టిడిపి నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. తదనంతరం ఎంపీ పార్థసారథికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. బికే పార్థసారథి 2014, మరియు 19 మధ్యలో తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్ట్ మెంబర్, గా ఉన్న సమయంలో దేవస్థానానికి 8,లక్షల రూపాయలు టీటీడీ నిధుల నుంచి విడుదల చేయించినందుకు ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఎంపీ బి కె పార్థసారథి కి పూలమాలలతో సత్కరించి శాలువులతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామంలో గతంలో వున్న పురాతన ఆంజనేయ స్వామి దేవాలయాన్ని తొలగించి అదే స్థానంలో లక్షలాది రూపాయలు వెచ్చించి గుడి నిర్మాణాన్ని పూర్తిచేసి, స్వామివారిని ధ్వజస్తంభాన్ని పునః ప్రతిష్టనందుకు ఎంపీ బి కె పార్థసారథి గ్రామస్తులను ఆలయ కమిటీ సభ్యులను అభినందించారు. ఈ ప్రతిష్ట కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాల శ్రీరామ భక్తులు శ్రీ ఆంజనేయ స్వామిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## గర్భిణుల్లో రక్తహీనత నివారణే లక్ష్యం

### ఐసీడీఎస్ సూపర్ వైజర్ రజిత కొండసాని

**గోరంట్ల ఏప్రిల్ 30 సూర్య న్యూస్:** గర్భిణీలు రక్తహీనతకు గురికాకుండా కాపాడటమే లక్ష్యమని ఐసీడీఎస్ సూపర్ వైజర్ రజిత కొండసాని అన్నారు. పోషణ్ పక్వాడా



పక్షోత్సవాల్లో భాగంగా గోరంట్ల ఉర్దూ స్కూల్లో ఏర్పాటు చేసిన పోషణ్ పక్వాడా కార్యక్రమం గురించి ఆమె మాట్లాడారు. గర్భిణీలు ఆరోగ్యంగా ఉండేందుకు నిత్యం అధిక మోతాదులో ఆకుకూరలు, కూరగాయలు చిరుధాన్యాలు తీసుకోవాలన్నారు. జీవితంలో మొదటి 1000 రోజులు అత్యంత కీలకమైనవని, గర్భస్థ దశలోనే శిశువు మెదడు ఎదుగుదల జరుగుతుందన్నారు. కమ్యూనిటీ బెస్ట్ మేనేజ్మెంట్ ఆఫ్ మాల్ న్యూట్రిషన్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో పోషకాహార లోపాన్ని తగ్గించడం, పిల్లల్లో ఒబెసిటీ తగ్గించడం, పోషణ్ ట్రాకర్ యాప్ పై ప్రజల్లో విస్తృత స్థాయిలో అవగాహన కల్పించడం పోషణ్ పక్వాడా పక్షోత్సవాల ముఖ్య ఉద్దేశ్యమని పేర్కొన్నారు. మారుమూల గ్రామాల్లో తండాలలో ప్రజల్లో అవగాహన కల్పించి వారిలో చైతన్యం తీసుకురావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంఈఓలు జాన్ రెడ్డప్ప, గోపాల్, మెడికల్ ఆఫీసర్ వాసు , వెలుగు సిసి ఉర్దూ స్కూల్ హెడ్మాస్టర్ ఫిరోజ్, సూపర్వైజర్ నాగరాణి, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

### సమాజంలో కుల,వర్ణ, లింగ వివక్షతను వ్యతిరేకించిన....

# అభ్యుదయ వాది మహాత్మా బసవేశ్వరుడు

### జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా

**కర్నూలు ఏప్రిల్ 30 సూర్య న్యూస్ :** సమాజంలో కుల,వర్ణ, లింగ వివక్షతను వ్యతిరేకించి,



సమసమాజం కోసం పోరాడిన అభ్యుదయ వాది మహాత్మా బసవేశ్వరుడు అని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా కొనియాడారు. బుధవారం మహాత్మా శ్రీ బసవేశ్వర 892 వ జయంతిని పురస్కరించుకొని కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా యువజన సంక్షేమ శాఖ - సెట్కూర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మహాత్మా శ్రీ బసవేశ్వర చిత్రపటానికి జిల్లా కలెక్టర్, వీరశైవ, జంగమ సంఘాల నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహాత్మా బసవేశ్వరుడు తన వచన సాహిత్యంతో, అభ్యుదయ భావాలతో, ప్రజలందరినీ కుల మతాలకతీతంగా ఏకం చేసిన మహనీయుడు అని కొనియాడారు. 12 వ శతాబ్దం



లో కర్ణాటక లో జన్మించిన బసవేశ్వరునికి ఆ రోజుల్లోనే మనుషులంతా ఒక్కటే, అందరూ సమానం అనే ఆలోచనలు ఉండడం చాలా గొప్ప విషయం అని కలెక్టర్ పేర్కొన్నారు..వారి ఆశయాలను ప్రతి ఒక్కరూ పాటించి సమ సమాజం వైపు తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.. 12వ శతాబ్దంలో కర్ణాటక దేశాన్ని పాలించిన బిజ్జలుని కొలువులో చిన్న స్థాయి ఉద్యోగిగా చేరి గొప్ప గొప్ప పదవులను పొంది ఖ్యాతి చెందాడని తెలిపారు.. ప్రతిరోజు దాదాపు రెండు లక్షల మందికి భోజనం పెట్టి తర్వాత భోజనం చేసేవారని, తన ఉపదేశాలతో కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, సౌత్ ఇండియాలోనే ఒక దేవునిగా పూజించబడుతున్నారన్నారు. సాహిత్య పరంగా కూడా




బసవేశ్వరుని వచనాలకు చక్కని గౌరవం లభించిందని కలెక్టర్ పేర్కొన్నారు. కర్నూలు నగరంలో మహాత్మా బసవేశ్వరుని పేరుతో ఒక సర్కిల్ ఏర్పాటు చేయాలని నిర్ణయించడం హర్షించదగ్గ విషయమని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సెట్కూర్ సీఈవో డా. వేణుగోపాల్, వీరశైవ ఐక్య సంఘం అధ్యక్షులు ఏజీ.మల్లికార్జునప్ప, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖరప్ప, సంఘ సభ్యులు విశ్వేశ్వరయ్య, శివరాజ్, యాగంటయ్య, శెట్టి వీర శేఖరప్ప, యాగంటి ఈశ్వర్, మల్లికార్జునయ్య, వీరశైవ, జంగమ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మే 2న శంకరజయంతి


**శ్రీశైలం(దేవస్థానం) ఏప్రిల్ 30 సూర్య న్యూస్** మే 2వ తేదీ వైశాఖ శుద్ధ పంచమి సందర్భంగా ఆదిశంకరుల వారి జయంతి ఉత్సవం నిర్వహించబడుతుంది. ఈ జయంతి



ఉత్సవంలో భాగంగా ఫాలధార -పంచదారల వద్ద గల శంకరమందిరంలో ఉదయం గం.9.00లకు ప్రత్యేక పూజలు జరిపించ బడతాయి.. ఈ విశేష పూజలలో చంద్ర మౌళీశ్వరస్వామికి, శారదాదేవికి, శంకరుల వారికి జలాభిషేకం, బిల్వపత్రపూజ, నీరాజన మంత్రపుష్పములు, అర్చనలు జరుగనున్నాయి. కాగా ఆదిశంకరుల వారికి, శ్రీశైల క్షేత్రానికి చాలా దగ్గరి సంబంధం ఉంది. శంకరులవారు శ్రీశైలంలోని పాలధార -పంచధార వద్ద కొంతకాలం తపస్సు చేసి ఇక్కడే తమ శివానందలహరి గ్రంథాన్ని రచించారు. ఈ శివానందలహరిలో శ్రీశైలక్షేత్రాన్ని, శ్రీభ్రమరాంబా మల్లికార్జునులను స్తుతించారు. అదేవిధంగా శంకరుల వారు యోగతారావళి అనే గ్రంథంలో శ్రీశైలంలోనే సమాధిని పొందాలని అభిలషించారని చెప్పబడుతోంది.

## డిఎన్వి రావు సేవలు అమోఘం

**హిందూపురం ఏప్రిల్ 30 సూర్య న్యూస్:** దాదాపు 28 సంవత్సరములకు పైబడి హిందూపురం డిపో నందు కండక్టర్ గా పనిచేస్తూ బుధవారం పదవీ విరమణ చేశారు,




పదవి విరమణ పొందిన డి. ఎస్ వి రావు ని హిందూపురం నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ డిపో కమిటీ ఆధ్వర్యంలో శాలువా పూలహారాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. సందర్భంగా నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ డిపో కమిటీ సభ్యులు మాట్లాడుతూ డి ఎన్ వి రావు కండక్టర్గా ఆర్టీసీలో అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ శ్రీకాంత్ ,ఎన్ఎంయుఏ కడప జోన్ జోనల్ కార్యదర్శి ఎం. చెన్నారెడ్డి , రీజినల్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజా రెడ్డి , డిపో చైర్మన్ కిరణ్ కుమార్ ,డిపో కార్యదర్శి వెంకటేష్ , డిపో ఉపాధ్యక్షులు భాష ,డిపో జాయింట్ సెక్రెటరీ మారుతీ రెడ్డి ,రీజినల్ జాయింట్ సెక్రెటరీ జే .రవికుమార్ ,అధిక సంఖ్యలో ఉద్యోగుల పాల్గొన్నారు.

### ఉగ్రవాదుల దాడిలో మృతిచెందిన మధుసూదన్

## కుటుంబానికి ఆర్థిక సాయం

### ఐదు లక్షల రూపాయల నగదును అందజేసిన మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి

**కావలి ఏప్రిల్ 30 సూర్య న్యూస్ :** కాశ్మీర్ ఉగ్రవాదుల దాడుల్లో ఇటీవల మరణించిన మధుసూదన్ కుటుంబానికి అండగా నిలబడ్డారు వైఎస్ఆర్సిపి నాయకులు..శనివారం



వైఎస్ఆర్సిపి నాయకులు నెల్లూరు నెల్లూరు నేతలు పరామర్శించారు.. అనంతరం మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆ కుటుంబానికి ఆర్థికంగా ఐదు లక్షల రూపాయలను అందజేశారు. అంతేకాకుండా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మధుసూదన్ కుటుంబానికి అండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు... అనంతరం ఆయన మాట్లాడుతూ ఒక మంచి వ్యక్తిని కోల్పోవడం చాలా బాధాకరమైన విషయం అని చెప్పారు .. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధితో ఉగ్రవాదులను ఏరివేయాలని డిమాండ్ చేశారు.. ఎంతో కష్టపడి చదువుకొని ఉన్నత స్థానంలో నిలబడి బెంగళూరులో స్థిరపడిన మధుసూదన్ ఉగ్రవాదుల దాడిలో తనువు చాలించడం తనను కలిచివేసిందని తెలిపారు. ఆ కుటుంబం అధైర్య పడాల్సిన అవసరం లేదని వైఎస్ఆర్సిపి తరఫున మధుసూదన్ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కావలి వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## బాల్ బాడ్మింటన్ క్లబ్ ఉచిత శిక్షణ

**పెద్దవడుగూరు ఏప్రిల్ 30 సూర్య న్యూస్** మండలంలోని క్రిష్టిపాడు గ్రామం లో మే 1 నుండి 10 వరకు క్రిష్టిపాడు బాల్ బాడ్మింటన్ క్లబ్ ఆధ్వర్యంలో 8 సంవత్సరాల నుండి 16




సంవత్సరాలు గల పిల్లలకు కోచింగ్ జరుగుతుంది ఉదయం 6:00 నుండి 10:00 వరకు సాయంత్రం 3 నుండి 7 గంటల వరకు జరుగుతుంది, ఆటల కారణంగా పిల్లలు మానసిక ఒత్తిడికి లోను కాకుండా ఉంటారు. అలాగే వారిలో నైపుణ్యం బయటకు తీసుకురావాడమే మా లక్ష్యం, మరో 2 నెలల్లో జరగబోయే జిల్లా స్థాయి పోటీలకు మన పిల్లల టీం సిద్ధం చేయడం అలాగే మన పిల్లలు రాష్ట్ర స్థాయి కి జాతీయ స్థాయికి ఆడాలని ఈ కోచింగ్ క్యాంపు ముఖ్య ఉద్దేశం అని కోచ్ గిరి తెలియచేశారు.

# సీఎం పర్యటనతో మారనున్న ఆత్మకూరు రూపురేఖలు

### పారిశ్రామిక ప్రగతే లక్ష్యంగా ఆత్మకూరు ఎంఎస్ఎంఈ పార్కు ప్రారంభోత్సవం...పరిశ్రమల ఏర్పాటుతో యువతకు పెద్దఎత్తున ఉద్యోగ ఉపాధి అవకాశాలు

### ఆత్మకూరు నుంచే రాష్ట్రవ్యాప్తంగా 50 పారిశ్రామికవాడలకు శ్రీకారం చుట్టనున్న సీఎం...రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

**నెల్లూరు ఏప్రిల్ 30సూర్య న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యటనతో ఆత్మకూరు నియోజకవర్గ భవిష్యత్, రూపురేఖలు మారనున్నట్లు రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆకాంక్షించారు. బుధవారం ఉదయం నెల్లూరు సంతపేటలోని క్యాంపు కార్యాలయంలో సీఎం ఆత్మకూరు పర్యటనపై మంత్రి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్డీఎ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు రెండోసారి ఆత్మకూరు నియోజకవర్గంలో పర్యటనకు రావడం చాలా సంతోషంగా వుందన్నారు. మొదటిసారి ఇరిగేషన్ ప్రాజెక్టుల పనుల నిమిత్తం సోమశిల పర్యటనకు వచ్చారని, నేడు రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధికి ఆత్మకూరు నుంచే శ్రీకారం చుట్టడం ఆత్మకూరుకు గర్వకారణమన్నారు. నారంపేట వద్ద ఏపీఐఐసీ ఆధ్వర్యంలో 173 ఎకరాల ఎంఎస్ఎంఈ ప్రాజెక్టులో రోడ్లు, విద్యుత్ సౌకర్యం ఏర్పాటుచేసి భూమిని అభివృద్ధి చేశామని, సీఎం ఈ ప్రాంతాన్ని సందర్శించి ఎం ఎస్ ఎం ఈ పార్క్ పైలాన్ ఆవిష్కరించి ప్రారంభిస్తారని, ఇక్కడి నుంచే రాష్ట్రవ్యాప్తంగా 50 పారిశ్రామికవాడలను సీఎం వర్చువల్గా శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేస్తారని మంత్రి చెప్పారు. ఆత్మకూరు నారంపేట ఎపిఐఐసి పార్కు ఏర్పాటుతో భారీగా పరిశ్రమలు ఈ ప్రాంతంలో ఏర్పాటుకానున్నట్లు మంత్రి చెప్పారు. ప్రతి కుటుంబంలో ఒకరు పారిశ్రామికవేత్తగా ఎదగాలన్నదే లక్ష్యంగా 2047 ప్రణాళికను సీఎం రూపొందించినట్లు చెప్పారు. మెట్టప్రాంత యువత భవిష్యత్, ఉపాధి ఉద్యోగాలకు ఈ పారిశ్రామికవాడ బాటలు వేస్తుందని మంత్రి ఆకాంక్షించారు. గురువారం ఉదయం షెడ్యూల్ ప్రకారం ఉదయం 11:30 కు ఆత్మకూరు లోని బాలికల గురుకుల పాఠశాల లో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్కు సీఎం చేరుకుంటారని, అక్కడ ముఖ్యమంత్రికి ప్రజాప్రతినిధులు, అధికారులు స్వాగతం పలుకుతారని మంత్రి చెప్పారు. అనంతరం 11:50 కు నెల్లూరుపాలెం కు చేరుకుని ఎన్ టి ఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారని, గిరిజనుల సమస్యలు



తెలుసుకుంటారన్నారు. 12:10 నుండి 12:30 వరకు నెల్లూరుపాలెం గ్రామం లోని బిల్డింగ్ వర్కర్స్ తో ముఖాముఖిగా మాట్లాడతారన్నారు. అనంతరం 12:35 కు నారంపేట ఏపిఐఐసికు చేరుకుని ఎంఎస్ఎంఈ పార్క్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారని, అనంతరం 1:30 నుండి 3:00 వరకు ప్రజావేదికలో స్థానికులతో ముఖాముఖిలో పాల్గొంటారన్నారు. అనంతరం 3:05 కు టిడ్కోగ్రౌండ్ కు చేరుకుని 4:35 వరకు పార్టీ క్యాడర్ తో మాట్లాడిన అనంతరం 4:40 కు హెలిప్యాడ్కు చేరుకుని 5:45కు ఉండవల్లి లోని ముఖ్యమంత్రి నివాసానికి చేరుకుంటారని ముఖ్యమంత్రి పర్యటన వివరాలను మంత్రి వెల్లడించారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు అందరూ సీఎం కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సహకరించాలని ఈ సందర్భంగా మంత్రి పిలుపునిచ్చారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## ఉద్యోగులకు పదవీ విరమణ...
# సర్వసాధారణం

**చిప్పగిరి డాక్టర్లు అఫ్రోజ్ జహన్ , పార్వతమ్మ**

**రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్ 30 సూర్య న్యూస్** ఉద్యోగులకు పదవీ విరమణ సర్వసాధారణమని చిప్పగిరి ప్రభుత్వ డాక్టర్లు పార్వతమ్మ, అఫ్రోజ్ జహాన్, పేర్కొన్నారు.




బుధవారం మండల కేంద్రమైన చిప్పగిరి ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలో పదవి విరమణ చెందుతున్న పబ్లిక్ హెల్త్ నర్స్ బి, విమలాదేవి నీ ప్రభుత్వ డాక్టర్ల ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది అంతా కూడా పూలమాల శాలవాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 38 సంవత్సరాల సర్వీస్ కాలంలో విమలాదేవి విలువైన సేవలు ప్రజలకు అందించారని కొనియాడారు. వైద్యరంగంలో మహిళలకు, వృద్ధులకు, బాలింతలకు, గర్భవతులకు అనేక రకాల సేవలు అందించారని ఆమె చిప్పగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో అందరి సహకారం తీసుకుని విధులు సక్రమంగా చేసే వారన్నారు. మన ఆసుపత్రిలో ఆమె సేవలు లేని లోటుగా కనబడుతుందన్నారు. అయితే ప్రతి ఉద్యోగస్తులు కూడా పదవి విరమణ తప్పక చేయాల్సిందేనని అన్నారు. పదవి విరమణ చెందుతున్న విమలాదేవి మాట్లాడుతూ మన ప్రభుత్వ ఆసుపత్రిలో నేను వచ్చినప్పటి నుంచి నాకు అన్ని రకాలుగా సహకారం అందించిన మన ఆసుపత్రి సిబ్బందికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ వెంకటేశ్వర్లు,ప్రభుత్వ సిబ్బంది రామ్మోహన్, పద్మావతి, కృష్ణ ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

## నిడదోలు మెగా జాబ్ మేళా...
## మే 3వ తేదీకి బదులు మే9 కి వాయిదా వేస్తున్నట్లు
# మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు

**రాజమహేంద్రవరం/నిడదవోలు ఏప్రిల్ 29 సూర్య న్యూస్:** నిడదోలు నియోజకవర్గ యువతీ యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించడం కోసం స్థానిక ఎస్ వీడీ




ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహించ తలపెట్టిన మెగా జాబ్ మేళా మే 3వ తేదీకి బదులు మే9 కి వాయిదా వేస్తున్నట్లు మంత్రి కందుల దుర్గేష్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.మే 1 నుండి 6 వ తేదీ వరకు వియత్నాం దేశంలోని హొచిమిన్హ్ నగరంలో జరగబోయే బుద్ధ భగవానుడి అవశేషాల ప్రదర్శనకుభారత దేశం తరపున కేంద్ర మైనార్టీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజుతో కలిసి వెళ్లాలని ప్రధాన మంత్రి కార్యాలయం (పీఎంవో) నుండి ఆదేశాలు వచ్చిన నేపథ్యంలో జాబ్ మేళా కార్యక్రమాన్ని మే 9 వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు తెలియ చేశారు. బౌద్ధ ధార్మిక కార్యక్రమ నిర్వహణ బాధ్యతను విజయవంతంగా ముగించుకొని వియత్నాం నుండి తిరిగి భారతదేశానికి రాగానే మెగా జాబ్ మేళా నిర్వహించి 1302 మందికి నిరుద్యోగ యువత ఉద్యోగాలు కల్పించేందుకు నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళా లో పాల్గొనడం జరుగుతుందని వెల్లడించారు. మే 9 వ తేదీన నిడదవోలు ఎస్ వీడీ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ మేళా ఏర్పాటు చేయనున్నామని , నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఆర్డీటీ సమస్య పరిష్కారం కోసం
# సత్యకుమార్ కృషి

**కేంద్ర హెూం శాఖ మంత్రికి గతంలో లేఖలు రాసిన మంత్రివర్యులు**

**సత్య కుమార్ కృషితో ఆర్డీటీకి అనుకూలంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు**

**ధర్మవరం ఏప్రిల్ 30 సూర్య న్యూస్** రాష్ట్ర వైద్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కార్యాలయం ప్రత్యేక ప్రకటన ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ రాష్ట్రాల్లో సేవా కార్యక్రమాలు చేపడుతున్న ఆర్డీటీ సంస్థ ఎఫ్.సీ.ఆర్.ఏ రెన్యువల్ పునరుద్ధరించాలని రాష్ట్ర వైద్య



ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ చేస్తున్న కృషికి ఫలితంగా కేంద్ర ప్రభుత్వం ఆర్డీటీ సంస్థకు అనుకూలంగా చర్యలు తీసుకుంటోంది. ఎఫ్.సీ.ఆర్.ఏ కోసం ఆర్డీటీ తాజాగా దరఖాస్తు చేసుకుంటే తగినవిధంగా అనుకూలంగా స్పందిస్తామని కేంద్ర ప్రభుత్వం చెప్పినట్లు సత్య కుమార్ తెలిపారు. ఆర్డీటీ సంస్థ ఎఫ్.సీ.ఆర్.ఏ రెన్యువల్ ను పునరుద్ధరించి ఆర్డీటీ సేవలను కొనసాగేలా చూడాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా, హెూం వ్యవహారాల సహాయ మంత్రి బండి సంజయ్ గారికి గతంలో (12/08/24) లేఖలు రాశారు. అప్పటినుండి ఆర్డీటి సేవల పునరుద్ధరణ కోసం కేంద్ర ప్రభుత్వ పెద్దలతో, అధికారులతో సత్యకుమార్ గారు అనునిత్యం సంప్రదింపులు జరుపుతున్నారు. ఆర్డీటీ సంస్థ డైరెక్టర్ మాంచో ఫెర్రర్ ను గతంలో కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా గారి వద్దకు తీసుకెళ్లిన సంగతి కూడా మంత్రిగారు గుర్తుకు చేశారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో దాదాపు 3891 గ్రామాల్లోని 4.50 లక్షల కుటుంబాలకు ఆర్థిక స్వావలంబన కల్పించడంతోపాటు , కరువు కారణంగా అల్లాడుతున్న ప్రజలకు ఆర్డీటి సంస్థ ఉచిత గృహాలు నిర్మించడం, స్వయం ఉపాధి అవకాశాలను కల్పించడం, నీటి వనరుల కోసం చెక్ డ్యాములు నిర్మించడం, అధునాతన సేవలతో వైద్యం అందించడం, పేద విద్యార్థులకు కార్పొరేట్ విద్యను ఉచితంగా అందించడం , పర్యావరణ పరిరక్షణా కార్యక్రమాలు నిర్వహించడం వంటి ఎన్నో సేవా కార్యక్రమాలను చేపడుతోందని చెప్పారు. ఆర్డీటీ సంస్థ ప్రభుత్వ సహకారంతో ప్రతి ఏటా 5 వేలకు పైగా ఇళ్ళను , స్వచ్ఛభారత్ లో భాగంగా 40,000 మరుగుదొడ్లను పేదల కోసం నిర్మిస్తోందని, అయితే ఎఫ్.సీ.ఆర్.ఏ రెన్యువల్ కాకపోవడంతో ఆర్డీటీ సంస్థ సేవలకు ఆటంకం కలుగుతున్నాయని , దీని కారణంగా పలు సేవా కార్యక్రమాలు రద్దయ్యే ప్రమాదంలో ఉన్నాయని ఆయన చెప్పారు. కుల మతాలు , రాజకీయాలకతీతంగా నిస్వార్థంతో సేవలందిస్తున్న ఆర్ డి టి చేపడుతున్న కార్యక్రమాలకు అంతరాయం లేకుండా చూడాల్సిందిగా మంత్రిగారు కోరారు. దీనిపై స్పందించిన కేంద్ర మంత్రులు ఇంటెలిజెన్స్ వర్గాలు పలు స్వచ్ఛంద సేవా సంస్థల విషయంలో అభ్యంతరాలు తెలియజేయడంతో ఆర్డీటీ సంస్థ రెన్యువల్ విషయంలో కూడా సమస్య ఏర్పడిందని, అయితే ఆర్డీటీ సంస్థ కొత్తగా ఎఫ్.సీ.ఆర్.ఏ కు దరఖాస్తు చేసుకుంటే తగినవిధంగా అనుకూలంగా స్పందిస్తామని హామీ ఇచ్చినట్లు మంత్రిగారు తెలిపారు.

# పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా హౌజ్ అరెస్ట్ హేయమైన చర్య

**డిసిసి అధ్యక్షులు యం యచ్ ఇనాయతుల్లా ఖండన**

**హిందూపురం ఏప్రిల్ 30 సూర్య న్యూస్ :** ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా అరెస్ట్ అయ్యారు. ఉద్దండరాయుని పాలెంలో పర్యటించాలని నిర్ణయించారు. ఈ క్రమంలోనే ఏపీసీసీ చీఫ్ నివాసం వద్ద భారీగా పోలీసులు మోహరించారు. 2015 లో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఉద్దండరాయుని పాలెంలో శంకుస్థాపన చేశారు. ఈ క్రమంలో ఈ ప్రాంతంలో పర్యటించాలని షర్మిల నిర్ణయించగా అందుకు పోలీసులు ఆంక్షలు విధించారు.ఉద్దండరాయుని పాలెంలో పర్యటనకు అనుమతి లేదంటూ షర్మిల ఇంటి వద్ద పోలీసులు మోహరించారు. ఆ ప్రాంతానికి వెళ్లనీయకుండా పోలీసులు అడ్డుకున్నారు. షర్మిల ఇంట్లో నుంచి బయటకు రాకుండా ఆమె నివాసం వద్ద పోలీసులు బారికేడ్లను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సత్య సాయి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యం.యచ్ ఇనాయతుల్లా మాట్లాడుతూ ఒక మహిళ మీద, అది కూడా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలిపై పోలీసులు జులం ప్రదర్శించడం సిగ్గు చేటు అన్నారు.దీనికి చంద్రబాబు, హెూం మంత్రి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. షర్మిలమ్మను ఎందుకు హౌస్ అరెస్టు చేస్తున్నారో సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పక్షాన కమిటీ వేసుకుని రాజధానిపై యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నామన్నామని , అక్కడ పరిస్థితులు పరిశీలనకు కమిటీ వేసుకుంటే ప్రభుత్వం ఎందుకు అడ్డుకుంటుందని



యం.యచ్.ఇనాయతుల్లా ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ తరపున తాము అడిగే ప్రశ్నలు కూటమి ప్రభుత్వము సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు విస్మరిస్తూ వుందని, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హెూదా ఎప్పుడు తీసుకొస్తారో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇలాంటి హేయమైన చర్యలకు బయపడే ప్రసక్తే లేదని పేర్కొన్నారు.

# ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్టాపన

**హిందూపురం ఏప్రిల్ 30సూర్య న్యూస్:** స్థానిక పట్టణము లో మునిసిపల్ పరిధిలోని ఎస్. సడ్లపల్లి గ్రామంలో వెలసిన పురాతన శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో



శ్రీ విశ్వావసు సంవత్సరం వైశాఖ మాసం ఉత్తరాయణం, వసంత ఋతువు, రోహిణి నక్షత్రం, అక్షయ తృతీయను పురస్కరించుకొని బుధవారం ధ్వజస్తంభన ప్రతిష్టాపన ఉత్సవం ఘనంగా నిర్వహించారు. అంజన్న ఆలయ జీనోధారణ కార్యక్రమంలో భాగంగా ఉదయం స్వామివారికి అభిషేకములు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ధ్వజస్తంభానికి వేద పండితులు, పురోహితుల మంత్రోచ్చారణలతో మంగళ వాయిద్యాల నడుమ వందలాది మంది భక్తులు, ప్రజల సమక్షంలో ధ్వజస్తంభాన్ని ప్రతిష్టించారు.పురాతన ఆలయాన్ని పరిరక్షించుకోవాలని జీర్ణోదరణ చేస్తున్నామని దాతలు విరాళాలు ఇచ్చి ఆలయ అభివృద్ధికి సహకరించాలని ఆలయ కమిటీ ప్రతినిధులు, గ్రామ ప్రముఖులు కోరుతున్నారు. నూతనంగా దేవాలయ పునః ప్రతిష్ట చేస్తున్న శ్రీ ఆంజనేయస్వామి దేవాలయానికి ఎంతో చారిత్రక చరిత్ర గలదని, గత 500 సంవత్సరాల క్రితం వ్యాసరాయల మహర్షి చేతుల మీదుగా ఆంజనేయ స్వామి మూలవిరాట్ విగ్రహం ప్రతిష్టించినట్లు పూర్వికులు పేర్కొంటున్నారు. కోరిన కోరికలు తీర్చే దైవంగా భావించే ఈ ప్రాంత ప్రజలకు అపారమైన నమ్మకం, అప్పటి నుండి ఇప్పటి వరకు ప్రతి శనివారం ఆయా పండుగల పర్వదినాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తుంటారు. ఎంతో చారిత్రక చరిత్ర గల ఆలయం పున ప్రతిష్ట గావించి( జీర్ణోద్ధారణ) స్వామి యొక్క మహిమ నలుమూలాల చాటాలని గ్రామస్తులు నిర్ణయించుకున్నారు.ఈ ప్రతిష్టాపన కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు శివారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, లింగారెడ్డి, కృష్ణారెడ్డి, రాజశేఖరరెడ్డి, గోవిందరెడ్డి,వెంకటేష్ రెడ్డి, నారాయణప్ప, బసప్ప,శ్రీనివాస్ రెడ్డి, ప్రశాంత్,క్రాంతి, లక్ష్మన్న, తిమ్మారెడ్డి, శబరీష్, శ్రీనాథ్, వీసీసీ చలపతి, రామప్పతో పాటు పెద్ద ఎత్తున మహిళలు, గ్రామస్తులు, దాతలు,తదితరులు పాల్గొన్నారు.

## ఈ క్రాప్ కింద నమోదుకాని పంట ఉత్పత్తులు
# కొనుగోలు చేయించండి

**ముఖ్యమంత్రి కి ప్రభుత్వ విప్ కాలవ విజ్ఞప్తి.**

**రాయదుర్గం ఏప్రిల్ 30 సూర్య న్యూస్** ప్రస్తుత రబీలో ఈ క్రాప్ కింద నమోదు కాని పంట ఉత్పత్తులను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించటానికి అనుమతులు



ఇప్పించాలని ముఖ్యమంత్రికి సమర్పించిన వినతిపత్రంలో ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు. విజయవాడలోని ముఖ్యమంత్రి చంద్రబాబు క్యాంప్ కార్యాలయంలో బుధవారం ఆయన్ను కలసి వినతిపత్రం సమర్పించారు. గత ఖరీఫ్ సీజన్ లో సాగుచేసిన పొలాల్లో ఈ క్రాప్ బుకింగ్ చేసినందున రబీలో సాగైనా పంటకు ఈ క్రాప్ బుకింగ్ కాలేదని వివరించారు. కనేకల్లు మండల పరిధిలోని చిక్కనేశ్వర స్వామి వడియర్ చెరువు కింద రబీ సీజన్లో సుమారు 524 మంది రైతులు 1486 ఎకరాల్లో వరి పంటలు సాగు చేసినట్లు తెలిపారు. ఐతే సాగైన పొలాలకు ఈ క్రప్ కానందున ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో పంట ఉత్పత్తుల కొనుగోలు చేయటం లేదని తెలిపారు. బహిరంగ మార్కెట్లో క్వింటాల్ వరి రూ.1850 పలుకుతుండగా... ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో కనీస మద్దతు ధర రూ.2200కు సేకరిస్తున్నారని వివరించారు. రైతులు క్విటాలపై దాదాపు రూ.350 నష్టపోవాల్సి వస్తోందని, కావున వెంటనే ఈ ప్రాంతంలో ఈ క్రాప్ చేయని పంట ఉత్పత్తులను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో సేకరించేలా అనుమతులు ఇప్పించాలని విన్నవించారు.

# అధికారి మారినా మారని నేమ్ బోర్డు

**చౌడేపల్లి ఏప్రిల్ 30 సూర్య న్యూస్ :** మండలం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో అధికారుల పనితీరు నిమ్మకు నీరెత్తినట్లుంది.ఎన్నిసార్లు హెచ్చరించినను మారని వైనం .ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ప్రభుత్వ ఉద్యోగులు తన విధినిర్వహణ లో జవాబుదారి తనం,పారదర్శకత ఉండాలని సమాచార హక్కు చట్టం 2005 తీసుకొని వచ్చింది.ఐతే ఆసుపత్రి ప్రాంగణం లో సమాచార హక్కు చట్టం బోర్డు ఉన్నా ఖాళీగా దర్శనం ఇస్తుంది.ఎవరికైనా ఆసుపత్రికి సంబందించిన వివరాలు కావాలంటే ఎలా? చెప్పంది.ఆసుపత్రికి సంబందించిన వివరాలు ఎవరిని అడగాలి? అని ప్రజలు అంటున్నారు.అంతే కాకుండా ఇక్కడ ఎవరెవరు పనిచేస్తున్నారు.ఏదైనా వైద్య సహాయం కావాలంటే ఎవరిని సంప్రదించాలనే వివరాలు ఎక్కడ సేకరించాలి.అదే గనుక సమాచార హక్కు చట్టం బోర్డు ఉంటే ప్రతి పౌరుడు తనకు కావలసిన సమాచారాన్ని సహ చట్టం ద్వారా సేకరించుకుంటాడు.కావున వెంటనే సంబందిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుచున్నారు.




# బీసీ సమస్యల పరిష్కార సాధనకై ఉద్యమించాలి

**బీసీ రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద గౌడ్**

**మహబూబాబాద్ ఏప్రిల్ 30 సూర్య న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో బీసీలు 60 శాతం ఉన్న వారికి రాజకీయపరంగా సామాజికపరంగా వెనుకబడి ఉన్నారని బిసి రాష్ట్ర అధ్యక్షుడు గంధమల్ల ఆనంద గౌడ్ అన్నట్లు బయ్యారం మండల బీసీ అధ్యక్షుడు కొరియాల చంద్రయ్య అన్నారు. బుధవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని బిజెపి పార్టీ బీసీ ముఖ్య నాయకుల,వక్ఫ్ చట్ట సవరణ సమావేశము నిర్వహించిన సందర్భంగా ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షుడు పాల్గొని దేశంలో బిసి ఐక్యత సాధన కోసం మరో ఉద్యమానికి సన్నద్ధంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బయ్యారం బిజెపి పార్టీ మండల నాయకులు రాష్ట్ర నాయకులను కలిసి పార్టీ విస్తరణ పై అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్,తుమ్మల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## క్రీడాకారుల కోసం బాల్ బాడ్మింటన్ క్లబ్
# ఉచిత శిక్షణ

**పెద్దవడుగూరు ఏప్రిల్ 30 సూర్య న్యూస్ :** మండలంలోని క్రిష్టిపాడు గ్రామంలో ఆసక్తి గల క్రీడాకారుల కోసం బాల్ బ్యాడ్మింటన్ ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని శిక్షకుడు గిరి మే నెల ఒకటవ తేదీ నుండి నుండి 10 వ తేదీ వరకు క్రిష్టిపాడు గ్రామంలో బాల్ బాడ్మింటన్ క్లబ్ ఆధ్వర్యంలో 8 సంవత్సరాల నుండి 16 సంవత్సరాలు గల పిల్లలకు కోచింగ్ జరుగుతుంది ఉదయం 6:00 గంటల నుండి 10:00 గంటల వరకు మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు శిక్షణ జరుగుతుంది. ఆటల కారణంగా పిల్లలు మానసిక ఒత్తిడికి లోను కాకుండా ఉంటారు అలాగే వారిలో నైపుణ్యం బయటకు తీసుకురావాడమే మా లక్ష్యం, మరో 2 నెలల్లో జరగబోయే జిల్లా స్థాయి పోటీలకు మన పిల్లల టీం సిద్ధం చేయడం అలాగే మన పిల్లలు రాష్ట్ర స్థాయి కి జాతీయ స్థాయికి ఆడాలని ఈ కోచింగ్ క్యాంపు ముఖ్య ఉద్దేశం అని కోచ్ గిరి తెలియచేశారు.




# పారిశ్రామికవాడల అభివృద్ధితోనే పారిశ్రామిక ప్రగతి

**రాష్ట్రవ్యాప్తంగా 10 నియోజకవర్గాల్లో సిద్ధమైన ఎంఎస్ఎంఈ పార్కులు...మరో 40 పార్కులకు శంకుస్థాపన**

**నేడు నెల్లూరు జిల్లా ఆత్మకూరులో ప్రారంభించనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు...సుమారు 200 మంది పారిశ్రామికవేత్తలతో పరిశ్రమల ఏర్పాటుపై చర్చ**

**నెల్లూరు ఏప్రిల్ 30 సూర్య న్యూస్** రాష్ట్రంలో నియోజకవర్గానికొక పారిశ్రామిక పార్కును అభివృద్ధి చేయడం, ఇంటికో పారిశ్రామికవేత్తను తీర్చిదిద్దడం లక్ష్యంగా సీఎం చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తోంది. రాష్ట్రానికి భారీ పరిశ్రమలను ఆకర్షిస్తూ రూ. వేల కోట్ల పెట్టుబడులతో పారిశ్రామిక ప్రగతిని పరుగులు పెట్టిస్తోంది. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ ఎంఈ పార్కులను అభివృద్ధి చేసి, వాటిలో సూక్ష్మ,, చిన్న మధ్యతరహా పరిశ్రమలను నెలకొల్పుతా మని ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం వేగంగా నెరవేరుస్తోంది. అధికారంలోకి వచ్చిన 10 నెలల కాలంలోనే రాష్ట్రంలోని 10 నియోజక వర్గాల్లో అన్ని మౌలిక వసతులతో పారిశ్రామిక షార్కులను అభివృద్ధి చేసింది. ఈ పారిశ్రామిక పార్కులను మే 1న ముఖ్యమంత్రి చంద్రబాబు నెల్లూరు జిల్లా ఆత్మకూరులో నిర్వహించే ప్రత్యేక కార్యక్రమంలో లాంఛనంగా ప్రారంభించనున్నారు. అదే సమయంలో రాష్ట్రంలోని మరో 40 నియోజకవర్గాల్లో ఎంఎస్ ఎంఈ పార్కుల అభివృద్ధికి శంకుస్థావన చేయనున్నారు. ఆయా పార్కులలో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్ర మలను




ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చే వారికి సరసమైన ధరలకే భూ కేటాయింపులు చేయడంతోపాటు అన్నివిధాలుగా ప్రోత్సాహకాలను ప్రభుత్వం అందిస్తుంది. రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధికి ఆత్మకూరు నుంచే సీఎం చంద్రబాబు శ్రీకారం చుట్టనున్నారు. నారంపేట వద్ద ఏపీఐఐసీ ఆధ్వర్యంలో 173 ఎకరాల ఎంఎస్ఎంఈ ప్రాజెక్టును సందర్శించి ప్రారంభిస్తారు. ఆత్మకూరు నుంచే రాష్ట్రవ్యాప్తంగా 50 పారిశ్రామికవాడలను సీఎం వర్చువల్‌గా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తారు. ఆత్మకూరు నారంపేట ఎపిఐఐసి పార్కు ఏర్పాటుతో భారీగా పరిశ్రమలు ఈ ప్రాంతంలో ఏర్పాటుకానున్నాయి. ఇప్పటికే ఇక్కడ రోడ్లు, విద్యుత్ సౌకర్యాలను పూర్తిచేశారు. ఆత్మకూరు ఎంఎస్ఎంఈ పార్కు వద్ద సుమారు 200మంది పారిశ్రామిక వేత్తలతో సీఎం సమావేశమవుతారు. పరిశ్రమల ఏర్పాటు, పెట్టుబడులు, ఉద్యోగ ఉపాధి అవకాశాలపై పారిశ్రామికవేత్తలతో సీఎం చర్చించనున్నారు. ప్రతి కుటుంబంలో ఒకరు పారిశ్రామిక వేత్తగా ఎదగాలన్నదే లక్ష్యంగా యువత భవిష్యత్, ఉపాధి ఉద్యోగాలకు ఈ పారిశ్రామికవాడలు బాటలు వేస్తాయని స్థానిక ప్రజలు, యువత, ప్రజాప్రతినిధులు ఆకాంక్షిస్తున్నారు.

సూర్య


## దామిశెట్టి శ్రీనివాసులు నాయుడు
# ఉత్తరక్రియలు

**నివాళులర్పించిన జిల్లా వైఎస్ఆర్సిపి నాయకులు**

**కావలి ఏప్రిల్ 30 సూర్య న్యూస్** ఇటీవల మరణించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దామిశెట్టి శ్రీనివాసులు నాయుడు ఉత్తరక్రియలు కార్యక్రమంలో




పాల్గొని దామిశెట్టి శ్రీనివాసులు నాయుడు చిత్రపటానికి నివాళులర్పించి వారి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన ఎమ్మెల్సీ శ్రీ మేరిగ మురళి , కావలి నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మరియు మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి , సూళ్లూరుపేట మాజీ శాసనసభ్యులు శ్రీ కిలివేటి సంజీవయ్య ,నెల్లూరు రూరల్ నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆనం విజయకుమార్ రెడ్డి .అనంతరం వారు మాట్లాడుతూ దామిశెట్టి కుటుంబంతో వారికి మంచి అనుబంధముందని దామిశెట్టి శ్రీనివాస్ నాయుడుకు దక్కుతుందని అన్నారు..ఆయన అకాల మరణం పార్టీకి తీరని లోటు అన్నారు..ఎంతో ఉత్సాహంగా పార్టీ క్రియాశీలక కార్యక్రమాల్లో పాల్గొనే వారని చెప్పారు. 80 ఏళ్ల వయసులో కూడా నేటితరం రాజకీయ నాయకులకు ఒక ఆదర్శంగా నిలబడే వ్యక్తి దామిశెట్టి అని కొనియాడారు.. దామిశెట్టి ఇన్స్టిట్యూట్ లను నెలకొల్పి ఎంతో మంది విద్యార్థులకు చదువు చెప్పిన ఘనత కూడా దామిశెట్టి కుటుంబానికి చెందుతుందన్నారు... దామిశెట్టి కుటుంబానికి వైఎస్ఆర్సిపి ఎప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పట్టణ మరియు రూరల్ మండల నాయకులు పాల్గొన్నారు.

## ఆర్య వైశ్య సంఘం నూతన కార్యవర్గం
# ప్రమాణస్వీకారం

**ఆర్య వైశ్య మహాసభలో పాల్గొన్న శాసనసభ్యులు బత్తుల బలరాం**

**తూర్పుగోదావరి /గోకవరం ఏప్రిల్ 29సూర్య న్యూస్:** గోకవరంలో గోపి కృష్ణ ఫంక్షన్ హాల్ నందు జరిగిన తూర్పు గోదావరి జిల్లా ఆర్య వైశ్య సంఘం నూతన కార్యవర్గం





ప్రమాణస్వీకారం మహోత్సవంలో పాల్గొన్న రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ తూర్పు గోదావరి జిల్లా ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులుగా ప్రమాణస్వీకారం చేసిన బత్తుల సత్తిబాబు కి శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల మాట్లాడుతూ ఆర్యవైశ్యులు చేసిన సేవ మరెవ్వరూ చేయరు. చేయలేరు.ఆర్యవైశ్య అన్నదాన కేంద్రం లేని దేవాలయం ఎక్కడా ఉండదు.దాన గుణం సేవాగుణంలో ముందుండే వారే ఆర్యవైశ్యులన్నారు.నూతన అధ్యక్షులు బత్తుల సత్తిబాబు ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని ఆకాంక్షించారు.అలాగే కూటమి ప్రభుత్వం విజయంలో ఆర్యవైశ్యులు కృషి ఉందని తెలియజేస్తూ కూటమి ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఈ సందర్భంగా తెలియజేసారు.అనంతరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ని సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి
# వార్షికోత్సవ వేడుకలు



**కోనసీమ/ ఆత్రేయపురం ఏప్రిల్ 30 సూర్య న్యూస్:** మండలం ర్యాలి గ్రామంలో వేంచేసి ఉన్న హరిహరపుత్ర అయ్యప్ప స్వామి వారి 23వ వార్షికోత్సవ వేడుకలు ప్రధాన అర్చకుడు రఘు ఆధ్వర్యంలో ఎంతో వైభవంగా నిర్వహించారు. ఉదయం స్వామి వారికి పంచామృత విశేష అభిషేక కార్యక్రమం సహస్రనామార్చన సాయంకాలం భజన పవళింపు సేవ కార్యక్రమాలు కన్నుల పండుగ నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించారు.

## బాల్య వివాహం చేస్తున్న తల్లిదండ్రులపై
# కేసు నమోదు

**రుద్రవరం ఏప్రిల్ 30 సూర్య న్యూస్** మండల కేంద్రం రుద్రవరం గ్రామ సమీపంలోని గుట్టకొండ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో బాల్య వివాహం చేస్తున్న తల్లిదండ్రులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వరప్రసాద్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఆత్మకూరు మండలం కురుకుంద గ్రామానికి చెందిన మైనర్ బాలికను రుద్రవరం గ్రామానికి చెందిన అబ్బాయితో గుట్టకొండ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం దగ్గర వివాహం జరగగా ఆళ్లగడ్డ ఐసిడిఎస్ సిడిపిఓ తేజేశ్వరి సమాచారం మేరకు అక్కడికి చేరుకొని వారిని పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి ఫిర్యాదు చేయగా అబ్బాయి అమ్మాయి తల్లిదండ్రులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

# ఘనంగా బసవ జయంతి వేడుకలు

**బసవ జయంతి నేపథ్యంలో పురాణ ప్రవచనం**

**హొళగుంద ఏప్రిల్ 30 సూర్య న్యూస్:** మండలంలో ఇంగళదహాల్, సులువాయి, గజ్జహళ్లి, ఎల్లార్తి, వందవాగిలి



తదితర గ్రామాలలో బసవ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా మండల కేంద్రంలోని స్థానిక సిద్దేశ్వర ఆలయం నందు బసవ జయంతి నేపథ్యంలో పురాణ ప్రవచన కార్యక్రమం భక్తుల కోలాహలాల నడుమ గత 21 రోజుల నుండి నిర్వహించిన కలబురిగి శరణ బసవ పురాణ ప్రవచన కార్యక్రమం వేడుకలు కూడా అంగరంగ వైభవంగా జరిగాయి. బసవ జయంతిని పురస్కరించుకొని స్థానిక భక్తులు విశ్వ గురువు బసవేశ్వర చిత్రపటాన్ని ఎద్దుల బండ్లలో ఉంచి గ్రామ పురవీధుల గుండా, అంగరంగ వైభవంగా రంగులతో




అలంకరించిన వృషభాలతో, బండ్లను గట్టి గ్రామంలోని పురవీధుల గుండా ఊరేగింపు గావించారు. ఈ ఊరే గ్రూపులో గ్రామానికి చెందిన 33 జతల వృషభలను భక్తులు వివిధ రంగులతో ముచ్చటగా అలంకరించి మేళ తాళాలతో బసవ జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. అనంతరం స్థానిక సిద్దేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణం నందు భక్తులకు ఆలయ వంశపారంపర్య ధర్మకర్త మాజీ సర్పంచ్ రాజా పంపన్న గౌడ్ శివశంకర గౌడ్ మరియు మండలంలోని వీరసేవ సంఘం పెద్దలు నాయకులు భక్తులకు



అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. బసవ జయంతి వేళ విశ్వ గురువు బసవేశ్వర చిత్రపటానికి మహా మంగళహారతి తదితర పూజలతో ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మండల వీర సేవా సంఘం పెద్దలు నాయకులు ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు పెద్ద ఎత్తున మహిళలు చిన్నారులు యువకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# విశ్వ గురు శ్రీ బసవేశ్వరుని జయంతి



**రాయదుర్గం ఏప్రిల్ 30 సూర్య న్యూస్** చిత్రదుర్గ జిల్లా మొలకాల్మురు పట్టణంలో నందు జిల్లా వీరశైవ లింగాయత సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ గురు బసవేశ్వరుని జయంతి వేడుకలలో పాల్గొన్న రాయదుర్గం మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి,ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే గోపాల్ కృష్ణ ,స్థానిక వీరశైవ లింగాయత సామాజిక వర్గ ప్రముఖులు పాల్గొనడం జరిగింది.

## వీచిన బీకర గాలులు ట్రాక్టర్ పై
# విరిగిపడిన భారీ వృక్షం

ట్రాక్టర్ పై విరిగిపడిన వృక్షం



**రుద్రవరం ఏప్రిల్ 30 సూర్య న్యూస్** మండలం లో బుధవారం వీచిన భీకర గాలులకు పెద్ద పెద్ద వృక్షాలు విరిగిపడిన సంఘటన హరినగరం గ్రామంలో చోటుచేసుకుంది.హరి నగరం గ్రామానికి చెందిన ఎర్రన్న తన ట్రాక్టర్ ఇంజన్ ను తన ఇంటి ముందర ఉన్న ఖాళీ స్థలంలో పెట్టుకోవడంతో బుధవారం వీచిన భీకర గాలులకు అక్కడే ఉన్న పెద్ద వృక్షం విరిగిపడి ట్రాక్టర్ ఇంజన్ పై పడటంతో పూర్తిగా దెబ్బతినడం జరిగిందని గ్రామస్తులు తెలిపారు.

## కడియం ఉపాధి హామీ పనులను...
# పరిశీలించిన ఎంపీడీవో

**రాజమహేంద్రవరం ఏప్రిల్ 29 సూర్య న్యూస్:** ఉపాధి హామీ పథకం ద్వారా కడియం మండలంలో చేపడుతున్న కాలువ పూడిక తీత పనులను బుధవారం ఎంపీడీవో కె. రమేష్



పరిశీలించారు. ఇందు లో భాగంగా మురమండ ముత్యాలమ్మ గుడి వద్ద కాలువలో పూడికతీత పనిని పరి శీలించారు.ఆ కూలీల హాజరు నమోదు వివరాల రికార్డును తనిఖీ చేసారు.ఉపాధి కూలీలకు వడదెబ్బ తగలకుండా తీసుకోవా ల్సిన జాగ్రత్తలను వివరించారు.వారికి ఎక్కడికక్కడే తాగునీరు అందుబాటులో ఉంచాలని గ్రామ కార్యదర్శి రావిపాటి సత్యనారాయణకు ఎంపీడీవో రమేష్ సూచించారు.

## విద్యార్థులు విద్యతోపాటు...
# ఆధ్యాత్మిక చింతనను కలిగి ఉండాలి

**- సిపిఎం ఆర్మీ ముల్లా**

**అయేషా సిద్ధిఖా మదరస విద్యార్థులకు బహుమతులు అందజేసిన సిబియన్ ఆర్మీ మండల అధ్యక్షుడు ముల్లా మొయిన్**


**హొళగుంద ఏప్రిల్ 30 సూర్య న్యూస్:** విద్యార్థులు విద్యతోపాటు ఆధ్యాత్మిక చింతన దైవభక్తిని కలిగి ఉండాలని సిబిఎన్ ఆర్మీ మండల అధ్యక్షుడు ముల్లా మోయిన్ అన్నారు.ఈ సందర్భంగా బుధవారం మండల కేంద్రంలోని అయేషా సిద్ధిఖా మదరస విద్యార్థులకు మదరస వార్షిక దినోత్సవం సందర్భంగా సిబియన్ ఆర్మీ మండల అధ్యక్షుడు ముల్లా.మొయిన్ షీల్డ్,పెన్నులు విద్యార్థులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ ఆలూరు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి వీరభద్ర గౌడ్ ఆదేశాలతో విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగిందని అన్నారు.అయేషా సిద్ధిఖా మదరస విద్యార్థులు ఇటీవల నిర్వహించిన సైన్స్ ఫెయిర్ లో ఉత్తమ ప్రదర్శన కనబరిచారని అన్నారు.విద్యార్థులు చదువుతో పాటు ఆధ్యాత్మిక భావాన్ని అలవర్చుకోవాలని,అన్ని రంగాల్లో రాణించి మండలానికి మంచి గుర్తింపు తేవాలని అన్నారు.మదరస నిర్వాహకులు అబూబకర్ సల్ఫీ మదర్స లో విద్యనభ్యసించే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నారని అన్నారు.విద్యార్థులకు ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తూ, విద్యార్థులకు అండగా ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో మదరస నిర్వాహకులు, విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు,తెదేపా నాయకులు అబ్దుల్ సుబాన్,అల్తాఫ్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన
# జిల్లా అధికార ప్రతినిధి కప్పల శ్రీధర్

**కోనసీమ /రావులపాలెం ఏప్రిల్ 30 సూర్య న్యూస్:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ కాంస్యం జిల్లా వైఎస్ఆర్సిపి అధికార ప్రతినిధిగా నియమింపబడి నా తరువాత తొలిసారిగా జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డిని మర్యాదపూర్వకంగా కప్పల శ్రీధర్ కలిశారు .సోమవారం తాడేపల్లి లో పార్టీ సెంట్రల్ ఆఫీస్ రాష్ట్రవ్యాప్త జిల్లా అధికారి ప్రతినిధుల వర్క్ షాప్ లో పాల్గొని బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో హైదరాబాదులో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు కొత్తపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి తన



నియామకం పట్ల చూపిన అభిమానానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా చిర్ల జగ్గి రెడ్డి మాట్లాడుతూ మీలాంటి నాయకత్వం పార్టీ బలోపేతానికి గట్టిగా కృషి 2029 లో జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేయడమే లక్ష్యంగా పనిచేయాలని అందుకు తన సహాయ సహకారాలు పూర్తి తోడ్పాటు అందిస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ భేటీలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు గొల్లపల్లి దేవిద్రాజు, కొత్తపేట ఎంపీపీ మార్గాన్ని గంగాధర్, కర్రీ నాగిరెడ్డి, ముసునూరు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరు జిల్లా పరిషత్ 2025-26 నకు 379 కోట్లతో బడ్జెట్ ఆమోదం

**ప్రస్తుతం వేసవికాలంలో మంచినీటి కొరత లేకుండా చూడాలి**

**నెల్లూరు ఏప్రిల్ 30 సూర్య న్యూస్:** ప్రస్తుత వేసవికాలంలో గ్రామాల్లో మంచినీటి కొరతలేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ ఆనం అరుణమ్మ కోరారు.బుధవారం జెడ్పి హాల్లో 2025-26 బడ్జెట్ ఆమోదం మరియు ఇతర అంశాలకు సంబంధించి జిల్లా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. శాసన మండలి సభ్యులు బల్లి కళ్యాణ్ చక్రవర్తి, కావలి శాసన సభ్యులు కృష్ణ రెడ్డి, డి ఆర్ ఓ ఉదయభాస్కర్, జెడ్పి సి ఇ ఒ విద్యారమ పాల్గొన్నారు.వేసవి లో మంచినీటి ఎద్దడి నివారణ చర్యలు, కావలి కాలువ మరమ్మత్తు పనులు, చింతారెడ్డి పాలెం వద్ద అండర్ పాస్ నిర్మాణం, జల్ జీవన్ మిషన్ పనులు, జెడ్పి గ్రాంట్ నిధులతో చేసే అభివృద్ధి పనుల శంఖుస్థాపన కు జెడ్పి ఛైర్ పర్సన్, జెడ్పిటిసి సభ్యులను ఆహ్వానించకపోవడం, పెండింగ్ లో ఉన్న జెడ్పిటిసి సభ్యుల గౌరవ వేతనం వంటి సమస్యలను సభ్యులు ప్రస్తావించారు. ప్రోటోకాల్ తప్పనిసరిగా పాటించేవిధంగా అన్ని శాఖల అధికారులకు తెలియజేస్తామని డి ఆర్ ఒ తెలిపారు. అదేవిధంగా ఎంతోకాలంగా పెండింగ్ లో ఉన్న జెడ్పిటిసి సభ్యుల గౌరవ వేతనం గురించి జిల్లా కలెక్టర్ ద్వారా





ప్రభుత్వానికి విన్నవిస్తామని జెడ్పి సి ఇ ఒ తెలిపారు. గత సమావేశం లో తాము అడిగిన ప్రశ్నలకు స్పందించి తీసుకున్న చర్యల వివరాలను యం ఎల్ సి బల్లి కళ్యాణ్ చక్రవర్తి తెలుసుకున్నారు. బడ్జెట్ ప్రతిపాదనలను వివిధ అంశాల వారీగా వివరిస్తూ గత సంవత్సర సవరించిన ఆదాయ వ్యయాలు, 2025-26 బడ్జెట్ ప్రతిపాదనలను డిప్యూటీ సీఈవో మోహన్ రావు సభ ముందుంచారు.జెడ్పి ఛైర్ పర్సన్ ఆనం అరుణమ్మ మాట్లాడుతూ 2025-26 సంవత్సరానికి గాను ఉమ్మడి నెల్లూరు జిల్లా పరిషత్ బడ్జెట్ 379,80, 03, 800 రూపాయల అంచనా తో ఆమోదించినట్లుగా తెలిపారు. జిల్లా పరిషత్, పంచాయతీరాజ్



మరియు ఆర్డబ్ల్యూఎస్ విభాగం యొక్క ఆదాయ వ్యయాలను కలుపుకొని తయారు చేసినట్లుగా వివరించారు. 2024-25 సంవత్సరమునకు సవరించిన అంచనాలు ప్రకారం 354 కోట్లు ఆదాయం గాను, 343 కోట్లు వ్యయం గాను, అలాగే 2025 - 26 సంవత్సరమునకు బడ్జెట్ అంచనాలు 379 కోట్లుగా, వ్యయం 368 కోట్లు గా తయారుచేసి, 10 కోట్లు మిగులు బడ్జెట్ తో అంచనాలు తయారుచేసినట్లుగా వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని శాఖల అధికారులు మరియు నాయకులు పాల్గొన్నారు.